RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక









ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 348, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, సోమవారం - 23 - మార్చి - 2026 , వెల రూ.5/-

## విదేశీ జోక్యం వద్దు.. భారత్‌కు ఇరాన్ కీలక ప్రతిపాదన




ఢిల్లీ: పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో కీలక నౌకాయాన మార్గాలను సురక్షితంగా, తెరిచి ఉంచాల్సిన ఆవశ్యకతను ప్రధాని నరేంద్ర మోదీ నొక్కిచెప్పారు. శనివారం ఆయన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ ప్రాంతంలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ప్రధాని మోదీ హైలెవెల్ మీటింగ్




ఢిల్లీ: ప్రధాని మోదీ అధ్యక్షతన అత్యున్నతస్థాయి సమావేశం జరిగింది. కేంద్ర మంత్రులతో ప్రధాని భేటీ అయ్యారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ముడిచమురు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువుల లభ్యతపై చర్చ జరిపారు. ఇంధన భద్రతకు ప్రత్యామ్నాయాలపై కేంద్రం దృష్టి సారించింది. పశ్చిమాసియాలో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో మధ్య పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాలకు సంబంధించిన పరిస్థితులను సమీక్షించారు.

## ఖతార్‌లో కూలిపోయిన సైనిక హెలికాప్టర్... ఆరుగురి మృతి




ఢిల్లీ: ఖతార్‌లో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఆ దేశానికి చెందిన ఒక సైనిక హెలికాప్టర్ సముద్ర జలాల్లో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు సిబ్బంది మరణించగా, మరొకరు గల్లంతయ్యారు. గల్లంతైన వ్యక్తి కోసం అధికారులు ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. విధి నిర్వహణలో భాగంగా వెళ్లిన హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం తలెత్తడమే ప్రమాదానికి కారణమని ఖతార్ రక్షణ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఒక ప్రకటన విడుదల చేసింది. “ఖతార్‌కు చెందిన హెలికాప్టర్ రొటీన్ డ్యూటీలో ఉండగా సాంకేతిక సమస్య కారణంగా దేశ జలాల్లో కూలిపోయింది” అని ఆ ప్రకటనలో పేర్కొంది.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్

- తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం
- గత ఏడాది ఆగస్టులో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు




హైదరాబాద్: తెలంగాణలో నైపుణ్యాభివృద్ధి విద్యలో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో, రాష్ట్రంలోని అన్ని పాలిటెక్నిక్ కాలేజీలు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను (గతంలో ఐటీఐలు) తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన

# రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

- తొలివిడత 70 లక్షల మంది ఖాతాలకు రైతుభరోసా నిధులు రిలీజ్
- రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు
- ఎకరం వరకు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు విడుదల
- ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామని ఉద్ఘాటించారు
- ప్రతి పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు
- మరో 20 రోజుల చొప్పున మిగతా రూ.5,400 కోట్లు జమకానున్నాయి




సిద్దిపేట,: రైతు భరోసా నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. తొలివిడత 70 లక్షల మంది ఖాతాలకు రైతుభరోసా నిధులు రిలీజ్ చేశారు. ఎకరం వరకు ఉన్న రైతులకు రూ.3,600 కోట్లు విడుదల చేశారు. ఆదివారం కావడంతో రైతుల ఖాతాల్లోకి సోమవారం నిధులు జమకానున్నాయి. మరో 20 రోజుల చొప్పున మిగతా రూ.5,400 కోట్లు జమకానున్నాయి. మరో 2 విడతల్లో రూ.2,700 కోట్లు చొప్పున రైతు భరోసా నిధులు జమకానున్నాయి. ఆదివారం సిద్దిపేట జిల్లా నర్మెట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన రైతు ఉత్సవాల ముగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని స్పష్టం చేశారు.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతం కంటే రైతు భరోసా నిధులు పెంచామని తెలిపారు. పంటలకు మద్దతు ధరతో సహా రూ.500 బోనస్ ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ఆర్థిక ఇబ్బందులున్నా అన్ని పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతినెలా రైతుల సంక్షేమం కోసం రూ.5,500 కోట్ల వ్యయం అవుతుందని చెప్పుకొచ్చారు.

## మరో చరిత్ర లిఖించిన ప్రధాని మోదీ

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ భారత రాజకీయాల్లో ఓ చారిత్రక మైలురాయిని అందుకున్నారు. ఎన్నికైన ప్రభుత్వానికి అత్యధిక కాలం అధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన సరికొత్త రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో సిక్కిం మాజీ సీఎం పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. ప్రజా జీవితంలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఆయన 25వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. పవన్ కుమార్ చామ్లింగ్ సిక్కిం సీఎంగా 8,930 రోజులు పదవిలో కొనసాగగా, నరేంద్ర మోదీ ఆ రికార్డును దాటి 8,931 రోజులు పూర్తి చేసుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు.




## రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది

సిద్ధిపేట జిల్లా, : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేట జిల్లాలో పర్యటించారు. నంగునూరు మండలం నర్మేట గ్రామంలో 300 కోట్లతో నిర్మించిన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించారు. అలానే అక్కడే 40 కోట్లతో చేపట్టనున్న ఆయిల్ రిఫైనరీకి శంకుస్థాపన చేశారు. జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభించారు.




## నేను ఇక కాంగ్రెస్‌లో ఉండలేను.. జీవన్‌రెడ్డి సంచలన ప్రకటన




జగిత్యాల, , : తెలంగాణ రాజకీయాల్లో ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి అత్యంత సీనియర్, గౌరవప్రదమైన నాయకుడు. గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్‌కి వెన్నుముకగా ఉన్న ఆయన, ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనలో ఉన్నారనే వార్త రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన పరిణామాలతో జీవన్ రెడ్డి పార్టీ హైకమాండ్‌పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'కాంగ్రెస్‌లో నాకు గౌరవం లేదు.. ఇక ఈ క్షోభను భరించలేను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి.

## అక్రమ ఫిషింగ్ బోట్లతో వేటను ఆపేయండి.. తమిళనాడు ప్రభుత్వానికి ఏపీ సర్కారు విజ్ఞప్తి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ సముద్ర జలాల్లోకి తమిళనాడుకు చెందిన మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్లు అక్రమంగా ప్రవేశించి వేట సాగించడంపై ఏపీ ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యపై తమిళనాడు ప్రభుత్వ యంత్రాంగంతో సంప్రదింపులు జరిపింది. తమిళనాడు బోట్ల చొరబాట్లను నివారించేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ మేరకు ఏపీ ఫిషరీస్ కమిషనర్ రామ శంకర్ నాయక్, తమిళనాడు ఫిషరీస్ అండ్ ఫిషర్‌మెన్ వెల్ఫేర్ డైరెక్టర్‌కు లేఖ రాశారు. తమిళనాడు బోట్ల అక్రమ ప్రవేశం యథేచ్ఛగా కొనసాగుతోందని, దీనివల్ల స్థానిక మత్స్యకారుల జీవనోపాధికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని లేఖలో పేర్కొన్నారు. ఈ చొరబాట్లు శాంతిభద్రతల సమస్యలకు కూడా దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి 18న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన ఓ సంఘటనను



# అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను: సీఎం చంద్రబాబు

- ఏకైక లక్ష్యం “స్వర్ణాంధ్ర ప్రదేశ్” నిర్మాణమే
- ‘ది ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీథింగ్’ అనే అంశంపై ప్రసంగం
- ఆ రోజు తాను వేసిన పునాది వల్లే ఈ రోజు హైదరాబాద్ ఐటీ హబ్‌గా విలసిల్లుతోంది
- కేవలం అభివృద్ధి చేస్తే సరిపోదు, రాజకీయాలను కూడా చూసుకోవాలని ఆ ఓటమి నాకు నేర్పింది”




హైదరాబాద్: హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ)లో జరిగిన సౌత్ ఏషియా లెర్నింగ్ సమ్మిట్-2026 కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ‘ది ఫ్యూచర్ ఆఫ్ ఎవ్రీథింగ్’ అనే అంశంపై ప్రసంగించారు. ఒకప్పుడు బంజరు భూమిగా ఉన్న హైదరాబాద్‌ను ప్రపంచపటంలో నిలిపిన తన ప్రస్థానాన్ని, రాజకీయంగా ఎదురైన సవాళ్లను, భవిష్యత్ ఆంధ్రప్రదేశ్ కోసం తనకున్న దార్శనికతను ఆయన పారిశ్రామికవేత్తలతో పంచుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన అనేవి మూడు కీలక స్తంభాలని, వీటిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

బంజరు భూమి నుంచి భాగ్యనగరంగా...

1995లో తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించేనాటికి హైదరాబాద్, సికింద్రాబాద్ అనే జంట నగరాలు మాత్రమే ఉన్నాయని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు, బిల్ గేట్స్ తీసుకొచ్చిన ఇంటర్నెట్ విప్లవాన్ని గమనించి, భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీదే అని తాను దృఢంగా విశ్వసించానని తెలిపారు. అప్పట్లో సైబరాబాద్ ప్రాంతం మొత్తం పాములు, ముళ్లపొదలతో నిండిన బంజరు భూమి అని, అక్కడ హైటెక్ సిటీ నిర్మాణానికి ఎల్ అండ్ టీ సంస్థ మొదట వెనుకాడిందని చెప్పారు. అయితే, వారిని ఒప్పించి పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో కేవలం 15 నెలల్లోనే ఆ అద్భుత కట్టడాన్ని పూర్తి చేశామని వివరించారు. ఆ తర్వాత బిల్ గేట్స్‌ను కలిసి,

## మరొక యువగళం హామీ నెరవేర్చిన మంత్రి లోకేశ్... దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి ఇక రాష్ట్ర పండుగ



- దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ
- ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు

అమరావతి: యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మరో కీలక హామీని ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలకు ముందు లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో ఈ మేరకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ హామీని అమలు చేస్తామని లోకేశ్ అప్పట్లో ప్రకటించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. దీని ప్రకారం, ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నాయి. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి, శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్త. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, 19వ శతాబ్దం తొలినాళ్లలోనే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటుపడ్డారు. విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారు. ఆయన సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఇలాంటి వ్యక్తిని సంఘ బహిష్కరణ చేయాలి -: జగన్ పై ఎంపీ కలిశెట్టి ఫైర్



అమరావతి: సమాజం పట్ల, కన్నతల్లి, తోబుట్టువు పట్ల కనీస కనికరం, గౌరవం లేని వ్యక్తి నాయకుడిగా ఎలా రాణిస్తారని వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఓటమి తర్వాత కూడా జగన్ తన దుర్మార్గపు ఆలోచనలను మానుకోలేదని, సొంత కుటుంబ సభ్యులపైనే విషప్రచారం చేయిస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ బాధ్యత, సామాజిక స్పృహ లేని ఇలాంటి వ్యక్తిని రాజకీయంగా ఓడించడం అనేది చిన్న మాట.. ఆయన్ను సమాజం నుంచే బహిష్కరించాలి” అని కలిశెట్టి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ తీరు రాష్ట్ర పరువును జాతీయ స్థాయిలో మంటగలుపుతోందన్నారు. కన్నతల్లి విజయమ్మను కోర్టుల పాలు చేస్తూ, తన పేటీఎం బ్యాచ్‌తో ఆమెపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టించడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. సొంత కుటుంబంలోని మహిళలకే రక్షణ ఇవ్వలేని వ్యక్తి, రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఏం భరోసా

## విదేశీ జోక్యం వద్దు.. భారత్‌కు ఇరాన్ కీలక ప్రతిపాదన

మొదటి పేజి తరువాయి

ఈ ప్రాంతంలోని కీలక మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులను ఖండించారు. హార్మూజ్ జలసంధిని ఇరాన్ దిగ్బంధించడంతో ప్రపంచ ఇంధన సరఫరా గొలుసుకు తీవ్ర అంతరాయం కలుగుతున్న తరుణంలో ఈ సంభాషణకు ప్రాధాన్యత ఏర్పడింది. పండుగ సీజన్ పశ్చిమాసియాలో శాంతి, సుస్థిరత, శ్రేయస్సును తీసుకురావాలని ఆశిస్తున్నట్లు ఈద్, నౌరోజ్ శుభాకాంక్షలు తెలుపుతూ మోదీ అన్నారు. "ఈ ప్రాంతంలో కీలక మౌలిక సదుపాయాలపై దాడులను ఖండిస్తున్నాను. ఇవి ప్రాంతీయ సుస్థిరతకు ముప్పు కలిగించడమే కాకుండా ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తాయి. నౌకాయాన స్వేచ్ఛను కాపాడటం, షిప్పింగ్ మార్గాలను సురక్షితంగా ఉంచడం చాలా ముఖ్యం" అని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఇరాన్‌లోని భారత పౌరుల భద్రతకు ఆ దేశం అందిస్తున్న మద్దతును ప్రశంసించారు. గత పది రోజుల్లో మోదీ, పెజెష్కియాన్ మధ్య ఇది రెండో ఫోన్ సంభాషణ కావడం గమనార్హం. ఈ చర్చల సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ఒక కీలక ప్రతిపాదన చేశారు. విదేశీ జోక్యం లేకుండా పశ్చిమాసియా దేశాలతో కూడిన ఒక ప్రాంతీయ భద్రతా ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేయడం ద్వారా శాంతి, సుస్థిరతలను సాధించవచ్చని ఆయన సూచించారు. ప్రస్తుతం బ్రిక్స్ కూటమికి అధ్యక్షత వహిస్తున్న భారత్, తన "స్వతంత్ర హోదా"ను ఉపయోగించి ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులను ఆపాలని కోరారు. ఇరాన్ అణ్వాయుధాలను సమకూర్చుకోకుండా నిరోధించేందుకే సైనిక చర్యలు తీసుకుంటున్నామన్న అమెరికా వాదనలను ఆయన తోసిపుచ్చారు. దివంగత సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ అణ్వాయుధాలను తీవ్రంగా వ్యతిరేకించారని, వాటి తయారీకి వ్యతిరేకంగా మతపరమైన, పరిపాలనాపరమైన ఆదేశాలు జారీ చేశారని గుర్తుచేశారు. మరోవైపు భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీతో మాట్లాడి పశ్చిమాసియా పరిణామాలపై చర్చించారు. హార్మూజ్ జలసంధి దిగ్బంధనంతో ప్రపంచ చమురు, ఎల్ఎన్‌జీలో దాదాపు 20 శాతం రవాణా నిలిచిపోవడంతో అంతర్జాతీయంగా ధరలు భారీగా పెరిగాయి. ఈ సంక్షోభాన్ని చల్లార్చేందుకు ప్రధాని మోదీ ఒమన్, జోర్డాన్, ఫ్రాన్స్, మలేషియా అధినేతలతోనూ చర్చలు జరుపుతున్నారు.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. ప్రధాని మోదీ హైలెవెల్ మీటింగ్

మొదటి పేజి తరువాయి

పెట్రోలియం, ముడి చమురు, గ్యాస్, విద్యుత్, ఎరువుల రంగాలకు సంబంధించిన పరిస్థితులను సమీక్షించారు. ప్రధాని నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు పాల్గొన్నారు. విద్యా సంస్థలు, ఆసుపత్రులు వంటి కీలక రంగాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రాలకు వాణిజ్య ఎల్‌పీజీ కేటాయింపులను కేంద్రం పెంచింది. గృహ, వాణిజ్య వినియోగదారులకు కొత్త పీఎన్‌జీ (గ్రాచీ+) కనెక్షన్ల మంజూరును వేగవంతం చేయాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించిన సంగతి తెలిసిందే. ఎల్‌పీజీ అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ముమ్మరంగా దాడులు కొనసాగుతున్నాయి. దేశవ్యాప్తంగా పోర్టు కార్యకలాపాలు సాధారణంగానే ఉన్నాయని.. ఎలాంటి రద్దీ లేదని అధికారులు తెలిపారు. సరఫరాలను మెరుగుపరిచే క్రమంలో, అమెరికాలోని టెక్సాస్ నుంచి లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (గ్రా+)తో వస్తున్న ఒక కార్గో నౌక మంగళూరులోని 'న్యూ మంగళూరు పోర్టు'కు చేరుకుంది. మార్చి 14 నుంచి మార్చి 31 వరకు ముడి చమురు, ఎల్‌పీజీపై కార్గో సంబంధిత ఛార్జీలను మాఫీ చేసినట్లు షిప్పింగ్ మంత్రిత్వ శాఖ ఇప్పటికే ప్రకటించింది. కాగా, భారత జెండాతో మరో రెండు ఎల్పీజీ ట్యాంకర్ నౌకలు 'పైన్ గ్యాస్', 'జగ్ వసంత్' త్వరలో ఉద్రిక్తమయ హోర్మూజ్ గుండా పయనించి స్వదేశానికి చేరుకోనున్నాయి. గత 24 గంటలుగా హోర్మూజ్ గుండా ఎలాంటి నౌకల సంచారం లేకపోయినా అదే జలసంధి గుండా ఈ రెండు ఎల్పీజీ నౌకలు సాహసోపేత ప్రయాణం సాగించనున్నాయని రాయిటర్స్ వార్తాసంస్థ తన కథనంలో పేర్కొంది. ప్రస్తుతం ప్రయాణాన్ని నిలిపేసి హోర్మూజ్‌కు దూరంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని షార్జా సమీప నౌకాశ్రయంలో ఈ రెండు నౌకలు లంగరువేశాయని, త్వరలోనే ప్రయాణం ఆరంభిస్తాయని నౌకలను ట్రాక్ చేసే సంస్థ 'మెరైన్‌ట్రాఫిక్' వెల్లడించింది

## ఖతార్‌లో కూలిపోయిన సైనిక హెలికాప్టర్... ఆరుగురి మృతి

మొదటి పేజి తరువాయి

"ఖతార్‌కు చెందిన హెలికాప్టర్ రొటీన్ డ్యూటీలో ఉండగా సాంకేతిక సమస్య కారణంగా దేశ జలాల్లో కూలిపోయింది" అని ఆ ప్రకటనలో పేర్కొంది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో మొత్తం ఏడుగురు సిబ్బంది ఉన్నారని ఖతార్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీరిలో ఆరుగురి మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన ఏడో వ్యక్తి కోసం కోస్ట్ గార్డ్, బోర్డర్ సెక్యూరిటీ, అంతర్గత భద్రతా దళాలకు (లెఖ్వియా) చెందిన ప్రత్యేక బృందాలు తీవ్రంగా గాలిస్తున్నాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఈ ఘటన జరగడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. అయితే, ఇది కేవలం సాంకేతిక లోపం వల్ల జరిగిన ప్రమాదమేనని, దీని వెనుక ఎలాంటి శత్రుచర్య లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రమాదానికి గురైన హెలికాప్టర్ రకం, అది కూలిపోయిన కచ్చితమైన ప్రదేశం వంటి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. మారనున్న పాలిటెక్నిక్, ఐటీఐల భవిష్యత్




మొదటి పేజి తరువాయి

నిర్ణయం తీసుకుంది. ఈ ఏకీకరణతో నైపుణ్య శిక్షణకు సంబంధించిన అన్ని సంస్థలు ఒకే గొడుగు కిందకు రానున్నాయి. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 113 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కాలేజీలు స్కిల్స్ వర్సిటీ కిందకు రానున్నాయి. దీని ఫలితంగా, ఇప్పటివరకు ఈ కాలేజీల సిలబస్, పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి (ఎస్‌బీటీఈటీ) రద్దు కానుంది. అదేవిధంగా, కార్మిక శాఖ పరిధిలోని 63 ప్రభుత్వ ఏటీసీలు, 219 ప్రైవేట్ ఐటీఐలు కూడా ఈ వర్సిటీ పరిధిలోకి చేరనున్నాయి. ఈ సమగ్ర మార్పుల్లో భాగంగా, ఇప్పటివరకు పరిశ్రమల శాఖ కింద ఉన్న స్కిల్స్ యూనివర్సిటీని ఇకపై ఉన్నత విద్యాశాఖ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ విద్యా కమిషన్ అందించిన 'విద్యా విధానం-2026' సిఫార్సులకు అనుగుణంగా ఈ ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటు, ఇంటర్మీడియట్ స్థాయిలోని ఒకేషనల్ కోర్సులు, విదేశాల్లో ఉపాధి కల్పించే తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ (టీఓఎమ్‌సీఓఎమ్) కూడా ఈ నూతన వ్యవస్థలో భాగం కానున్నాయి. ఈ సంస్కరణల ద్వారా సిలబస్ రూపకల్పనలో పరిశ్రమల అవసరాలకు ప్రాధాన్యత లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. గత ఏడాది ఆగస్టులో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో ఈ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి దీనికి ఛాన్స్‌లర్‌గా వ్యవహరిస్తుండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం గచ్చిబౌలిలోని ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఈ వర్సిటీ కోసం, ఫ్యూచర్ సిటీలో 58 ఎకరాల్లో శాశ్వత ప్రాంగణాన్ని నిర్మిస్తున్నారు. ఈ అధికార బదిలీ, విలీన ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు ఏడాది సమయం పట్టవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్పులతో తెలంగాణ యువత అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను సాధించేందుకు మార్గం సుగమం అవుతుంది.

## మరో చరిత్ర లిఖించిన ప్రధాని మోదీ

మొదటి పేజి తరువాయి



గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా ఆయన పనిచేసిన కాలాన్ని కలిపి ఈ ఘనత సాధించారు. ఈ అరుదైన మైలురాయి ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానానికి, నిరంతర ప్రజాసేవకు నిదర్శనంగా నిలుస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు.

సీఎంగా, పీఎంగా అత్యధిక కాలం

నరేంద్ర మోదీ 2001 అక్టోబర్ 7న గుజరాత్ ముఖ్యమంత్రిగా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. 2014 మే 21 వరకు, దాదాపు 13 ఏళ్లకు పైగా ఆ పదవిలో కొనసాగి, గుజరాత్‌కు అత్యధిక కాలం పనిచేసిన సీఎంగా నిలిచారు. అనంతరం 2014 మే 26న 14వ భారత ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత జన్మించి ప్రధాని అయిన తొలి వ్యక్తిగా, వరుసగా 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో గెలిచిన నేతగా ఆయనకు పలు రికార్డులు ఉన్నాయి. పూర్తి మెజారిటీ సాధించిన తొలి కాంగ్రెసేతర ప్రధానిగా, రెండు పూర్తి పదవీకాలాలు పూర్తిచేసి మూడోసారి అధికారంలోకి వచ్చిన తొలి కాంగ్రెసేతర నేతగా కూడా ఆయన ఘనత సాధించారు.

సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లు

రాజకీయ రికార్డులతో పాటు, డిజిటల్ ప్రపంచంలోనూ మోదీ తనదైన ముద్ర వేస్తున్నారు. ఈ ఏడాది ఆయన సోషల్ మీడియాలోనూ పలు మైలురాళ్లను దాటారు. ఇటీవలే తన యూట్యూబ్ ఛానెల్‌లో 3 కోట్ల మంది సబ్‌స్క్రైబర్లను సంపాదించుకుని, ప్రపంచ నేతల్లో అగ్రస్థానంలో నిలిచారు. గత ఫిబ్రవరిలో ఇన్‌స్టాగ్రామ్‌లో 10 కోట్ల మంది ఫాలోవర్లను దాటిన తొలి ప్రపంచ నేతగా రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఆయనకు ఇన్‌స్టాలో 10.1 కోట్ల మంది, ఎక్స్ (ట్విట్టర్) లో 10.64 కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు.

## అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ఆ తర్వాత బిల్ గేట్స్‌ను కలిసి, కేవలం 10 నిమిషాల అపాయింట్‌మెంట్‌లో 45 నిమిషాల పాటు చర్చించి, భారతీయుల ప్రతిభను వివరించి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటుకు ఒప్పించానని, ఆ రోజు తాను వేసిన పునాది వల్లే ఈ రోజు హైదరాబాద్ ఐటీ హబ్‌గా విలసిల్లుతోందని అన్నారు.

ఐఎస్బీ, విమానాశ్రయం.. హైదరాబాద్‌కు కొత్త రూపు

హైదరాబాద్‌కు ఐఎస్బీని తీసుకురావడానికి తాను పడిన శ్రమను చంద్రబాబు వివరించారు. ఫార్చ్యూన్ 500 కంపెనీలు కలిసి ముంబై, బెంగళూరు, చెన్నైలలో ఐఎస్బీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలియగానే, తాను వెంటనే వారిని సంప్రదించి హైదరాబాద్‌కు ఆహ్వానించానని తెలిపారు. వారిని ఒప్పించడానికి తన మంత్రివర్గ సహచరులను విమానాశ్రయానికి పంపి, తానే స్వయంగా వారికి అల్పాహారం వడ్డించానని గుర్తు చేసుకున్నారు. మిగతా నగరాలు ఇచ్చే ఆఫర్ల కన్నా "బెస్ట్ ప్లస్ వన్" ఇస్తానని ఒక్క మాటతో హామీ ఇచ్చానని, తన చిత్తశుద్ధిని నమ్మి వారే హైదరాబాద్‌లో ఐఎస్బీ ఏర్పాటుకు ముందుకొచ్చారని చెప్పారు. అలాగే, చిన్నగా ఉన్న బేగంపేట విమానాశ్రయానికి ముందుగా ట్రాఫిక్ పెంచి, ఆ తర్వాత 5,000 ఎకరాల్లో శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టుగా నిర్మించామని తెలిపారు.

అభివృద్ధి చేసినా.. రాజకీయంగా ఎదురుదెబ్బలు

ఎంత అభివృద్ధి చేసినప్పటికీ, రాజకీయాల్లో ఒడిదొడుకులు సహజమని చంద్రబాబు అన్నారు. 1999 నుంచి 2004 వరకు హైదరాబాద్ అభివృద్ధికి ఎన్నో పనులు చేసినా, 2004 ఎన్నికల్లో ఓటమి పాలయ్యానని అంగీకరించారు. "అభివృద్ధిపై ఉన్న అతి శ్రద్ధ వల్ల బ్యాలెన్స్ కోల్పోయాను. కేవలం అభివృద్ధి చేస్తే సరిపోదు, రాజకీయాలను కూడా చూసుకోవాలని ఆ ఓటమి నాకు నేర్పింది" అని ఆయన వ్యాఖ్యానించారు. పదేళ్ల తర్వాత 2014లో అధికారంలోకి వచ్చినా, రాష్ట్ర విభజన తర్వాత మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వచ్చిందని అన్నారు. 2019లో మరోసారి ఓటమి ఎదురైందని, ఈ అనుభవాలు తనను మరింత రాటుదేల్చాయని తెలిపారు.

విభజన తర్వాత.. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా

2024లో ప్రజలు చారిత్రక తీర్పు ఇచ్చారని, ఇప్పుడు తన ముందున్న ఏకైక లక్ష్యం "స్వర్ణాంధ్ర ప్రదేశ్" నిర్మాణమేనని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని, దానిని తిరిగి పునర్నిర్మించే పనిలో ఉన్నానని చెప్పారు. గత 21 నెలల్లోనే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని, దీని ద్వారా 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యమని వివరించారు. గూగుల్, రిలయన్స్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో భారీ డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాయని, కడపలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయబోతున్నామని తెలిపారు. విజన్ 2047 డ?క్యుమెంట్ సిద్ధం చేశామని, వచ్చే 15 ఏళ్ల పాటు ఏటా 15% వృద్ధి రేటు సాధించి, 2047 నాటికి రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని అన్నారు.

అమరావతి, పోలవరం.. ఏపీకి జీవనాధారాలు

అమరావతి కేవలం రాజధాని కాదని, అది ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తు అని చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 29,000 మంది రైతులు స్వచ్ఛందంగా 33,000 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసిందని, ఇప్పుడు మళ్లీ పనులు వేగవంతం చేశామని తెలిపారు. "అమరావతిని హైదరాబాద్ ప్లస్ సిటీగా, ప్రపంచంలోనే అత్యుత్తమ నివాసయోగ్య నగరాల్లో ఒకటిగా నిర్మించి తీరుతా" అని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్రానికి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఆ మరమ్మతులు పూర్తిచేసి, వచ్చే ఏడాదికల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు.

సంపద సృష్టితో పాటు.. సమాజ సేవ ముఖ్యం

పారిశ్రామికవేత్తలు సంపద సృష్టితో పాటు సామాజిక బాధ్యతను కూడా విస్మరించవద్దని చంద్రబాబు పిలుపునిచ్చారు. తాను గతంలో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడల్‌ను ప్రోత్సహించానని, ఇప్పుడు సమాజంలోని అసమానతలను తగ్గించడానికి పి4 మోడల్‌ను ముందుకు తెస్తున్నానని చెప్పారు. "ఎంబికె 10-20" అనే కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తున్నానని, అంటే "మార్గదర్శి-బంగారం" అని అర్థమని వివరించారు. సమాజంలోని ఉన్నత వర్గాల్లోని 10% మంది, అట్టడుగున ఉన్న 20% కుటుంబాలను దత్తత తీసుకుని వారి అభివృద్ధికి చేయూతనివ్వాలని కోరారు. డబ్బు ఇవ్వడమే కాకుండా, వారికి మార్గనిర్దేశం చేసి చేయూతనివ్వడం ద్వారానే నిజమైన సంతృప్తి లభిస్తుందని హితవు పలికారు.

## రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజి తరువాయి



ప్రతినెలా రైతుల సంక్షేమం కోసం రూ.5,500 కోట్ల వ్యయం అవుతుందని చెప్పుకొచ్చారు. 20 నెలల్లో రైతుల కోసమే రూ.లక్షా 40 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషి చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో..

ప్రతి పంట సాగులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.750 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని ప్రస్తావించారు. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ పండించినా కొంటామని తెలిపారు. కొడంగల్‌లోనూ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తామని వెల్లడించారు. రైతుల ఆదాయం పెరగాలంటే వరి ఒక్కటే మార్గం కాదన్నారు. రైతులు పంటల మార్పిడికి కృషి చేయాలని సూచించారు. పంటల మార్పిడికి రైతులను తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. పంటల మార్పిడితో రైతులకు మంచి ధర వచ్చేలా చూస్తామని భరోసా కల్పించారు. మిల్లెట్స్, ఆకు కూరలు, పామాయిల్ సాగుపై అన్నదాతలు దృష్టి పెట్టాలని సూచించారు. పామాయిల్ సాగుతో రైతుల ఆదాయం పెరుగుతుందన్నారు.ప్రతి పంచాయతీ అంకాపూర్‌లా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రతి రైతు కారు కొనుక్కునేలా ఆదాయం పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు..

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళలను వ్యాపారులుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పుకొచ్చారు. ఒకప్పుడు అదానీ, అంబానీ వంటివారు మాత్రమే సౌర విద్యుత్ వ్యాపారం చేసేవారని అన్నారు. తమ ప్రభుత్వం మహిళలతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయించిందని ప్రస్తావించారు. మహిళల పేరుతోనే అన్ని సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని చెప్పుకొచ్చారు. పిల్లలను ప్రైవేట్ బడుల్లో చదివించాలనే ఆలోచన చేయొద్దని అన్నారు. ప్రభుత్వ బడుల్లో అన్నిరకాల వసతులు కల్పిస్తున్నామని ఉద్ఘాటించారు. విద్యార్థులకు పాలు, రాగి, జావ, పౌష్టికాహారం అందిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది

మొదటి పేజి తరువాయి

జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ..' గత ప్రభుత్వ నిర్వాకల వల్ల ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఉన్నా రైతులకు భరోసా ఇస్తూ రూ. 2 లక్షల ఏకబిగిన రుణమాఫీ చేశాం. రైతాంగం పచ్చగా ఉంటే రాజ్యం బాగుంటుంది. మొదటి రెండేళ్లలో లక్షా 4 వేల కోట్లు రైతులకు ఇచ్చాం. రైతు కళ్లలో ఆనందం చూసే దాకా ఎవరేమన్నా వెనకడుగు వేయం. రాబోయే రోజుల్లో దిగుమతి చేసుకుంటున్న పంటలకు కూడా బోనస్ ఇవ్వాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉంది. ఈ రోజు ఆయిల్ పామ్ పంట 30 జిల్లాల్లో వస్తున్నది. అందుకే ఆగమేఘాల మీద ఇక్కడ ఆయిల్ ఫ్యాక్టరీ పూర్తి చేసి ప్రారంభించుకుంటున్నాం' అని తెలిపారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ..'కాంగ్రెస్ ఇచ్చిన హామీలను ఈ రెండేళ్లలో అమలు చేస్తూ వస్తున్నాం. ఎవరెన్ని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డికి ఒక విజన్, దూరదృష్టి ఉంది. కాంగ్రెస్, సోనియా ఒక మాట ఇస్తే అది నెరవేరుతుంది. కాంగ్రెస్ మైనార్టీల, పేదల, బీసీ, ఎస్సీల పక్షపాత ప్రభుత్వం' అని అన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ..' తెలంగాణ వస్తే ప్రజల ఆశలు నెరవేరుతాయన్న ఆశలు ప్రజల్లో ఉన్నట్టుగానే పక్కనే ఉన్న తపసుపల్లి రిజర్వాయర్ నుంచి నీళు అందేలా చూడాలని సీఎంకు విజ్ఞప్తి చేస్తున్నాను. మల్లన్నసాగర్ కు భూములిచ్చిన రైతులకు ఇంకా చాలా మందికి పరిహారం అందలేదు. ప్రాజెక్టుకు భూములు త్యాగం చేసిన దుబ్బాక కు సాగు నీరు అందించాలని సీఎం కు విజ్ఞప్తి. గతంలో నేను ఎమ్మెల్యేగా పని చేసిన దుబ్బాక అభివృద్ధికి కృషి చేయాలి' అని ఆయన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్.. ' రైతుకు కావాల్సింది గిట్టుబాటు ధర. వ్యవసాయానికి వాతావరణం అనుకూలంగా ఉండాలి. ఎలాంటి వాతావరణం లో అయినా సాగు చేసే పంట ఆయిల్ పామ్. ఈ చుట్టుపక్కల రైతులంతా ఆయిల్ పామ్ సాగు చేపట్టాలి. ఈ ఫ్యాక్టరీ నీ ఉపయోగించుకోవాలి. మాది రైతు రాజ్యం' అని ఆయన అన్నారు. 'ఈ ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుంది. రైతును రాజు చేయడంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో పని చేస్తున్నది. కొంతమంది గుంటనక్కలు ఎన్ని విమర్శలు చేసినా ప్రజల పక్షాన పనిచేస్తాం. సాధబైనామ సమస్యలను కూడా కొద్ది రోజుల్లో పరిష్కరిస్తాం. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం.సిద్దిపేటలో పింక్ కలర్ చొక్కాలు వేసుకున్న పేదలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. మా టైం లో కట్టిణం అంటున్నారు.. మీరు తెల్ల కాగితాన్ని నల్లకాగితంగా చేస్తే, మా ప్రభుత్వం వచ్చాక నిర్మించాం. ఒంటి నిండా విషం నింపుకున్న వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.

## అక్రమ ఫిషింగ్ బోట్లతో వేటను ఆపేయండి.. తమిళనాడు ప్రభుత్వానికి ఏపీ సర్కారు విజ్ఞప్తి

మార్చి 18న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన ఓ సంఘటనను ఆయన తమిళనాడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. పోలీసుల అదుపులో ఉన్న నాలుగు ఫిషింగ్ బోట్లను పుదుచ్చేరికి చెందిన మత్స్యకారులు బలవంతంగా తీసుకెళ్లారని తెలిపారు. ఈ ఘటన కారణంగా తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని 162 మత్స్యకార గ్రామాల్లో తీవ్ర ఆందోళన నెలకొందని వివరించారు. ఇదే సమస్యపై 2022, 2023, 2025 సంవత్సరాల్లో కూడా లేఖలు రాసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. తమిళనాడు బోట్లు ఏపీ జలాల్లో ట్రాలింగ్ వంటి విధ్వంసకర పద్ధతుల్లో వేట సాగించడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని రామ శంకర్ నాయక్ తెలిపారు. దీనివల్ల తాబేళ్లు, ఇతర అంతరించిపోతున్న సముద్ర జీవుల మరణాలు పెరిగి, వాటి కళేబరాలు ఏపీ తీరానికి కొట్టుకొస్తున్నాయని లేఖలో వివరించారు.

## ఇలాంటి వ్యక్తిని సంఘ బహిష్కరణ చేయాలి
## జగన్ పై ఎంపీ కలిశెట్టి ఫైర్

మొదటి పేజి తరువాయి

సొంత కుటుంబంలోని మహిళలకే రక్షణ ఇవ్వలేని వ్యక్తి, రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఏం భరోసా ఇస్తారని ప్రశ్నించారు. ఇది వారి ఇంటి వ్యవహారం కాదని, రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ మనోభావాలకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. ఒక రాష్ట్ర ఆడబిడ్డగా ఎవరికి అన్యాయం జరిగినా అండగా నిలవాల్సిన బాధ్యత టీడీపీపై ఉందని, జగన్ కుటుంబ సభ్యులకు కూడా తమ నైతిక మద్దతు ఉంటుందని తెలిపారు.

ఉత్తరాంధ్రను ఉత్తుత్తి ఆంధ్రగా మార్చారు

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, 'ఉత్తుత్తి ఆంధ్ర'గా మార్చేశారని అప్పలనాయుడు ఆరోపించారు. అక్కడి వనరులను దోచుకున్నారు తప్ప, యువతకు ఉపాధి కల్పించాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు. కానీ, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువనేత లోకేశ్, బీజేపీ నాయకత్వం రాష్ట్రానికి నాలుగు స్తంభాలుగా నిలబడి ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లోనే ఉత్తరాంధ్ర అభివృద్ధిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి అంటే మాటలు కాదని, చేతల్లో చూపిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తుంటే.. జగన్ ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెండు కళ్లు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో ఉత్తరాంధ్ర దశ మారుతోందని కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేలా దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు ముఖ్యమంత్రి సోమవారం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. సుమారు రూ.1.5 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించనున్న ఈ ఆర్సెలార్ మిట్టల్ ప్రాజెక్టును 2029 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ ఒక్క పరిశ్రమతోనే ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి పైగా ఉపాధి లభిస్తుందని చెప్పారు. అలాగే, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల స్వప్నమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ఏడాది జూన్ నాటికి ప్రారంభం కానుందని వెల్లడించారు. ఈ స్టీల్ ప్లాంట్, విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెండు కళ్ల వంటివని, భవిష్యత్ తరాలకు బంగారు బాటలు వేస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

వ్యవస్థలను భ్రష్టుపట్టించే సైకో మనస్తత్వం

కుటుంబ బాధ్యత, సామాజిక స్పృహ లేని జగన్ లాంటి సైకో మనస్తత్వం ఉన్న వ్యక్తులను రాబోయే ఎన్నికల్లో ఓడించడం చిన్న మాటేనని, వారిని సమాజం నుంచి బహిష్కరించాలని అప్పలనాయుడు పిలుపునిచ్చారు. సొంత చిన్నాన్న వివేకానంద రెడ్డి హత్యకు గురైతే, మొదట గుండెపోటని నాటకమాడి, ఆ తర్వాత 'నారాసుర రక్త చరిత్ర' అంటూ తప్పుడు రాతలు రాయించారని గుర్తుచేశారు. నిందితులను కాపాడటానికి జగన్ ఎందుకు తాపత్రయ పడుతున్నారని నిలదీశారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై కూడా తన పేటీఎం బ్యాచ్‌తో అబద్ధపు ప్రచారాలు చేయిస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై మాట్లాడటానికి అసెంబ్లీకి రాకుండా, నాలుగు గోడల మధ్య కూర్చుని అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దశాబ్దాల అనుభవం ఉన్న చంద్రబాబును నోటికొచ్చినట్లు దూషించడం, గతంలో 'నడిరోడ్డుపై కాల్చి చంపండి' అని రెచ్చగొట్టడం జగన్ నైజానికి నిదర్శనమన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా ఆయనలో మార్పు రాలేదని, ఇలాంటి వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, రాష్ట్ర భవిష్యత్తు కోసం అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు.

## నేను ఇక కాంగ్రెస్‌లో ఉండలేను.. జీవన్‌రెడ్డి సంచలన ప్రకటన

మొదటి పేజి తరువాయి



ఇక ఈ క్షోభను భరించలేను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి.

జీవన్‌రెడ్డి ఏమన్నారంటే..

ఈ నెల 25వ తేదీన తన రాజకీయ భవిష్యత్తు నిర్ణయం ఉంటుందని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నాలుగు దశాబ్దాలుగా తనతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వాలని అన్నారు. జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో 25న తన ముఖ్య నేతలతో సమావేశమై ఓ నిర్ణయం తీసుకుంటానని చెప్పుకొచ్చారు. పార్టీలో కొనసాగలేనని.. ఈ క్షోభ భరించలేనని అన్నారు. పార్టీలో తనకు గౌరవం లేదని తెలిపారు. తనకు అన్యాయం చేసిన వారిలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఒకరని చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి వల్ల తన గౌరవానికి భంగం కలిగిందన్నారు. తనకు రేవంత్ అంటే గౌరవం ఉన్నా.. తన సమస్యకు పరిష్కారం ఆయన దగ్గర కూడా లేదని తెలిపారు. పదిమంది ఎమ్మెల్యేలను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టగలరా..? అని ప్రశ్నించారు. మేడిగడ్డను రిపేర్ చేసే బాధ్యత లేదా..? అని నిలదీశారు. రైతాంగం సాగునీటికి ఇబ్బంది పడుతోందని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

జీవన్ రెడ్డి అసంతృప్తికి కారణాలివే..

నాలుగు దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడినా, ప్రస్తుతం పార్టీలో తనకు దక్కాల్సిన గౌరవం దక్కడం లేదని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల నియోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి (ముఖ్యంగా బీఆర్ఎస్ నుంచి) ఎమ్మెల్యే సంజయ్, ఇతర నేతల చేరికలు, వారికి పార్టీలో ప్రాధాన్యం పెరగడం జీవన్ రెడ్డి అసంతృప్తికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది.

ముఖ్య నేతల సమావేశం..

తన రాజకీయ భవిష్యత్తును తేల్చుకోవడానికి ఈ నెల 25వ తేదీన జగిత్యాలలోని బండారు గార్డెన్‌లో తన అనుచరులు, ముఖ్య నేతలతో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ రోజు కార్యకర్తల సూచనల మేరకు తన తదుపరి కార్యాచరణను ప్రకటిస్తానని స్పష్టం చేశారు.'నాలుగు దశాబ్దాలుగా నాతో నడిచిన కార్యకర్తలు, సన్నిహితులు సూచనలు ఇవ్వండి. మీ అభిప్రాయం మేరకే నా భవిష్యత్ నిర్ణయం ఉంటుంది' అని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌పై ప్రభావం..?

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జీవన్ రెడ్డి వంటి క్లీన్ ఇమేజ్ ఉన్న నేత పార్టీని వీడితే, అది కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బనేనని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సీనియర్లను కాపాడుకోలేకపోతున్నారనే విమర్శలు కాంగ్రెస్ హైకమాండ్‌పై వచ్చే అవకాశం ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు తెలిపారు.

ప్రత్యామ్నాయ దారి..

ఆయన స్వతంత్రంగా ఉంటారా లేక మరేదైనా పార్టీలో చేరుతారా అన్నది ఉత్కంఠగా మారింది. ఒకవేళ ఆయన పార్టీ మారితే జగిత్యాల సమీకరణలు పూర్తిగా మారిపోనున్నాయని రాజకీయ విశ్లేషకులు చెప్పారు. జీవన్ రెడ్డి వంటి సీనియర్ నేత అలిగితే పార్టీ అధిష్ఠానం (ముఖ్యమంత్రి లేదా టీపీసీసీ అధ్యక్షుడు) వెంటనే రంగంలోకి దిగి ఆయనను బుజ్జగించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. 25వ తేదీ లోపు ఆయనను శాంతింపజేస్తారా లేక ఆయన తన దారి తాను చూసుకుంటారా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# రాక్యాతండా గ్రామంలో అభివృద్ధి జోరు

## సర్పంచ్ గుగులోత్ మూర్తి



ఖమ్మం, నేటి శుభోదయ ::: రఘునాధపాలెం మండలం రాక్యాతండా గ్రామ సర్పంచ్ గుగులోత్ మూర్తి నాయకత్వంలో గ్రామ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగు తున్నాయి. గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు, ఇంకుడు కుంటల శుభ్రపరిచడం, కొత్త బోర్లు త్రవ్వించడం వంటి ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అదేవిధంగా గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ, అవసరమైన వారికి సహాయం అందిస్తున్నారు. ముఖ్యంగా గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబానికి రూ 5000 ఆర్థిక సహాయం, బియ్యం అందించడం ద్వారా మానవత్వాన్ని చాటుతున్నారు. ఈ అభివృద్ధి సేవా కార్యక్రమాల వల్ల గ్రామ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, రానున్న రోజుల్లో కూడా బిఆర్ఎస్ పార్టీ బలమైన పోటీ ఇస్తుందని సర్పంచ్ గుగులోత్ మూర్తి ధైర్యంగా తెలిపారు.

# కుక్కల భయంతో వణికిస్తున్న వికారాబాద్ అధికారుల నిర్లక్ష్యంపై రాజేందర్ గౌడ్ హెచ్చరిక



నేటి శుభోదయ వికారాబాద్ 22 వికారాబాద్ :వికారాబాద్ నియోజకవర్గంలోని సాకేత్ నగర్‌లో చోటుచేసుకున్న హృదయ విదారక ఘటన ప్రజలను కలచివేసింది. కేవలం 7 సంవత్సరాల పసిపాప అక్షర కుక్క కాటుకు గురై తీవ్ర గాయాలపాలైన పరిస్థితి స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. ఈ ఘటనపై టీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ రాజేందర్ గౌడ్ స్వయంగా వెళ్లి చిన్నారి అక్షరను కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా స్పందిస్తూ, వికారాబాద్ ప్రాంతంలో పెరుగుతున్న కుక్కల సమస్యపై అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నప్పటికీ అధికారులు సరైన చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కుక్కల దాడులకు గురైన



బాధితులకు తక్షణమే ₹25,000 ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు మున్సిపల్ కమిషనర్‌కు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికార యంత్రాంగం తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించకపోతే ఇలాంటి సంఘటనలు మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆయన స్పష్టం చేశారు. వెంటనే చర్యలు తీసుకుని కుక్కల నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాము, శీను నాయక్, శ్రీనివాస్, అజారుద్దీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# దార్శనిక దేవాలయాలుగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

## - లక్ష్మీపురం స్కూల్ పనుల్లో వేగం పెంచండి
## - అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశం



ఖమ్మం, బోనకల్లు, నేటి శుభోదయ ::: విద్యకు ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు. విద్య కోసం పెట్టే ప్రతి రూపాయి భవిష్యత్ తరాలను నిర్మించడం కోసం పెట్టే పెట్టుబడిగా ఆయన అభివర్ణించారు. ఆదివారం మధిర నియోజకవర్గం లో పర్యటించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బోనకల్లు మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. నిర్మాణ దశలో ఉన్న భవన సముదాయాలను కలియతిరుగుతూ ఆయన పరిశీలన చేశారు. నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను, గుత్తేదారులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. ఈ సందర్భంగా జూనియర్ హాస్టల్, జూనియర్, సీనియర్, అడ్మినిస్ట్రేటివ్ భవనాల నిర్మాణాన్ని పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి



విక్రమార్క. అంతేకాకుండా మెకానికల్, సైన్స్, మ్యాథమెటిక్స్ , కంప్యూటర్ ల్యాబ్ భవనాల నిర్మాణాలను పరిశీలన చేశారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దు అని ఆయన చెప్పారు. ఇవి కేవలం భవనాలు కాదు రేపటి తరాలను ఉజ్వలంగా నిర్మించే దార్శనిక దేవాలయాలుగా ఆయన అభివర్ణించారు.

# పోషకాహారమే ఆరోగ్యానికి మేలుకారి

## : న్యూట్రిషనిస్టు కుసుమకుమారి



మల్కాజ్‌గిరి, మార్చి 22:నేటి సమాజంలో అనేక మంది సరైన పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోకపోవడం వల్ల వివిధ రకాల రోగాలకు గురై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రముఖ సీనియర్ న్యూట్రిషనిస్టు కుసుమకుమారి పేర్కొన్నారు. ఆదివారం నేరేడ్మెట్ ఓల్డ్ పీఎస్ చౌరస్తాలోని అశ్విన్ డయాగ్నొస్టిక్ సెంటర్‌లో నిర్వహించిన హెల్త్ అవేర్నెస్ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శరీరానికి అవసరమైన ఫైబర్, ప్రోటీన్‌లతో కూడిన సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఫాస్ట్ ఫుడ్ అలవాట్లు పెరగడం, శారీరక శ్రమ తగ్గిపోవడం వల్ల స్థూలకాయం, మధుమేహం, రక్తపోటు వంటి సమస్యలు ఎక్కువవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అశ్విన్ డయాగ్నొస్టిక్ సెంటర్‌కు వచ్చే రోగులకు స్థూలకాయం నివారణ, సరైన ఆహార నియమాలు, జీవనశైలి మార్పులు వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్యంగా ఉండేందుకు అనుసరించాల్సిన ఆహార విధానాలు, రోజువారీ వ్యాయామం ప్రాముఖ్యతను డయాగ్రామ్‌ల సహాయంతో సులభంగా వివరించారు. అనంతరం ప్రముఖ సీనియర్ నాయకులు నిరంజన్ యాదవ్ మాట్లాడుతూ తాను అనుసరిస్తున్న న్యూట్రిషన్ డైట్ గురించి వివరించారు. శరీరంలోని ప్రతి అవయవం ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహార అలవాట్లు ఎంత ముఖ్యమో, ఏ ఆహారం ఏ అవయవానికి మేలు చేస్తుందో వివరంగా తెలియజేశారు. ప్రతి నెల మొదటి ఆదివారం ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హెల్త్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు అశ్విన్ డైగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులు గిరి గడ్డమీది తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఆహార నియమాలు, ఆరోగ్య సంరక్షణపై అవగాహన పెంపొందించుకొని ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని వారు సూచించారు.

# అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాం

## - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
## భీమా కంపెనీల నుంచి డబ్బు ఇప్పించండి
## - అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశం



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామని, బీమా ప్రకారం సొమ్ము వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. ఆదివారం మధిర నియోజకవర్గంలో సుడిగాలిలా పర్యటించారు. అందులో భాగంగా మధిర మండలం ఆత్కూరులోని అగ్నిప్రమాదానికి గురైన శ్రీ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటుగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మాజీ ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాద ఘటన జరిగిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజీని పరిశీలించారు. మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చేపడుతున్న చర్యలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులు నుంచి సమాచారం తీసుకున్నారు. అనంతరం కోల్డ్ స్టోరేజీలో ఘటనలో నష్టపోయిన మిర్చి బాధితులతో భట్టి విక్రమార్క మాట్లాడారు. ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ శీతల గిడ్డంగిలో రికార్డు ప్రకారం ఉన్న మిర్చి సంబంధిత రైతులకు నిబంధనల ప్రకారం నష్టపరిహారం బీమా ద్వారా అందించాలని అధికారులకు ఆదేశించారు. మధిర మార్కెట్ లో కూడా మిర్చి అమ్మకాలు, కొనుగోలు ఖమ్మం మాదిరిగా జరిగేలా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతంలో మళ్లీ మంటలు చెలరేగకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలు పూర్తిగా తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు.

# వేముల నర్వ గుప్తనిధుల కేసులో సంచలన మలుపు

- పది లక్షల 'ఆఫర్'తో నోరు నొక్కే ప్రయత్నం
- డబ్బులు ఇస్తామంటున్నారంటే నిధులు దొరికినట్లేనా
సర్పంచ్ భర్త, పంతుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం
- తప్పు చేయకపోతే సెటిల్మెంట్లు ఎందుకు నిలదీస్తున్న ఊరి జనం
- అధికారుల మౌనం ఎమ్మెల్యేకు ఫిర్యాదు

హైదరాబాద్, కేశంపేట, నేటి శుభోదయ ::: రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం వేముల నర్వ గ్రామంలోని చారిత్రక వేణుగోపాల స్వామి ఆలయంలో జరిగిన గుప్తనిధుల తవ్వకాల వ్యవహారం ఇప్పుడు మరో సంచలన మలుపు తిరుగుతోంది. అక్రమంగా తవ్వకాలు జరిపి దొరికిపోయిన నిందితులు, ఇప్పుడు కేసును అణచివేయడానికి 'నోట్ల కట్టలు' ఎరవేస్తుండటం గ్రామంలో తీవ్ర కలకలం రేపుతోంది.

### తప్పు ఒప్పుకున్నట్లేనా రూ. 10 లక్షల ఆఫర్ వెనుక మతలబు ఏంటి

ఆలయంలో తవ్వకాలు జరిపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచ్ భర్త, స్థానిక పంతులు ఇప్పుడు గ్రామస్తుల కాళ్ల బేరానికి వస్తున్నట్లు సమాచారం. పోలీసు కేసును ఉపసంహరించుకోవాలని, ఎవరికీ తెలియకుండా సెటిల్ చేసుకుందామని, ఇందుకోసం రూ. 10 లక్షలు ఇస్తామని గ్రామస్తులకు ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో గ్రామస్తుల అనుమానాలు మరింత బలపడ్డాయి. "నిజంగా అక్కడ ఏమీ దొరకకపోతే, వీళ్ళు పది లక్షలు ఇవ్వడానికి ఎందుకు ముందుకు వస్తున్నారు?" అని గ్రామస్తులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఆలయంలో విలువైన నిధులు దొరికాయని, అందుకే ఆ విషయాన్ని తొక్కిపెట్టేందుకు ఈ భారీ ఆఫర్ ఇస్తున్నారని ఊరి జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### - సర్పంచ్ భర్త 'అధికార' దర్పం, పంతుల 'మాయాజాలం'

గ్రామ ప్రథమ పౌరురాలి భర్త హోదాలో ఉండి ఆలయాన్ని కాపాడాల్సింది పోయి, గుప్తనిధుల కోసం తవ్వకాలు జరపడంపై ప్రజలు మండిపడుతున్నారు. హైదరాబాద్ నుండి రహస్యంగా వ్యక్తులను పిలిపించి, పంతుల సలహాలతో దైవ కార్యమనే ముసుగులో ఈ దోపిడీకి తెరలేపారని ఆరోపణలు వస్తున్నాయి. గ్రామ పెద్దలకు, వార్డు మెంబర్లకు కనీస సమాచారం లేకుండా, దేవాదాయ శాఖ అనుమతులు లేకుండా ఇదంతా సాగించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని స్పష్టమవుతోంది.

### అధికారులు ఏం చేస్తున్నారు

దేవాదాయ శాఖ ఈఓ (ఈఓ) మౌనం వెనుక ఉన్న రహస్యం ఏంటని ప్రజలు నిలదీస్తున్నారు. ఇంత బహిరంగంగా సెటిల్మెంట్లు జరుగుతున్నా, పది లక్షల ఆఫర్లు ఇస్తున్నా అధికారులు కదలకపోవడం వెనుక లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### - తేలాల్సిన నిజాలు

ఆలయ గర్భాలయంలో తవ్విన గుంతల్లో ఏం దొరికింది

దొరికిన నిధులను ఎక్కడికి తరలించారుకేసును నీరుగార్చడానికి ప్రయత్నిస్తున్న సర్పంచ్ భర్తపై కఠిన చర్యలు తీసుకుంటారా "మా దేవుడి సొత్తును దోచుకుని, ఇప్పుడు మాకే డబ్బులు ఆశజూపి నోరు నొక్కాలని చూస్తే ఊరుకోం" అని వేముల నర్వ గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, సర్పంచ్ భర్త మరియు పంతులపై పకడ్బందీగా విచారణ జరిపి, వాస్తవాలను బయటపెట్టాలని గ్రామం ముక్తకంఠంతో కోరుతోంది.

### --- అధికారుల మౌనం, ఎమ్మెల్యేకు ఫిర్యాదు

దేవాదాయ శాఖ ఈఓ వ్యవహారశైలిపై కూడా గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఆలయంలో అక్రమ తవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక లోపాయికారీ ఒప్పందాలు ఉన్నాయా అన్న సందేహాలను వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే హామీతోనైనా ఉన్నతాధికారులు కదిలి, సర్పంచ్ భర్త పంతులపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి, వాస్తవాలను బయటపెట్టాలని వేముల నర్వ గ్రామం ముక్తకంఠంతో డిమాండ్ చేస్తోంది.

# ఉషారాణి కి స్వర్ణ నంది అవార్డు




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్వర్ణ నంది ఉగాది పురస్కారాల సందర్భంగా మొగిలి అండ్ ఎన్ఎస్ ఎంటర్టైన్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఘనంగా స్వర్ణ నంది అవార్డులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉషోదయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలిగా సేవలందిస్తున్న నీరుకొండ ఉషారాణి సమాజంలోని వివిధ రంగాలలో చేసిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మకమైన స్వర్ణ నంది పురస్కారం అందుకున్నారు. సమాజ సేవ పట్ల ఆమె అంకితభావం, నిరంతర కృషి, ప్రజల పట్ల ఉన్న సేవా దృక్పథం ఈ అవార్డు ద్వారా మరింత వెలుగులోకి వచ్చింది. ఇలాంటి గొప్ప విజయాన్ని సాధించిన నీరుకొండ ఉషారాణి కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మరిన్ని సేవా కార్యక్రమాలతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నారు.

# మినీ స్టేడియంలో సందడిగా 'హ్యాపీ సండే' వేడుకలు



షాద్ నగర్, నేటి శుభోదయ:షాద్‌నగర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాల్లో "హ్యాపీ సండే" వేడుక మినీ స్టేడియంలో ఘనంగా జరిగింది. గౌరవ చైర్మన్ బస్వం గారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ప్రజలతో కిక్కిరిసిపోయింది. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని ఆదివారం రోజు ప్రత్యేకంగా గడిపారు. ఈ సందర్భంగా యోగా, కరాటే, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యోగా గురువులు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ యోగా ప్రాముఖ్యతను వివరించారు. షాద్‌నగర్‌కు చెందిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో విద్యార్థులు కరాటే ప్రదర్శనలు ఇస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే నృత్య ప్రదర్శనలు, మిమిక్రీ కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ప్రజలు ఆనందోత్సాహాల మధ్య 'హ్యాపీ సండే'ను



ఆస్వాదించారు. ఈ కార్యక్రమంలో గౌరవ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలకు వినోదంతో పాటు ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని షాద్‌నగర్ పురపాలక సంఘం కమిషనర్ సునీత రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడటంతో ప్రజలు మరిన్ని ఇలాంటి కార్యక్రమాలను ఆశిస్తున్నారు

# 24న డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఎస్ ఆర్ బి జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గల కెరీర్ గైడెన్స్ ప్లేస్ మెంట్ సెల్ -టీ.ఎస్.కే.సి సంయుక్త ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ఇండియా ఫౌండేషన్ సహకారంతో మంగళవారం నాడు మెగా జాబ్ మేళా ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ఫోన్ పే,కాప్ స్టన్, అపోలో ఫార్మసీ, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ ,టీమ్ లిజ్.కాం, శ్రీరాం ఫైనాన్స్,తదితర కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని తెలిపారు. 2019-2025 మధ్యకాలంలో ఏదైనా డిగ్రీ పాసైన వారు, ప్రస్తుతం డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొనడానికి అర్హులని వెల్లడించారు. విద్యర్థులు పదవతరగతి,ఇంటర్, డిగ్రీ,మెమోలు,ఆధార్ కార్డులతో ఒక సెట్ జిరాక్సులు,ఒక పాస్ పోర్ట్ ఫోటో, ఎనిమిది సెట్ల రెజ్యూమేలను నిర్వాహకులకు అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు 9441939579,9618896949 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

# జలం జీవన జ్యోతి మంజుల పత్తిపాటి

నిశీధిలోనూ వినిపించే నిశ్శబ్ద గానం
అది జలధారల మృదుస్పర్శ;
చుక్కగా పడి నేలను తాకే వేళ,
భూమి హృదయం హర్షంతో
కొట్టుకుంటుంది।



అదృశ్యంగా సాగిపోతున్న ప్రతి చుక్కలో,
అనంతకాలపు ఆశలు దాగి ఉంటాయి;
దాన్ని అర్థం చేసుకున్న మనసే
మహోన్నతం,
దాన్ని వృధా చేసిన వేళ కాలమే
ప్రశ్నిస్తుంది।

వెలుగు చూడని విత్తనాలకైనా జీవం
ఇచ్చేది,
నిశ్శబ్దంగా జారే నీటి కరుణ;
ఆ కరుణను కాపాడే చేతులే,
భవిష్యత్తు వేదికను నిర్మించే శిల్పులు।
ఎండిన నేలపై పగుళ్లు పడిన వేళ,

ఆర్తనాదం వినిపించేది ప్రకృతిదే;
ఆ స్వరం అర్థం చేసుకున్న మనిషి,
జలాన్ని దేవతగా భావించి కాపాడతాడు।

ఇంటి తలుపు దగ్గర జారే ఒక
చుక్కనుంచి,
ప్రపంచపు ప్రవాహాల వరకూ
సంరక్షణ అనే ఒక చిన్న నిర్ణయం,
విశాలమైన మార్పుకు మార్గదర్శకం
అవుతుంది।

జలమే కాదుమనసాక్షి కూడా అదే,
దాన్ని కాపాడటం అంటే మనల్ని మనం
కాపాడటం;
చుక్కను దాచిన వేళ చరిత్ర నిలుస్తుంది.

ప్రకృతికి మనం ఇచ్చే అతి పెద్ద కానుక
'నీటి సంరక్షణ
నీటిని ప్రతి ఒక్కరూ ఆదా చేయాలని
కోరుకుంటూ

రచన: మంజుల పత్తిపాటి
చరవాణి 9347042218
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం

# చమరుక్షేత్రాలన్నీ నేడు భగ భగ మంటల్లో ధ్వంసం

## ఎర్ర సముద్రం అంత సంక్షోభాల ఆలవాలం

నౌకలన్నీ లోడుతో ఎక్కడ బాంబింగ్ చేయబడతాయో ఏ ఇరాన్ ఏ అమెరికన్ దౌర్జన్యానికి ధ్వంసానికి గురయ్యేతాయో తెలియని యుద్ధ విధ్వంశం స్థితిగతులు ప్రపంచ ఆకాశమంత నేడు ఎర్ర ఎర్రని బాంబు పొగల మోత మేఘాలన్నీ అల్లకల్లోలంగా యుద్ధభేకర వాతావరణం ఇప్పుడు భీకర క్షిపణుల డ్రోన్ల దాడితో సామ్రాజ్యవాదులు సంపదలు ఏడ ఉన్న కైవసం చేసుకుని సాగే పెద్దన్న ఆదిపత్య సాహసం దేశ దేశాలన్నీ యుద్ధ వాతావరణానికి అతలాకుతులమై ధరలు సూచి అంతరిక్షంలోనే ఖగోలాల విహారం దాకా సాగుతున్న వైనం ఏక ధ్రువ రాజకీయ బాగోతం విశ్వం వినదగిన అంశం చరిత్రపుటల్లో ట్రంపులాంటి ఉన్మాద యుద్ధం ఉన్మాది దౌర్జన్య శాసనాలు చారిత్రిక యదార్థ సత్యాన్ని ఏ దేశమైనా పచ్చిమాసియా సరిహద్దుల దేశాలన్నీ గజగజ వణుకుతున్నాయి ప్రజలంతా ఈ యుద్ధ భయంకర బాంబింకు విధ్వంసం విధ్వంసం విధ్వంసం విధ్వంసం విశ్వమంతా యుద్ధ సంక్షోభాల కాలం గీస్తున్న రేఖా చిత్రం.... డాక్టర్ అంజనా శ్రీ ఖమ్మం బోనగిరి కోట 7702537453

# మాదిగలపై కాంగ్రెస్ పార్టీలో వివక్ష ఎమ్మార్పీఎస్ తీవ్ర ఆగ్రహం

## ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర లక్ష్మణ్




నాగర్ కర్నూల్ జిల్లా చిన్నంబావి మండలం నేటి శుభోదయ:కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చల కూర లక్ష్మన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నాగర్‌కర్నూల్ డీసీసీ జిల్లా కమిటీపై తీవ్ర విమర్శలు చేశారు. 32 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీలో జిల్లాలో అధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి కేవలం ఒక్కరికి మాత్రమే అవకాశం ఇవ్వడం మాదిగ జాతిని అవమానించడం అని మండిపడ్డారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సుమారు 15 లక్షల మంది మాదిగలు ఉన్నప్పటికీ, నాయకత్వ పదవుల విషయంలో వారిని పక్కన పెట్టడం అన్యాయమని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య పాలన కాదని, మాదిగలను అణచివేసే విధానం అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, మాదిగలను కేవలం కూలీలు, డప్పు వాళ్లుగా మాత్రమే చూసే దృక్కోణం సరికాదని విమర్శించారు. మాదిగలకు కూడా నాయకత్వం వహించే అర్హత ఉందని, వారి కృషితో గెలిచిన నాయకులు ఇప్పుడు వారికి అవకాశాలు ఇవ్వడంలో వెనుకడుగు వేయడం తగదని అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఎంపీ, ఎమ్మెల్యేలు ఉద్దేశ పూర్వకంగా మాదిగ నాయకత్వాన్ని అణచివేస్తున్నారని ఆరోపించారు. అగ్రవర్ణాల ఆధిపత్యంలో పార్టీ నడుస్తోందని, సామాజిక న్యాయం క్షీణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నాగర్‌కర్నూల్ డీసీసీ కమిటీని రద్దు చేసి, జనాభా ప్రాతిపదికన మాదిగలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షులుగా మాదిగ నాయకులను నియమించడంతో పాటు, లోక్‌సభ, రాజ్యసభల్లో కూడా తగిన అవకాశాలు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని మార్చుకోకపోతే అచ్చంపేట నుంచి ప్రారంభమయ్యే నిరసనలు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తాయని హెచ్చరించారు. మాదిగల ఆత్మగౌరవంతో ఆటలాడవద్దని, తమ హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు, తాలూకా ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

## : ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
## - వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలి
## - డ్యూటీకి హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ
## - మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది పై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, డయాలసిస్ సెంటర్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డ్యూటీలో లేని వైద్యులు, ఇతర సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి వైద్యులు హాజరు సంబంధించి రెగ్యులర్ గా రిపోర్ట్ తనకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి రెగ్యులర్ గా వస్తున్న ఓపి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు



మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## యోగ ఆధ్వర్యంలో లింబాద్రిగుట్ట గిరి ప్రదక్షణ

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం**



(నేటిశుభోదయ)మార్చి 22.:భీమ్ గల్ పట్టణ కేంద్రంలోని ఆదివారం యోగా ఆధ్వర్యంలో లింబాద్రి గుట్టపై గిరి ప్రదక్షిణ నిర్వహించారు. యోగ సభ్యులు మాట్లాడుతూ యోగతో సంపూర్ణ ఆరోగ్యమని యోగ ఆసనలు, ధ్యానం, భక్తి పాటలతో నాట్య నృత్యలు, చేసి అమృత ఆహారం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు యోగ చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని రకరకాల రోగాలకు యోగాతో పరిష్కారం పొందావచ్చని, యోగ వల్ల జరిగే ప్రయోజనలు వెన్ను లేద మెడనొప్పి, నిద్ర సమస్యలు, తలనొప్పి, మాదకద్రవ్యాల దుర్వినియోగం, ఏకాగ్రత అసమర్థతతో సహా అనేక విధలుగా ఒత్తిడి బహిర్గతం ఆవుతుందని యోగలో భాగంగా ఆదివారం లింబాద్రి గుట్టపై గిరి ప్రదక్షణ చేయడం జరిగింది. అని అందరు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండలంటే ప్రతి ఒక్కరు యోగ చేయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యోగ సభ్యులు పాల్గొన్నారు.



## 10 ఏళ్ల తర్వాత మళ్లీ కలిసిన కందుకూరు బాయ్స్ హై స్కూల్ 2009-10 బ్యాచ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి22:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కందుకూరు బాయ్స్ హై స్కూల్ 2009-10 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు మరోసారి కలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆత్మీయంగా గెట్ టుగెదర్ నిర్వహించారు.2017లో దెబ్బడగూడ బురుజుకోట మైసమ్మ ఆలయం వద్ద మొదటి సమావేశం నిర్వహించగా,10 ఏళ్ల తర్వాత మళ్లీ అదే స్నేహ బంధంతో ఈరోజు సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో స్నేహితులు ఒక్కరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ,తమ జీవిత ప్రయాణంలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. స్కూల్ రోజుల సరదా సంఘటనలు,గురువుల జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ అందరూ భావోద్వేగానికి లోనయ్యారు.ఇలాంటి సమావేశాలు స్నేహాన్ని మరింత బలపరుస్తాయని,భవిష్యత్తులో కూడా తరచూ కలుసుకోవాలని నిర్ణయించారు.అదేవిధంగా పరస్పరం సహకారం అందించుకుంటూ,అవసర సమయంలో ఒకరికొకరు తోడుగా ఉండాలని సంకల్పించారు.ఈ గెట్ టుగెదర్‌లో పి.సురేష్,ఎం.శివ కుమార్,కె.రాజశేఖర్,కె.రామకృష్ణ,పి.మహేష్ గౌడ్, ఎం.మహేష్, ఎం.వినోద్, ఎ.సురేష్, కె.గణేష్, జి.శివ, బి.శ్రీను, డి.శివ, ఎ.రమేష్, కె.సురేష్, ఎన్. బాలకృష్ణ, ఎన్.గిరీష్, ఎన్.శ్రీకాంత్, జి.నవీన్, కుమార్, వి.భాస్కర్, పి.శాంసన్, ఎం.శేఖర్ రెడ్డి, సుజన్, ఎ.రాజు, శ్రీశైలం, డి.దుర్గప్రసాద్, టి.నరేందర్, జి.మల్లేష్, బి.నిరంజన్, కె.శ్రీకాంత్, డి.రామకృష్ణ, కె.అరవింద్, డి.గణేష్, బి.రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది నిమిత్తంగా మహిళల పసుపు కుంకుమ కార్యక్రమం

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్ గల్ పట్టణం**




(నేటిశుభోదయ)మార్చి 22.: ముంబై మహానగరంలో "పార్లే బంగారు బతుకమ్మ మండల్" ఆధ్వర్యంలో శ్రీపరభావ నామ ఉగాది నూతన సంవత్సరం పురస్కరించుకొని మహిళలు పసుపు కుంకుమ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇందిరానగర్ చాల్ నంబర్ 2లో నివసించే తెలుగు తెలుగేత్తర స్త్రీలందరు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషం. దీనికి ముఖ్య అతిథులుగా విలేపార్లే వార్డ్ నెంబర్ 70 నగర్ సేవక్ అనీష్ నవల్ మక్వాని హాజరైయ్యారు. ఈ సందర్భంగా అనీష్ భాయ్ మాట్లాడుతూ మహిళలకీ గుడిపాడ్వా ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెల్పారు. ప్రజలందరు కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు. తెలుగువారి ఉగాది కార్యక్రమనికి రావడం చాలా ఆనందంగా ఉందని, వారి శుభ హస్తాముల మీదుగా పసుపు కుంకుమ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక స్త్రీలతోపాటు చుట్టూ ప్రక్కన ఇందిరా నగర్ తదితర ఏరియాల్లో నివసించే స్త్రీలు మంచి సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అలాగే స్థానిక ప్రముఖ రాజకీయ నాయకులైన హేమంగ్ జంగల, చిత్రేష్ మూలజీ, తప్పన్ మేత తదితరులు పాల్గొని మరింత శోభను పెంచారు.

## ఎస్‌సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంకి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి22:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నర్సింహ,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంకి హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగరిగారి ప్రీతం ప్రజాసేవలో ఎప్పుడూ ముందుండి,ముఖ్యంగా ఎస్సీ వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు.వారి నాయకత్వంలో ఎస్సీ కార్పొరేషన్ మరింత బలోపేతం అవుతూ,పేద మరియు అణగారిన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకురావాలని ఆకాంక్షించారు.అలాగే భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించి,సమాజానికి మరింత సేవ చేయాలని కోరుకుంటూ,ఆయన్ను ఆరోగ్యంతో,ఆయుష్షుతో,సుఖసంతోషాలతో నిండిన జీవితాన్ని గడపాలని దేవుని ప్రార్థించారు.

## మహిళల భద్రత చట్టాలను కఠినంగా అమలు చేయాలి

**ఐద్వా చేస్తున్న పోరాటాలలో మహిళలందరూ పాల్గొనాలి**

**- ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ**

**లింగన్నపాలెంలో ఐద్వా గ్రామ కమిటీ ఏర్పాటు**



వైరా, నేటి శుభోదయ ::: దేశంలో, రాష్ట్రంలో మహిళలపై వేధింపులు లైంగిక దాడులు, హత్యలు జరుగుతున్నాయని, మహిళల భద్రత చట్టాలను కఠినంగా అమలు చేయాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం వైరా మండలం లింగన్నపాలెం గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) గ్రామ కమిటీ సమావేశం కొత్రకొప్పు సీతమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఐద్వా గ్రామ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షురాలుగా మోదుగు కోటమ్మ, ఉపాధ్యక్షురాలుగా జంజునూరు సత్యవతి, కార్యదర్శిగా చెంగల తిరుపతమ్మ, సహాయ కార్యదర్శిగా జంజునూరు కళావతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, వైరా మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ మాట్లాడుతూ స్త్రీల రక్షణకై ఎన్నో చట్టాలు చేసినా పటిష్టంగా అమలు చేయక పోవటం స్త్రీలపై నిత్యం దాడులు జరుగుతున్నయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు అకృత్యాలపై నినదించి ఐద్వా పోరాడుతుందని, మహిళల హక్కులు, స్వేచ్ఛా, సమానత్వం కోసం పోరాడుతున్న మహిళా సంఘం ఐద్వా అన్నారు. అదేవిధంగా మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు నిత్యవసర వస్తువులు ధరలు పెరుగుదల, గ్యాస్ ధర పెంపుదలకు వ్యతిరేకంగా ప్రభుత్వాన్ని నిలదీసి పోరాడే సంఘం ఐద్వాకు మహిళాలు అందరూ సహకరించాలని, అండ దండలు ఇవ్వాలని కోరారు. మహిళల సమస్యల పరిష్కారం కోసం ఐద్వా ఆధ్వర్యంలో జరిగే పోరాటాలలో మహిళలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు కుమారి, జంజునూరు కళావతి, కొత్రకొప్పు ప్రేమలీల, మోదుగు నాగమణి, కొరకొప్పు లక్ష్మి, కొరకప్పు ధనమ్మ, మోదుగు కుమారి, ఇనపనూరు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో మారిపోతున్న వ్యాపారాలు

**- ఆందోళన చెందుతున్న వ్యాపార వర్గాలు**




ఖమ్మం, మధిర, నేటి శుభోదయ ::: మధిర అంటేనే ఒకప్పుడు వేరుశనగ నూనె కి ఎంతో ప్రాముఖ్యత ఉండేది. 1962 లో ప్రారంభమైన మధిర పరిసర ప్రాంతాల్లో వేరుశనగ పంటతో ఆయిల్ మిల్లులు పెట్టడం ద్వారా వేరుసెనగ నూనెను ఉత్పత్తి చేసి ఇతర ప్రాంతాలకు పింగళి వారి ఆధ్వర్యంలో రైల్వే ట్యాంకర్ల ద్వారా వ్యాపారం చేసిన చరిత్ర పట్టణానికి ఉంది.ఈ ప్రాంతంలో వరి సాగుతో పాటుగా ఇతర పంటలు కందులు,పెసలు, మినప, మొక్క జొన్న లాంటి వ్యవసాయం చేయడంతో 1996 నుండి 2010 వరకు పప్పుల మిల్లులు, రైస్ మిల్లులు కందిపప్పు, పెసరపప్పు, బియ్యం ఇతర ప్రాంతాలకు ప్రతిరోజు సుమారు 15 నుండి 20 లారీల తో ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసిన పరిస్థితి ఉండేది. ఆ రోజుల్లో ప్రత్యేక ఆదాయం రైస్ మిల్లులు, దాల్ మిల్లులు ఆయిల్ మిల్లులు ద్వారా ప్రభుత్వానికి అత్యధిక ఆదాయం మధిర ప్రాంతం నుండి ఉండేది.మారుతున్న వ్యవసాయ పరిస్థితులు అనంతరం రైతులు వాణిజ్య పంటలైన మిరప, పత్తి పంటకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ 2000 సంవత్సరం నుండి గుంటూరు కి వెళ్లవలసిన అవసరం లేకుండానే మిర్చి మధిర లోనే నిల్వలు చేయడం కోసం కోల్డ్ స్టోరేజీలు రావడం ఈ ప్రాంత అభివృద్ధికి దోహద పడింది.ఇది ఇలా ఉండగా జగ్గయ్యపేట బంగారం తర్వాత మధిర బంగారానికి కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రస్తుతం వ్యాపారాలు లేక ఇబ్బంది పడుతున్నారు.మదిర పట్టణానికి సుమారుగా చుట్టుపక్కల ఉన్న 30 గ్రామాల నుండి గంపలగూడెం వైపు నుండి, వత్సవాయి వైపు నుండి, నందిగామ వైపు నుండి, ఎర్రుపాలెం వైపు నుండి, బోనకల్ వైపు నుండి, నెమలి వైపు నుండి ప్రజలు నిత్యం వచ్చి వారికి కావలసిన వస్తువుల్ని ఖరీదు చేసుకోవడం ఆనవాయితీగా మారింది. మధిర అదృష్టమో దురదృష్టమో రైలు మార్గం ఉండడం వల్ల వ్యాపారం వెయ్యి రూపాయల పైబడి ఖరీదు చేయాలంటే విజయవాడ గాని ఖమ్మం గాని వెళ్లే పరిస్థితి వచ్చేసింది. మిర్చి వ్యాపారం కోసం కోల్డ్ స్టోరేజ్ లు పత్తి రైతుల కోసం జిన్నింగ్ మిల్లులు కూడా ప్రారంభించి అనంతరం నష్టపోవడం జరిగింది. తర్వాత క్రమంలో రైతులు ఎక్కువమంది కూలీల కొరత వల్ల జామాయిల్, సుబాబుల్ పంట ని పండిస్తూ మూడు సంవత్సరాలకు ఒకసారి దిగుబడి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పరిస్థితిని చూస్తున్నాం. దేశవ్యాప్తంగా వచ్చిన మార్పులో భాగంగా ఆన్లైన్ వ్యాపారం వల్ల పట్టణంలోని చిరు వ్యాపారస్తులకు కూడా వ్యాపారం లేక చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి చూస్తున్నాం. మధిర పట్టణానికి రిలయన్స్, ట్రెండ్స్, మాల్స్ రావడంతో మధ్యతరగతి వ్యాపారం చేసే వాళ్ళకి ఎంతో ఇబ్బంది కలిగింది.దీనితో పాటుగా ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన మార్వాడీలు, రాజస్థానీ లు ఇప్పటికే ఎలక్ట్రికల్ ప్లే వుడ్ హార్డ్వేర్ రంగాల్లో ప్రవేశించి మధిర పట్టణాన్ని ఆక్రమించుకున్నారు.ఒకప్పుడు సీజన్ బాయ్ ల ద్వారా వ్యాపారం సాగించిన పరిస్థితి ఇప్పుడు లేదు.మధిర ప్రాంతంలో జరుగుతున్న వ్యాపారాన్ని పరిశీలిస్తే మధిర లో అత్యధికంగా ఇప్పుడు ఉన్న టర్నోవర్ గల వ్యాపారం మిర్చి వ్యాపారం మాత్రమేనని చెప్పక తప్పదు. రెండవ స్థానం సుబాబుల్ వ్యాపారానికి చెందుతుంది.మధిర లో మూడో వ్యాపారంగా రియల్ ఎస్టేట్, అపార్ట్మెంట్లు, గృహ నిర్మాణం రంగం.పత్తి, ధాన్యం వ్యాపారం(రైస్ మిల్లు),పెద్ద వ్యాపారం బార్లు, వైన్స్ సిండికేట్లు. ప్రైవేట్ హాస్పటల్లో హోల్ సేల్ ఫార్మ సూటికల్ వ్యాపారం.గ్యాస్ కంపెనీలు పెట్రోల్ బంకులు.మాల్స్ లో జరిగే వ్యాపారం.హోల్సేల్ కిరాణా సరుకులు సిగరెట్లు బీడీలు.ఎరువులు పురుగు మందులు విత్తనాల వ్యాపారం.సిమెంటు ఐరన్ హార్డ్వేర్ ఎలక్ట్రికల్. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు. అనుమతి లేని చిట్టీలు వడ్డీ వ్యాపారం. వ్యాపారస్తులు వారు నష్టపోతూ కూడా వ్యాపారాలు కొనసాగిస్తూ ఉన్న ఈ పరిస్థితుల్లో కోల్డ్ స్టోరేజీ అగ్నిప్రమాదం అందరినీ ఆలోచింపజేసే విధంగా ఉంది.మధిర అభివృద్ధి చెందాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వారి యొక్క వ్యాపార నిర్వహించాలి.రైతులకు నష్టం కలగకుండా చూడాల్సిన అవసరం ఉంటుంది, ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన ప్రమాదాలు జరిగినా ఈ ప్రాంత రైతులు నష్టపోతారు.నిర్లక్ష్యం చేయకుండా బాధ్యత తో వ్యాపారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మధిర పరిసర ప్రాంతాల్లో కొత్తగా ఫ్యాక్టరీలు రావాలి ఎంతోమందికి ఉపాధి కలగాలని ఆశిద్దాం మరి.

## "మన హక్కుల కోసం..మన అస్తిత్వం కోసం..పోరాడుదాం-సాధిద్దాం!"

**కాంగ్రెస్ సర్కార్‌పై లంబాడీల దండయాత్ర!**

**మార్చి 25న చలో అసెంబ్లీ చలో**

**నమ్మించి గొంతు కోసిన బడ్జెట్..గిరిజనులను నిండా ముంచిన ప్రభుత్వం!**

**చేవెళ్ల డిక్లరేషన్ ను వెంటనే అమలు చేయాలి**

**శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్,మేరమయాడి మందిరాన్ని,సేవాలాల్ మహారాజ్ పేరు పైన హైదరాబాద్లోనే యూనివర్సిటీని నిర్మించాలి**

**గతంలో మంజూరైన ట్రైకాడ్ నిధులను తక్షణమే రిలీజ్ చేయాలి**

**లంబాడీలకు క్యాబినెట్ లో స్థానం కల్పించాలి:షాద్నగర్ నియోజకవర్గం ఉపా అధ్యక్షులు జగన్ నాయక్ డిమాండ్**



కేశంపేట్,మార్చి22(నేటి శుభోదయ):గిరిజనులను నమ్మించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల పట్ల వివక్షత చూపుతూ,గిరిజనులను మోసం చేస్తుందని గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం పక్కనపెట్టి గిరిజనుల ఉనికికే ప్రమాదం తెచ్చే పరిస్థితి ఏర్పడుతుందని గిరిజనుల హక్కుల కోసం అస్తిత్వం కోసం పోరాడే సమయం ఆసన్నమైందని,మార్చి 25వ తేదీన జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని షాద్నగర్నియోజకవర్గం లంబాడా హక్కుల పోరాట సమితి ఉపాఅధ్యక్షులు జగన్ నాయక్ పిలుపునిచ్చారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ తప్ప,గిరిజనులకు జరిగిందన్నారు శూన్యమని చేవెళ్ల డిక్లరేషన్ హామీలు గాలికి వదిలేసి,గిరిజన బిడ్డలను మోసం చేసిన ఈ సర్కార్‌పై పోరాటానికి సమయం ఆసన్నమైందని లంబాడి హక్కుల పోరాట సమితి షాద్నగర్ నియోజకవర్గం ఉపా అధ్యక్షులు సర్పంచ్ జగన్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బంజారాలకు పిలుపునిచ్చారు.

### ముఖ్య అంశాలు

**బడ్జెట్ మోసం:**

కేటాయించిన రూ. 7,937 కోట్లలో గతంలో 40% కూడా ఖర్చు చేయలేదు!

రాజకీయ వివక్ష: లంబాడీలకు మంత్రి పదవి ఇవ్వకుండా అవమానం!అమలుకాని హామీలు: సేవాలాల్ జయంతి సెలవు లేదు..తండాల రెవెన్యూ హోదా ఊసే లేదు!

**చేవెళ్ల డిక్లరేషన్:ఎన్నికల ముందు ఇచ్చిన మాట ఏమైంది**

ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్ పెంపు,ఎస్టిలకు అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల ఆర్థిక సాయం, ప్రభుత్వం,ప్రైవేటు కాంట్రాక్టర్లు లలో 12శాతం రిజర్వేషన్ కేటాయింపు, శ్రీఇందిరమ్మ పక్కా ఇల్లు స్థలం లేనివారికి ఇల్లు స్థలంతో పాటు ఆరు లక్షల రూపాయలు కేటాయించడం,అడవి హక్కుల చట్టం తెచ్చి అడవులైన పోడుభూమి పట్టాలను ఇచ్చి అని హక్కులు కల్పించడం,ఎస్టిలకు పోడు భూములకు పట్టాలు ఇచ్చి పూర్తి యాజమాన్య హక్కును కల్పించడం,ఎస్టిలకు మూడు కార్పొరేషన్లు ఇచ్చి అలాగే ఒక కార్పొరేషన్ కు 750 కోట్ల నిధులు కేటాయించడం, సమ్మక్క సారక్క గిరిజన తాండలకు అభివృద్ధి కింద ప్రతి సంవత్సరం 25 లక్షలు కేటాయించడం,ఐటీడీఏ కేంద్రాల ఏర్పాటు,బంజారాలకు మూడు కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్కొక్క కార్పొరేషన్ కు 500 కోట్ల రూపాయల కేటాయింపు అంశం,9 సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అంశం,ప్రతి నియోజకవర్గంలో ఎస్టి గురుకుల పాఠశాలల అంశం, విద్యా జ్యోతి పథకం కింద గిరిజన విద్యార్థిని విద్యార్థులకు పారితోషికాల అంశం హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నారు.

**శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్,మేరీ మా యాడి మందిరాన్ని, యూనివర్సిటీని హైదరాబాద్ లోనే నిర్మించాలి**

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరు పైన 100 ఎకరాలు కేటాయించి సేవాలాల్ మహారాజ్, మేర్యమా యాడిల మందిరాన్ని,సేవాలాల్ మహారాజ్ పేరుపైన యూనివర్సిటీ హైదరాబాద్ నడిబొడ్డులో ఏర్పాటు చేయాలి.అలాగే అంబేద్కర్ విగ్రహం స్వతంత్ర సమరయోధులు పృథ్వీరాజ్ జోహాన్ విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యాలి. క్యాబినెట్లో బంజారా లను స్థానం కల్పించాలి అదేవిధంగా రాష్ట్ర క్యాబినెట్ లో కూడా బంజారాలకు సముచిత స్థానం కల్పించాలని, బంజారాల హక్కులను కాపాడాలని షాద్నగర్నియోజకవర్గం ఉపాఅధ్యక్షులు జగన్ నాయక్ మార్చి 25వ తేదీన అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు.గిరిజన హక్కుల కోసం,ఆత్మగౌరవం కోసం మార్చి 25వ తేదీన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసి అసెంబ్లీని స్తంభింప చేయాలని కోరుతున్నారు.లంబాడి హక్కుల పోరాట సమితి, సేవాలాల్ సేన,బంజారా సేవా సంఘాల ఆధ్వర్యంలో జరగబోతున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి నియోజకవర్గంలోని గిరిజన సోదర సోదరీమణులందరూ భారీగా తరలి రావాలని షాద్నగర్ నియోజకవర్గం ఉపా అధ్యక్షులు జగన్ నాయక్ పిలుపునిస్తున్నారు.

# ఖమ్మం లో 'ఒకే వ్యక్తి రాజ్యం'

**- వైద్య రంగం పేరుతో రాజకీయ దందా**

**- వైద్య రంగాన్ని కట్టిపడేసిన ఆ వైద్యాధికారిపై సంచలన ఆరోపణలు**

**- మీడియా నియంత్రణ నుంచి బ్లడ్ బ్యాంక్, స్మశానం దాకా ఆధిపత్యం**

**- ప్రజలు,వైద్యుల్లో పెరుగుతున్న అసహనం**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో వైద్య రంగాన్ని ఒకే వ్యక్తి ఆధీనంలోకి తీసుకున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఒక వైద్యాధికారి తన ప్రభావాన్ని వినియోగిస్తూ మెడికల్ క్యాంపులు, ఆసుపత్రుల ప్రారంభోత్సవాలు,మీడియా వ్యవహారాలు అన్నింటినీ తన కంట్రోల్‌లో ఉంచుకున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వైద్య శిబిరం జరిగినా,ఆసుపత్రి ఓపెనింగ్ జరిగినా ఆయనే వైద్యుడు,ఆయనే ఫోటోగ్రాఫర్,ఆయనే విలేఖరి,అంతేకాదు వైద్య సంఘాల నాయకుడిగా కూడా వ్యవహరి స్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. కార్యక్రమాల్లో వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నారని స్థానిక వర్గాలు చెబుతున్నాయి. గత సాధారణ ఎన్నికల సమయంలో ఈ వైద్యాధికారి రాజకీయ నాయకులతో నేరుగా సంబంధాలు పెంచుకుని," ఖమ్మం లో వైద్యులందరినీ మీకే సపోర్ట్ చేయిస్తాను. నేను వైద్య సంఘాలకు అధ్యక్షుడిని , జిల్లాలోని అనేక సంఘాలు నా చేతుల్లోనే ఉన్నాయి"అంటూ హామీలు ఇచ్చినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ హామీల పేరుతో వివిధ రాజకీయ నాయకుల నుంచి భారీగా సొమ్ము చేసుకున్నారనే ఆరోపణలు కూడా గట్టిగా వినిపిస్తున్నాయి.ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో అంచనా వేసి,అదే పార్టీకి అనుకూలంగా మారడం ఆయన నైజమని స్థానిక రాజకీయ వర్గాలు విమర్శిస్తున్నాయి. ఏ ప్రభుత్వం అయితే అధికారంలోకి వస్తుందో వెంటనే ఆ ప్రభుత్వానికి దగ్గరవుతూ తన స్థానం కాపాడుకోవడం ఆయన నైజంగా మారిందని రాజకీయ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఇక పాత్రికేయుల ఆర్థిక బలహీనతను ఆసరాగా చేసుకుని కొందరికి సంవత్సరానికి రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు ఇచ్చి తనకు అనుకూలంగా వార్తలు రాయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇక కార్యక్రమాల విషయానికి వస్తే,మీడియాకు సమాచారం ఇవ్వకుండా స్వయంగా వెళ్లి ఫోటోలు తీసి,మధ్యాహ్నం వాట్సాప్ గ్రూపుల్లో వార్తలు పంపించడం ఆయనకు అలవాటైందని అంటున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరిగే ఘటనలపై వార్తలు రాయకూడదని మీడియాపై ఒత్తిడి తీసుకువస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.ఎవరైనా తన మాట వినకుండా వార్త రాస్తే వారిపై"బ్లాక్ మెయిల్" ఆరోపణలు చేస్తూ వైద్యులతో కలిసి ప్రెస్ మీట్లు నిర్వహించడం,గతంలో పాత్రికేయులపై ధర్నాలు చేస్తామని హెచ్చరించడం మరింత వివాదాస్పదంగా మారింది. ఆ వైద్యాధికారి స్లీపింగ్ పార్టనర్‌గా ఉన్న బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాతల నుంచి అవసరానికి మించి రక్తం సేకరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.సేకరించిన రక్తాన్ని అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఆసుపత్రుల నుంచి స్మశానాల వరకు ప్రతి అంశంలో ఆయనే కీలక పాత్ర పోషిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. ఖమ్మం వైద్య వర్గాల్లో ఆయన ప్రభావం అంతగా పెరిగి,"ఆయన చెప్పిందే ఫైనల్"అనే పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. ఇక తాజాగా,ఈ వైద్యాధికారిపై ఖమ్మం జిల్లా ప్రజలు,కొందరు వైద్యులు కూడా తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నట్లు నగరంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.ఆయన వ్యవహార శైలిపై అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోందని బహిరంగ సమాచారం.వైద్య రంగం,మీడియా వ్యవహారాలు,బ్లడ్ బ్యాంక్ కార్యకలాపాలపై వస్తున్న ఈ సంచలన ఆరోపణలు నిజమా కాదా అన్న దానిపై ఉన్నత స్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తేవాలని స్థానిక జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఖమ్మం నగరంలో దాదాపు 1000 మందికి పైగా వైద్యులు ఉన్నప్పటికీ,ఒక ప్రముఖ వైద్యుడి వ్యవహారశైలి పట్ల అసంతృప్తి పెరుగుతోందన్న వార్తలు వైద్య వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఆయన ప్రవర్తన నచ్చక అనేక మంది సీనియర్ వైద్యులు అధికారిక,సామాజిక కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం. సీనియర్ వైద్యులను సంప్రదించగా,"ఆయన గురించి మాట్లాడితే చాట భారతం ఉంటుంది. ఒకసారి బహిర్గతం చేస్తే వైద్య వృత్తికే కళంకం వచ్చే పరిస్థితి" అంటూ వ్యాఖ్యానించడం గమనార్హం. వైద్యులకు సంబంధించిన కార్యక్రమాల పేరుతో ఖర్చులు చూపించి, కార్యక్రమం జరిగిన వారం తర్వాత అందరికీ బిల్లులు పంపించడం అలవాటుగా మారిందని ఒక సీనియర్ వైద్యుడు ఆరోపించారు. "ఇచ్చే పరిస్థితి లేకపోయినా ఇవ్వాల్సిందే అన్న ఒత్తిడి ఉంది" అని ఆయన వాపోయారు. ప్రభుత్వం ప్రతి ఏడాది సాంస్కృతిక కార్యక్రమాల కోసం రెండు సార్లు నిధులు విడుదల చేస్తున్నప్పటికీ,గతంలో స్థానికంగా ఉన్న హాల్‌ను ఉచితంగా వినియోగించుకుని కార్యక్రమాలు నిర్వహించి,భారీగా నిధులు సేకరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖర్చుల వివరాలు అడిగే ధైర్యం ఎవరికి లేకపోవడంతో లెక్కలు పారదర్శకంగా లేవన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక సేవా కార్యక్రమాల పేరుతో సేకరించిన నిధుల వినియోగంపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ముఖ్యంగా వికలాంగుల పింఛన్ల విషయంలో,"పింఛన్ మంజూరు చేయిస్తే ముందుగా కొంత మొత్తాన్ని ఇవ్వాలనే ఒత్తిడి ఉంటుంద"నే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. మరో కీలక అంశం మెడికల్ రంగానికే సంబంధించినది. ఖమ్మం నగరంలో గల పలు ఆసుపత్రుల్లో బ్రాండెడ్ కంపెనీల మందులు అందుబాటులో లేకుండా, ఇతర కంపెనీలకు చెందిన ఓ హోల్సేల్ వ్యాపారి సరఫరా చేసే అనుమానాస్పద మందులే వినియోగంలో ఉన్నాయని సమాచారం.ఈ మందులు హిమాచల్ ప్రదేశ్‌లోని కొన్ని చిన్న స్థాయి తయారీ యూనిట్ల ద్వారా ప్రత్యేక కాంబినేషన్లతో తయారు చేయించుకుని మార్కెట్‌లోకి తెస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంలో సంబంధిత వైద్యుడి ప్రభావం ఉందని,ఈ సరఫరాలకు అనుమతులు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రతిఫలంగా ఆ వైద్యునికి విదేశీ పర్యటనలు,ఖరీదైన వాహనాలు,భారీ నగదు అందుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ ఆరోపణలపై త్వరలోనే ఆధారాలతో బహిర్గతం చేస్తామని కొందరు వైద్యులు సంకేతాలు ఇవ్వడం పరిస్థితిని మరింత ఉత్కంఠభరితంగా మార్చింది. నిజానిజాలు వెలికితీయడానికి ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలనే డిమాండ్ జిల్లాలో వినిపిస్తోంది. త్వరలో పూర్తి ఆధారాలతో మీ ముందుకు.

## యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి

### భగత్ సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సభలో వక్తలు పిలుపు




సదాశివపేట మార్చి 22 నేటి శుభోదయ ప్రతినిధి :స్వతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ 95 వ వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ను సదాశిపేట డిగ్రీ కళాశాల మైదానంలో ఈరోజు గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానోస్తం చేయడం జరిగింది దీనికి ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం పి ఎమ్ ఆర్ డెవలపర్స్ పులుమామిడి రాజు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ఆద్య హాస్పిటల్ మేనేజ్మెంట్ డాక్టర్ హరీష్ రెడ్డి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అనిల్ కౌన్సిలర్ పవన్ కుమార్ వారి చేతుల మీదుగా యూఎస్ మైత్రి విన్నర్ టీం గాను రన్నర్ టీం కార్తీక్ 11 టీమ్లకు ట్రోఫీలను బహూకరించడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడు ఆయన పేరుమీద డివైఎఫ్ఐ ఇలాంటి టోర్నమెంట్ నిర్వహించడం మంచి పరిణామం ఈరోజు యువత చెడు దారుల్లో మద్యానికి బానిసలుగా బెట్టింగ్ యాప్ లో బందీలుగా బానిసలుగా మారిఈదేశానికి కుటుంబాలకు తీవ్రమైన నష్టం వస్తుంది యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని తమ దయానంద జీవితానికి అలవాటు పంచుకోవాలని అన్నారు అలాగే భగత్ సింగ్ అంటే ఒక వ్యక్తి కాదు ఒక శక్తి ఆయన త్యాగం ఫలితంగానే మనం నేడు అనుభవిస్తున్న దానికి వారి గుర్తు అని అన్నారు డివైఎఫ్ఐ సంగం యువతను చైతన్య పరచడం మంచి పరిణామం యువతకు ఉద్యోగాలు ఉపాధి కల్పించే కార్యక్రమాలు కాకుండానే క్రీడలు సాంస్కృతి సంస్కృతిక కార్యక్రమాలు శ్రమదానాలు సేవా దుప్పధాని యువతకు పరిచయం చేయడం మంచి పరిణామం అన్నారు మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్నిపెంపొందిస్తాయి ఆత్మస్థైర్యాన్ని కొనసాగిస్తూ తమ యొక్క ప్రతిభను చాటాలి డివైఎఫ్ఐ యువజన సంగం ఇలాంటి కీడా పోటీలు యువకులకు నిర్వహిస్తున్నందుకు అభినందిస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో ఊసు కరట అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముజుబ్ మాస్టర్ ఆలమీన్ స్కూల్ కరస్పాండెంట్ ఎంఏ గాని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అర్జున్ డివైఎఫ్ఐ నాయకులు మహేష్ చిన్న నవీన్ వెంకట్ రాజు రమేష్ త తరులు పాల్గొన్నారు

## బహుగుళ్ళ గుట్టపై సత్యనారాయణ స్వామి వ్రతం

### మొదటిసారి గుట్టపై వ్రతం నిర్వహించిన గంప రాధిక-భాస్కర్ దంపతులు



ముత్తారం:నేటి శుభోదయ-22 :ముత్తారం మండలం మచ్చుపేట గ్రామపరిధిలోని బహుగుల్ల గుట్టపై మొదటిసారిగా సత్యనారాయణ స్వామి వ్రతాన్ని మచ్చుపేట గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ అక్క బావ అయిన గంప రాధిక - భాస్కర్ దంపతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ మాట్లాడుతూ ఐటీ శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో ప్రజల ఆకాంక్ష మేరకు బహుగుళ్ళ గుట్టకు రెండు కోట్ల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం,పవర్ సప్లై ఏర్పాటు చేయటం వలన బహుగుళ్ల దేవస్థానం మరింత అభివృద్ధి చెందిందని తెలిపారు. బహుగుళ్ళ గుట్ట పై విఘ్నేశ్వర స్వామి,జోడు లింగాలు,వెంకటేశ్వరస్వామి,శివాలయం, హనుమాన్, నాగులమ్మ, కాళికామాత దేవస్థానముల మధ్యలో మొదటి సారిగా బహుగుళ్ళ గుట్టపై సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసుకోవటం చాలా సంతోషంగా ఉందని పూజలో కూర్చున్న దంపతులు గంప రాధిక - భాస్కర్ వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.అంతే కాకుండా బహుగుళ్ళ గుట్టపై మాతో మొదలైన సత్యనారాయణ స్వామి వ్రతం మరెందరికో ఆదర్శంగా ఉండాలని ఇక్కడ పూజలు,వ్రతాలు చేయడం ద్వారా బహుగుళ్ళ దేవస్థానం మరింత అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తు కు ఎడ్యుకేషన్ ఫెయిర్ దోహదం

ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థుల భవిష్యత్తు కు ఎడ్యుకేషన్ ఫెయిర్ లు నాంది అని ఎస్.బి. ఐ.టి.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గుండాల ధాత్రి,ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ అన్నారు. కళాశాలలో వివిధ కళాశాలల ప్రతినిధులతో ఆదివారం జరిగిన ఎడ్యుకేషన్ ఫెయిర్ బి2006కు అనూహ్య స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి వారు అతిథులు గా హాజరై మాట్లాడారు.ఇటువంటి కార్యక్రమాల వల్ల పిల్లలను ఏ కళాశాలలో చేర్పించాలో తల్లిదండ్రులకు అవగాహన వస్తుందన్నారు.పిల్లలు కూడా ఆయా కళాశాలలో వున్న సౌకర్యా ల పై అవగాహన పెంచుకొని భవిష్యత్ లో ఉన్నత శిఖరాలు అదిరోహించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల బాద్యులతో పాటు ఎస్.బి. ఐ.టి.కళాశాల వైస్ ప్రెసిడెంట్ శ్రీ చైతన్య డైరెక్టర్లు ఏ వివి శివప్రసాద్,గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



గజ్వేల్, 22 ఆదివారం మార్చి 2026 నేటిశుభోదయ:సిద్ధిపేట జిల్లా : ప్రజ్ఞాపూర్ కు చెందిన బత్తుల కరుణాకర్ ఆకస్మిక మరణం ఆయన కుటుంబానికే కాకుండా స్నేహితులను కూడా తీవ్రంగా కలచివేసింది. ఎప్పుడూ అందరితో కలిసిమెలిసి ఉండే కరుణాకర్ లేని లోటు తీరనిదిగా మిగిలిపోయిందని స్నేహితులు భావోద్వేగంతో తెలిపారు. ప్రజ్ఞాపూర్‌కు చెందిన 2001-2002 టెన్త్ విద్యార్థులుగా కలిసి చదివిన స్నేహితులు ఈ విషాద సమయంలో ఒక్కటయ్యారు. ఈ దుఃఖ సమయంలో ఆయన కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించిన స్నేహితులు కలిసి రూ.20,500 ఆర్థిక సహాయం అందజేశారు. మృతునికి ఒక కుమారుడు, ఒక కూతురు ఉండగా, కుటుంబ బాధ్యత మొత్తం ఆయన భార్యపై పడిన నేపథ్యంలో ఈ సహాయం కొంత మేర ఉపశమనం కలిగించిందని తెలిపారు. ఈ సహాయ కార్యక్రమంలో మృతుని తల్లిదండ్రులు, సోదరుడు మహేందర్ పాల్గొని స్నేహితుల ఈ మానవతా కార్యక్రమానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుమారుడు లేని లోటును ఎవరూ తీర్చలేనప్పటికీ, ఇలాంటి సమయంలో అందరూ కలిసి అండగా నిలవడం కొంత ధైర్యం ఇస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బింగి స్వామి, ధార రమేష్, ఎక్కల దేవి, కనకయ్య యాదవ్, కొలుపుల హనుమంతు, ఎండి యూనిస్, ఎండి గౌస్ పాషా, పెరక శ్రీనివాస్, కరుణాసాగర్, అక్బర్ బాషా తదితరులు పాల్గొని మృతుని కుటుంబానికి తమ మద్దతు తెలియజేశారు.

## గాంధీభవన్ లో రాష్ట్ర టి పి సి సి ఓ బీ సెల్ చైర్మన్ గా ప్రమాణస్వీకారం

### షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 22 : షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం నుండి వివిధ గ్రామ పంచాయతీ గ్రామ సర్పంచులు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని గాంధీభవన్ లో జరగనున్న రాష్ట్ర టీపీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ గా వీర్లపల్లి శంకరన్న ప్రమాణ స్వీకారం సందర్భంగాబడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మన అందరి అభిమాని ప్రియతమ నేత షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నకు ప్రత్యేక శుభాకాంక్షలు కొత్తూరు మండలం నుండి సర్పంచులు, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు నాయకులు గాంధీభవన్ కు భారీ సంఖ్యలో తరలిరావాలిరేపు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నేత షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్న రాష్ట్ర టి పి సి సి ఓబిసి సెల్ చైర్మన్ గా గాంధీభవన్లో ఉదయం 11 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు, కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో హాజరు కావాలని కోరుతున్నారు.

# బీఆర్ఎస్ అంటే బోకస్ పార్టీ

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- డ్రగ్స్ దందాకు కేరాఫ్ బిఆర్ఎస్
- నాడు ప్రజల చెవిలో పువ్వులు.. నేడు నేతల చెవిలో పువ్వులు..
- పదేళ్లపాటు ప్రజల చెవిలో పెట్టిన పువ్వులు సరిపోలేదా..?
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సెటైర్లు..
- బిఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరును చూసి సిగ్గుపడుతున్నా..
- అసెంబ్లీలో అచ్చొచ్చిన ఆంబోతుల్లా.. కావ్ కావ్ మనే కాకుల్లా అరుస్తున్నారు..
- జైలు ఊచలు లెక్క పెట్టే రోజు దగ్గర్లోనే ఉంది..
- తప్పులు చేశారు.. అప్పులు చేశారు.. అందుకే ఈ దుస్థితి..
- అంకెల గారడి కాదు - ఆచరణకు సాధ్యమైన బడ్జెట్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 22 :బీఆర్ఎస్ హయాంలో చేసినట్లు ఎక్కడ అంకెలగారడీ చేయలేదు.. విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశాం.. అన్ని రంగాలను దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ను ప్రజాప్రయోజనకరంగా తీర్చిదిద్దాం.. అయినా సిగ్గు తప్పి చెవిలో పువ్వులు పెట్టుకొని బిఆర్ఎస్ నాయకులు తిరుగుతున్నారు.. పదేళ్ల పాటు ప్రజల చెవిలో పువ్వులు పెట్టారు.. ఇప్పుడు తమ చెవుల్లో పెట్టుకొని తిరుగుతున్నారు .. అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల తీరుపై సెటైర్లు వేశారు. షాద్ నగర్ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే సిగ్గేస్తుందని అన్నారు. అసెంబ్లీలో బిల్లా రంగ అనబడే కేటీఆర్, హరీష్ రావుల తీరుల చూసి కొత్త ఎమ్మెల్యేలమైన తాము కూడా సిగ్గుపడుతున్నామని విమర్శించారు. తప్పులు .. అప్పులు చేసి ప్రజలను పూర్తిస్థాయిలో అగాధంలోకి నెట్టిన చరిత్ర ఆ పార్టీదని అన్నారు. వాళ్లు చేసిన పొరపాట్లను ఒక్కొక్కటిగా సవరించుకుంటూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనను ముందుకు తీసుకువెళుతుందని అన్నారు. బీఆర్ఎస్ అంటేనే "బోకస్ రాష్ట్ర సమితి" అని ఆయన విమర్శించారు. మొగుడిని కొట్టి మొలసాలకు ఎక్కినట్లు వీళ్ళను చూస్తే నవ్వు వస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అట్టడుగు వర్గాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య బద్ధంగా రాజ్యాంగానికి లోబడి పని చేస్తుంటే ప్రతిపక్షాలు అవాక్కులు చవాకులు పేలుతున్నారని విద్దూరంగా ఉందన్నారు. విద్యా, వైద్యం అత్యంత ఖరీదైనదిగా మారిన తరుణంలో ప్రక్షాళన కోసం సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారని అన్నారు. ఏకీకృత పాఠశాలలు, మెస్ చార్జీల పెంపకం, మధ్యాహ్న భోజనం, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల మంజూరులు ఇందులో భాగమని అన్నారు. చిన్నపిల్లలకు కూడా పౌష్టికాహారం అందాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుంది అన్నారు. 10 సంవత్సరాల పాటు రాష్ట్రాన్ని అత్యంత దరిద్రంగా మార్చి 8.50 లక్షల కోట్ల అప్పులు గత ప్రభుత్వం చేసిందని, దానికి నెలకు 50 కోట్ల చొప్పున మిత్తీ చెల్లించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు ఒక వర్గం మాత్రమే ఆధిపత్యం చెలాయిచిందని అన్నారు.

### డ్రగ్స్ రాజ్యాన్ని సృష్టించారు..

గతంలో బంగారు తెలంగాణను తీసుకువస్తామని హామీ ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు డ్రగ్స్ సామ్రాజ్యాన్ని సృష్టించారని, యువత జీవితాలను నాశనం చేశారని ఆరోపించారు. ఆ పార్టీలోని అత్యంత కీలక నేత దీనికి నాయకత్వం వహించడం సిగ్గుచేటని అన్నారు. ఈ రోజున కూడా ఆ పార్టీకి చెందిన నాయకులు డ్రగ్స్ విషయంలో పట్టుబడుతున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం పాలన మీద మాత్రమే ప్రభుత్వం దృష్టి పెట్టిందని, ఇలాంటి దందాలు చేసే నాయకులకు చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రగ్స్ తో సమాజాన్ని నాశనం చేయడమే కాకుండా మట్టి, ఇసుక, భూమి, మైనింగ్.. ఇలా అన్నింటిని దోచుకున్నారని ధ్వజమెత్తారు. వీరు సృష్టించిన డ్రగ్స్ కల్చర్ ఇప్పటికీ కొనసాగుతుండడం దురదృష్టకరమని అన్నారు. ఎవరు ఏమి విమర్శించిన ప్రభుత్వం మాత్రం ప్రజల కోసమే పని చేస్తుందని, ప్రస్తుతం రైతు భరోసా, రైతు బీమా కార్యక్రమాల ద్వారా వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతుందని వెల్లడించారు. అంతకుముందు గిరిజన నేత పి. రఘునాయక్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు చల్లా శ్రీకాంత్ రెడ్డి, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, గిరిజన నేత రఘునాయక్, బాలరాజు గౌడ్, కేశంపేట మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, కొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కొత్తూరు పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, ఆగిరి రవికుమార్ గుప్తా, మాజీ ఎంపీటీసీ కుమార్ గౌడ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు..

# తెలుగుదేశం ఆవిర్భావంతోనే వెలుగు బీజం..

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు
- ఎన్టీఆర్, చంద్రబాబులతోనే రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రగతి..
- ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం ముందుకు సాగుతాం..
- మూసినది ప్రక్షాళన ఓ మంచి కార్యక్రమం..
- సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 22 :తెలుగుదేశం ఆవిర్భావంతోనే వెలుగు బీజం పడిందని ఎన్టీఆర్, చంద్రబాబులతోనే రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రగతి పంచిందనీ తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో "బక్కని" మాట్లాడుతూ.. ఈనెల 29వ తారీఖున జరగనున్న తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 1982లో 43 ఏళ్ల క్రితం ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీకి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. మహనీయుల ఆశయాలు దశాబ్దాలు గడుస్తున్నా నెరవేరకపోవడంతో ఆ బాధ్యతను తన భుజాన వేసుకొని రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని వెల్లడించారు. సంపద అందరికీ అందాలు.. ఏ ఒక్కరూ ఆకలితో అలమటించకూడదు.. అన్న ఉద్దేశంతో వస్తూనే రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి నిరుపేదల ఆకలి తీర్చారని గుర్తు చేశారు. తెలంగాణలో ఉన్న పేదరికాన్ని దృష్టిలో పెట్టుకొని అప్పటిదాకా ఉన్న పట్వారి, పటేల్ వ్యవస్థలను శాశ్వతంగా నిర్మూలించి మండల వ్యవస్థను తీసుకువచ్చారని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరికి విద్య అందాల అన్న ఉద్దేశంతో గురుకులాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఆయన హయాంలో వెనకబడిన వర్గాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. ఆయన అధికారంలోకి వచ్చాకనే తెలంగాణలో పాత పరిస్థితి మతవివాదాలు, రాయలసీమలో ఓటు హక్కు దుర్వినియోగం వంటివి దూరమయ్యాయి అని గుర్తు చేశారు. దేశంలో ఎవరైనా సరే పార్టీ మారాలంటే పదవిని వదులుకోవాలని సంస్కృతిని ఎన్టీ రామారావు తీసుకువచ్చారని గుర్తు చేశారు. జనతా వస్త్రాలు, పక్కా గృహాల నిర్మాణాల వంటి ఎన్నో కార్యక్రమాలకు తెలుగుదేశం ప్రాణం పోసిందని అన్నారు. ప్రస్తుతం ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఉందని అన్నారు.

### అన్న మార్గంలో బాబు..

అన్నగా అందరి ఆదరాభిమానాలు త్వరగా ఉన్న ఎన్టీఆర్ మార్గంలోనే చంద్రబాబు ముందుకు ప్రయాణం చేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా పాలకులే ప్రజల వద్దకు వచ్చేలా ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. మధ్యాహ్న భోజనం ఏర్పాటు ద్వారా విద్యార్థుల ఆకలి తీర్చి చదువుల దిశగా వారిని విజయవంతంగా ముందుకు నడిపారని అన్నారు. సచివాలయంలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న ఫైళ్లను ప్రతి శాఖ కార్యాలయానికి వెళ్లి పరిష్కరించిన ఘనత చంద్రబాబు నాయుడు దేనిని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి ఇప్పటికీ తెలంగాణలో 1,75,000 సభ్యత్వం ఉందని, ఇందులో 50,000 పాత సభ్యులు ఉండగా మిగతావన్నీ యువకులు పార్టీలో చేరడం ద్వారా పెరిగాయని వెల్లడించారు. అటు ఎన్టీఆర్ ఆశయాలను, చంద్రబాబు ఆశయాలను తెలంగాణలో విజయవంతంగా ముందుకు నడిపేలా అంకితభావంతో కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

### రేవంత్ రెడ్డి పై కీలక వ్యాఖ్యలు

ప్రస్తుతం మూసి నదిగా పిలవబడుతున్న ఈ నది ఒకప్పుడు ముచుకుందా నది.. ఈ నదిని ప్రక్షాళన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని, వ్యక్తిగతంగా ఈ విషయంలో ఆయనకు మద్దతు పలుకుతున్నానని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు అన్నారు. పార్టీ సిద్ధాంతాలు వేరైనా ఈ అభిప్రాయాలు ఎవరి ఉన్న తాను మాత్రం రేవంత్ రెడ్డిని ఈ విషయంలో సమర్థిస్తున్నానని మాజీ ఎమ్మెల్యే బక్కని స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో నేతలు అన్మారి వెంకటయ్య, కుమార్ గౌడ్, గంధం ఆనంద్, అంజయ్య, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి.. నిరుపేదలకు వరం లాంటిది

### గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 22 : షాద్నగర్ నియోజకవర్గం లో కొత్తూరు మండలం పరిధిలోని గూడూరు గ్రామంలో నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ఒక వరం లాంటిదని, ఒక్కొక్క కుటుంబానికి ఎంతగానో ఆర్థికంగా తోడ్పడుతుందని గూడూరు సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు.ఆదివారం కొత్తూరు మండలంలోని గూడూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు వడ్ల గోపాల్ 60,000/-మైలారం స్వరూప కు 58,000/-మల్కాపురం మల్లేష్ 30,000/- మీసాల అమృత 20,000/- వేల చెక్కులను సర్పంచ్ దయానంద్ గుప్తా చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజారోగ్య పరిరక్షనే కాంగ్రెస్ ప్రభుత్వం అని తొలి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం చేయుంచుకోలేని పేదలకు సీ ఎం ఆర్ఎఫ్ కొండంత అండగా నిలుస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కల్వకోల్ సిద్దు గౌడ్, గట్టు చంద్రయ్య,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాసారం రాజు, ఉపాధ్యక్షుడు మోడీ శేఖర్,గెటు బాలయ్య,గుండు కుమార్, మైలారం పెద్ద జంగయ్య, మధుసూదన్ రెడ్డి,మైలారం విశాల్,మల్లేష్,రాఘవేందర్ గౌడ్, కుమార్ కాంగ్రెస్ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## నేటిశుభోదయ కథనానికి స్పందన

### -వెల్జాల్ ప్రధాన రహదారిపై వేగ నియంత్రకం" స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

### -బి ఆర్ ఎస్ యువ నాయకుడు వానరాశి వెంకటేష్



నేటిశుభోదయ: తలకొండపల్లి (మార్చి: 22):నేటిశుభోదయ కథనానికి స్పందన.. యుద్ధ ప్రాతిపదికన ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు,రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని'శీర్షికన నేటిశుభోదయ పత్రికలో కథనం ప్రచురితమైన విషయం విదితమే.కాగా ఆ కథనానికి స్పందించిన గ్రామ సర్పంచ్,పాలకవర్గం వెల్జాల్ ప్రధాన రహదారి పై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు,చేయాలని గ్రామ యువకులు తిరుమణి రవి గౌడ్ గ్రామపంచాయతీలో వినతి పత్రం అందజేయడం జరిగింది.అంతకు ముందు స్పీడ్ బ్రేకర్లు లేక వాహనందారులు అతివేగంతో ఉండడంతో విపరీతంగా ప్రమాదాలు జరిగేవి.గ్రామం నూతన పాలకవర్గం నిర్ణయం మేరకు సర్పంచ్ వానరాశి రాములమ్మ సూచనతో గ్రామంలోని ప్రధాన రహదారిపై (స్పీడ్ బ్రేకర్లు) వేగ నియంత్రకం" ఇవి ప్రమాదాలను నివారించడానికి,ముఖ్యంగా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో వేగాన్ని అదుపు చేయడానికి ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ కుమారుడు వానరాసి వెంకటేష్ తెలియజేయడం జరిగింది.(స్పీడ్ బ్రేకర్లు) వేగ నియంత్రకం" ఇవి ఏర్పాటు చేయడంతో స్థానికులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాకు ఆప్షన్ మాజీ సభ్యుడు ముజాబుర్ రహమాన్,వార్డు సభ్యులు శ్రీరామ్ యాదవ్,శేఖర్ యాదవ్,ఎండి సుభాన్,నాయకులు శివ విజయ్ కుమార్ గుప్తా,శ్రీకాంత్ యాదవ్,మస్క వెంకటయ్య,పెంటయ్య గౌడ్,రమేష్ యాదవ్,రాధాకృష్ణ యాదవ్,తిరుపతి యాదవ్,ఇస్మాయిల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదమే ఓ శిక్ష.. హెల్మెట్ తో ప్రాణ రక్ష..

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేసిన కేకే కృష్ణ..
- మోత్కూరి జంగయ్య దశదినకర్మ రోజున కార్యక్రమం..



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 22 : రోడ్డు ప్రమాదం అనేది ఆయా కుటుంబాలకు పెద్ద శిక్ష.. అలాంటి శిక్ష భవిష్యత్తులో ఎవరికీ ఉండకూడదు.. హెల్మెట్ ద్వారా ప్రాణ రక్షణ పొందాలి.. అనే సందేశానికి తన సేవను జోడించి కాంగ్రెస్ యువ యువ నాయకుడు కేకే కృష్ణ వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కొనియాడారు. కొందుర్గు మండలం వెంకిర్యాల గ్రామంలో యువ నాయకుడు సామాజికవేత్త కేకే కృష్ణ తన మామ మోత్కూరు జంగయ్య దశదినకర్మను పురస్కరించుకొని సోమవారం గ్రామంలో 600 హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి సీనియర్ నేతలు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై హెల్మెట్లను అందించారు. మొత్తం 600 మంది వాహనదారులకు ఈ హెల్మెట్లను అందజేసి అభినందనలు అందుకున్నారు కేకే కృష్ణ.

### దొరకునా ఇటువంటి సేవ..

### మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి..

సేవలు చేయాలన్నా, డబ్బులు ఖర్చు చేయాలన్నా ఆలోచన ఉండాలని అలాంటి ఒక చక్కని ఆలోచనతో వాహనదారుల ప్రాణ రక్షణకు నడుము బిగించిన కేకే కృష్ణ అభినందనీయుడని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి అన్నారు. హెల్మెట్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మోత్కూరు జంగయ్య లాంటి మంచి వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. అలాంటి పరిస్థితి మరో వాహనదారుడికి రాకూడదనే ఉద్దేశంతో కేకే కృష్ణ ఒక చక్కని నిర్ణయం తీసుకున్నారని అభినందించారు. ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా యువ నాయకుడుగా గుర్తింపు పొందుతున్న కేకే కృష్ణ భవిష్యత్తులోనూ ఇదే వరవడిని కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. ఆయనకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ జాకారం చంద్రశేఖర్ తదితర నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కొత్త కావడిగుండ్లలో సిపిఐ (ఎంఎల్)
# మాస్ లైన్ జనరల్ బాడీ సమావేశం



అశ్వారావుపేట మార్చి 22 ( నేటి శుభోదయ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం అశ్వరావుపేటమండలంలోని కొత్త కావడిగుండ్ల గ్రామంలో ఆదివారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జనరల్ బాడీ సమావేశం నిర్వహిం చారు. గ్రామ కమిటీ కార్యదర్శి కం గాల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి పార్టీ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు ముఖ్య నేతృ త్వం వహించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా నాయకులు కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజులు కా ర్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించా రు. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో సా మాన్యులకు, రైతులకు ఒరిగింది ఏమీ లేదని వారు విమర్శించారు. ముఖ్యంగా పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం పూ ర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా నిధులనుతక్షణమేవిడుదలచే యా లని, పెన్షన్ల పంపిణీలో జరుగుతు న్న జాప్యాన్ని నివారించాలని వా రు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్త కావడిగుండ్ల గ్రామంలో నెలకొ న్న డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తత, తాగునీటి ఎద్దడి వంటి మౌలిక వసతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని



కోరారు. మార్చి 23న విప్లవ వీరుడు భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకొని ఘ నంగా నివాళు లర్పించాలని,ఆ రో జు సాయంత్రం అశ్వారావుపేట లో నిర్వహించే కాకడాల ప్రదర్శ నను భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ బాడిశ లక్ష్మణ్ రావు, వార్డు మెంబర్ వాసం పోతురాజు, ప్రగతి శీల మహిళాసంఘంమండల కార్య దర్శి కంగాల భూలక్ష్మి, ప్రగతిశీల యువజనసంఘంమండల నాయ కులు కొమరం లక్ష్మణ్ రావు పాల్గొ న్నారు. వారితో పాటు పార్టీ గ్రామ కమిటీ సభ్యులు కణితి గోపాల రా వు, కొమరం లక్ష్మి, సోడెం పౌల్ రా జు, కంగాల చిన్న వంగరావు, కణి తి పెద్ద జోగారావు,జెడ్డిబుచ్చయ్య, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజ లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వాల ఉచిత వాగ్దానాలు ప్రజలను మోసగించడానికే

**ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య**

**పేటలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రథమ మహాసభలు**

అశ్వారావుపేట మార్చి 22 (నేటి శుభోదయ)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంఓట్ల కోసం ఉచిత వాగ్దానాలతో ప్ర జలను వంచిస్తూ, అధికారంలోకి వ చ్చాక రైతాంగం, కూలీల నడ్డి విరు స్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్ర జా వ్యతిరేక విధానాలపై పోరాడా లని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే,ప్రజా నేత గుమ్మడి నరసయ్య పిలుపుని చ్చారు.అశ్వారావుపేట పట్టణంలో ని శ్రీ సత్య సాయి కళ్యాణ మండ పంలో అఖిలభారత ప్రగతిశీల వ్య వసాయ కార్మిక సంఘం (ఏఐపీకే ఎంఎస్) జిల్లా మొదటి మహాసభ లు అత్యంత వైభవంగా జరిగాయి. ముందుగా సంఘం జిల్లా అధ్యక్షు లు నాయని రాజు సంఘం జెండా ను ఆవిష్కరించారు.ఈసభకు దా సరి సాయి,అమర్లపూడి రాము, ముద్దా బిక్షం అధ్యక్ష వర్గంగా వ్యవ హరించగా, జిల్లా కార్యదర్శి గోకిన పల్లి ప్రభాకర్ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఐదుసా ర్లు ఎమ్మెల్యేగా గెలిచిన గుమ్మడి నరసయ్య తన శైలిలో ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకా శాన్నంటుతున్నాయని, రోజుకు వె య్యి రూపాయలు కూలి ఇచ్చినా కనీస అవసరాలు తీరని పరిస్థితి ఉందని, కానీ కూలీలకు అంత వే తనం ఇచ్చే నాథుడే లేదని, మన కష్టానికి తగిన ఫలితం దక్కడం లే దనిఆయనఆవేదన వ్యక్తంచేశారు.

**బడ్జెట్ అంకెల గారడీ**

బడ్జెట్ ప్రసంగాలు వినడానికి విం దు భోజనంలా ఉన్నా, ఆచరణలో పేదవాడి కడుపు కొట్టేలా ఉన్నా యని విమర్శించారు.ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను వి స్మరించి, మళ్లీ కొత్త పేర్లతో పథకా లు తెచ్చి జనాలను మభ్యపెడుతు న్నారని మండిపడ్డారు.ఢిల్లీ వేదిక గా రైతులు పోరాడి రద్దు చేయించి న నల్ల చట్టాలను,మోడీ ప్రభుత్వం మళ్లీ పేర్లు మార్చి దొడ్డిదారిన అమ లు చేస్తోందనిఆరోపించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి వికసి త్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అజీవిక గా పేరు మార్చడం పేదల హక్కులను కాలరాయడమేనని ధ్వజమెత్తారు. మావోయిస్టుల లొంగుబాటుపై వ్యాఖ్యలు ప్ర స్తుత రాజకీయ పరిణామాలను విశ్లేషిస్తూ నిన్నటి వరకు తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారం సి ద్ధిస్తుందని నమ్మిన మావోయిస్టులు నేడు లొంగిపోతున్నారని,వారి భ విష్యత్తు ఏంటో వేచి చూడాలని ఆయనవ్యాఖ్యానించారు పోరా ట మే ఏకైక మార్గంమన దేశం వనరులు ఉన్న గొప్ప దేశమని చె బుతారే తప్ప, ఆ సంపద పేదరి కంలో మగ్గుతున్న రైతు కూలీలకు ఎందుకు దక్కడం లేదని ఆయన ప్రశ్నించారు. హక్కుల కోసం, ఆ త్మగౌరవం కోసం ప్రగతిశీల ఉద్య మాలకు సిద్ధం కావాలని రైతు కూ లీలకు పిలుపునిచ్చారు. అఖి లభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల సంద ర్భంగా అరుణోదయ కళాకారులు వేసిన కళారూపాలు అలరించా యి. ఎర్రజెండా పాటలు, నృత్యా లతో, డప్పు మోతలతో సభా ప్రాంగణం మారుమోగింది.ఈ కార్యక్ర మంలో జిల్లా నలుమూలల నుండి అఖిలభారత ప్రగతిశీల వ్యవసా య కార్మిక సంఘం









## కాంగ్రెస్ పార్టీ డిసిసి సెక్రెటరీగా గుండు నరసింహా గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 23 (నేటి శుభోదయ)కాంగ్రెస్ పార్టీ డిసిసి సెక్రెటరీగా గుండు నరసింహ గౌడ్ నీ ప్రమాణం చేయించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ డీసీసీ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం చెప్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్అలాగే ఆలేరు, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బీర్ల ఐలయ్య శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమేల్ శోభ రాణి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సోదరత్వానికి ప్రతీకగా నిలిచిన ఈద్ మిలాబ్ వేడుకలు



కేశంపేట, నేటి శుభోదయ:పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కేశంపేట మండలంలోని నిర్దవెల్లి గ్రామంలో ఈద్ మిలాబ్ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన ఎండి సిరాజుద్దీన్ స్వగృహంలో నిర్వహించిన ఈ వేడుకకు నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరయ్యారు. సిరాజుద్దీన్ అందించిన ఆత్మీయ ఆతిథ్యాన్ని అందరూ సంతోషంగా స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రంజాన్ పండుగ సామరస్యానికి, సోదరత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడాలని ఆకాంక్షించారు. అనంతరం సిరాజుద్దీన్ ప్రజాప్రతినిధులు, నాయకులను పూలమాలలు, శాలువలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఉపసర్పంచ్ సఫూరా ఆమేర్, వార్డు సభ్యులు, మైనార్టీ నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నాచగిరి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి సేవలో
# బ్రహ్మశ్రీ యాయవరం నాగరాజు శర్మ



గజ్వేల్ నియోజకవర్గం 22 ఆదివారం మార్చి 2026 : నేటి శుభోదయ :సిద్దిపేట జిల్లా : నాచగిరి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానంలో స్వామి సేవలో తరిస్తూ వారి సన్నిధిలో పురోహితునిగా 26 ఏళ్లుగా సేవలందిస్తున్న బ్రహ్మశ్రీ యాయవరం నాగరాజు శర్మ గారికి తెలంగాణ ప్రభుత్వం తరపున 2026 వ సంవత్సరానికి గాను ఉగాది పురస్కారం రావడం సంతోషంగా భావిస్తూ గజ్వేల్ డివిజన్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్ష కార్యవర్గం నాచగిరి దేవస్థాన ముఖ మంటపంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు శంకర శర్మ మాట్లాడుతూ నాగారాజు శర్మ కు ఈ పురస్కారం రావడం ఈ ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. కార్యనిర్వాహణాధికారి రంగాచారి మాట్లాడుతూ ఈ పురస్కారం నాచగిరి దేవస్థానం ప్రతిష్టను పెంచిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కోశాధికారి విఠాల కృష్ణమూర్తి శర్మ, ఉపాధ్యక్షులు రాయారావు విశ్వేశ్వర్ రావు, గజ్వేల్ మండల ప్రతినిధి మోతె మధుసూదన్ రావు, నాచగిరి దేవస్థానం ప్రధాన పూజారి జగన్నాథాచార్యులు, ఆస్థాన పండితులు నాగబాల కామేశ్వర శర్మ, గోపీకృష్ణ శర్మ, హరి శర్మ, రమేశ్ శర్మ తో పాటుగా అర్చకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని పురస్కార గ్రహీతను అభినందించారు.

## బోరంచ లో శ్రీ నల్ల పోచమ్మ దర్శనానికి తరలివచ్చిన భక్త జనం



నారాయణఖేడ్ మార్చి 22 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామ శివారులో, మంజీర నది ఒడ్డున ప్రసిద్ధి చెందిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి ఆలయంలో ఆదివారం విశేష పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగేష్ స్వామి అమ్మవారికి పంచామృతాలు, గంగాజలంతో అభిషేకం నిర్వహించి, అనంతరం కుంకుమార్చన పూజలు చేశారు.పూజల అనంతరం అమ్మవారికి నుదుట పసుపు, కుంకుమ తిలకం దిద్ది, పట్టువస్త్రాలు సమర్పించారు. అలాగే వివిధ రకాల సుగంధ పుష్పాలతో అద్భుతంగా అలంకరించారు.అనంతరం హారతి సమర్పించి, నైవేద్యం నివేదించారు. ఆలయం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయి, భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగేష్ స్వామి మాట్లాడుతూ..



ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చినట్లు తెలిపారు. జిల్లా:నలుమూలలతో పాటు పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు. భక్తులు శ్రీ నల్ల పోచమ్మ తల్లికి ఒడిబియ్యం, కుంకుమార్చన వంటి పూజలు చేసి, తమ మొక్కులు తీర్చుకున్నారు. కొంతమంది భక్తులు బోనం ఎత్తుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి, బోనాలు సమర్పిస్తూ ప్రత్యేక భక్తిని చాటుకున్నారు.భక్తుల రద్దీతో ఆలయం కిటకిటలాడింది. ఈ అమ్మవారు భక్తుల కోరికలు తీర్చే శక్తిగల దేవతగా ఎంతో పేరు పొందిందని, జిల్లాలో అత్యంత ప్రాచుర్యం పొందిన దేవాలయాలలో ఇదొకటిగా గుర్తింపు పొందిందని అన్నారు.

# గుప్తనిధుల పేరుతో ఆలయానికి నష్టం దుండగులపై కఠిన హెచ్చరిక



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట్ మండలం వేములనర్వ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో జరిగిన అక్రమ తవ్వకాల ఘటనపై బీజేపీ రాష్ట్ర నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. గ్రామ సర్పంచ్ భర్త చిన్న నర్సిములు, ఆలయ పూజారి వేణయ్య పంతులు కొంతమంది వ్యక్తులతో కలిసి గుప్తనిధుల కోసం ఆలయంలో తవ్వకాలు చేపట్టడం దుర్మార్గమైన చర్యగా ఆయన పేర్కొన్నారు.ఈ విషయంపై గ్రామ యువకులు విష్ణువర్ధన్ రెడ్డిని కలిసి వివరించగా, ఆయన వెంటనే స్పందించారు. ఆలయ ఈఓతో పాటు కేశంపేట్ పోలీస్ స్టేషన్ సీఐతో ఫోన్‌లో మాట్లాడి, ఈ ఘటనలో పాలుపంచుకున్న వారిపై ఎలాంటి రాజకీయ ఒత్తిడికి తావు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.పవిత్రమైన ఆలయ ప్రాంగణంలో ఇలాంటి అక్రమ తవ్వకాలు జరపడం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.ఈ ఘటనపై గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, సంబంధిత అధికారుల నుంచి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# జీవితానికి సత్య వాక్యము కావాలి

**జీవితం నిశ్శబ్దం కాదు నిత్యం చలనశీలం**

బ్రతుకు ఒక అర్థం పరమార్థం ఉండాలి జీవన వాక్యం రసాత్మకమై జన్మించాలి వ్యాఖ్యానించాలి ప్రసరించాలి కొత్త భావాలను రసాత్మకంగా రసావిష్కరణ చేయించాలి నిత్యం సంఘర్షణ కాదు నిత్యం ఆలోచన బింబమై సంఘర్షణ వైపు దారి తీసే వాటిని సావధానంగా పరిష్కరించే భింబం కావాలి ఎప్పుడు ఎక్కడ ఎందుకు సాగిపోయే పాటలు ఎన్ని ముళ్ళు ఉన్నా రాళ్లు ఉన్నా ఆ బాటలో రాళ్లు రప్పల గాయాలు తగిలిన ఎన్నెన్నో క్రూరమైన పరిస్థితులను దాటుకుంటూ ఆవలి తీరం చేరుకోవాలి.... అప్పుడే మనిషి నిజంగా అనుభవాల మనిషి అవుతాడు...... డాక్టర్ అంజనా సిరి ఖమ్మం బోనగిరి కోట 7702537453

## కాంతి హాస్పిటల్ ఆధ్వర్యంలో కమాలపురం ప్రభుత్వ
# పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**ఉచిత మెడికల్ క్యాంపు ను ప్రారంభించిన సర్పంచ్ వగ్గేల రాధ.**





అశ్వారావుపేట మార్చి 22 (నేటి శుభోదయ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంములకలపల్లి: క్రాంతి హాస్పిటల్ పాల్వంచ ఆధ్వర్యంలో ఆదివారం కమలాపురం గ్రామంలో మెగా ఉచి త వైద్య శిబిరాన్ని సర్పంచ్ వగ్గేల రాధ ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ గ్రామీణ పే దల ఆరోగ్యం సంరక్షణకోసంక్రాంతి హాస్పిటల్ పాల్వంచవారి సౌజన్యం తో కమలాపురం ప్రభుత్వ పాఠశా లల్లో ఏర్పాటుచేయడం పట్ల హర్షం వ్యక్తంచేశారు.ఉచితమెడికల్ క్యాం పు లో బి.పి,షుగర్, కీళ్ళు నొప్పు లు, కాళ్ళ వాపులు, కాళ్ళ నొప్పు లు, బలహీనత,రక్తం హీనత,చెవి, ముక్కు,గొంతు సమస్యలు,దంత సమస్య,తలనొప్పి,నీరసం,ఆయాసం,కడుపు నొప్పి, తదితర సమ స్యల పై కమలాపురం గ్రామ ప్రజల కు,చుట్ట పక్క గ్రామాల ప్రజలకు వై ద్య సేవలు అందించారనిఅన్నారు. ఇటువంటి ఉచిత మెగా వైద్య శిబిరాలు గ్రామీణ పేదలకు మారుమూ ల ప్రాంత ప్రజలకు ఉపయోగపడు తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం కమలాపురం గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ముందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ క్రాంతి హాస్పిటల్ వైద్యులు, డాక్టర్ చైతన్య, డాక్టర్ రమేష్ బాబు,ఉప సర్పంచ్ చిటికె లక్ష్మీ,వార్డు సభ్య లు నకిరేకంటి నాగేశ్వరరావు మ డివి ఇంద్ర,మడివి ఇడిమే, గ్రామ పెద్దలు కుంజా రాంమూర్తి,కల్తి పా పయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన కార్యక్రమాన్ని విధుల్లో నిబద్ధతతో పనిచేయాలి
**: కలెక్టర్ సత్య శారద**



వరంగల్ ప్రతినిధి : మార్చి 22 నేటి శుభోదయ:జనగణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బందికి సరైన శిక్షణ ఎంతో కీలకమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఆదివారం వరంగల్ బొల్లికుంటలోని వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల సమావేశ మందిరం (కంప్యూటర్ ల్యాబ్)లో ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి హోదాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జనగణన2027 నిర్వహణపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఛార్జ్ సెన్సస్ క్లర్కులు,టెక్నికల్ అసిస్టెంట్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని, జనగణన ప్రక్రియపై పూర్తి అవగాహనతో బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు.జనగణన ద్వారా ప్రభుత్వానికి అవసరమైన ఖచ్చితమైన గణాంకాలు అందుతాయని, అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి సరైన వివరాలను సేకరించడం సిబ్బందిపై ఉన్న ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి విధివిధానాలపై సమగ్రంగా అవగాహన కల్పించినట్లు తెలిపారు.విధుల్లో నిబద్ధతతో పనిచేసి జనగణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సెన్సస్ అధికారి (డీఆర్ఓ) విజయలక్ష్మి, ముఖ్య ప్రణాళిక అధికారి చంద్రకళ, వరంగల్ ఆర్డీఓ సుమ, ఖిలా వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, సంబంధిత అధికారులు (ఎంపీఎస్‌వోలు), టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి గత దూషణలకు దూరంగా ఉండాలి

ఖమ్మం, నేటి శుభోదయ ::: రాజకీయాలకు వ్యక్తిగత జీవితాలకు ముడి పెట్టవద్దు. తమిళనాడు విజయ్ రాజకీయాల్లోకి ఆగ్రెగటం చేయటంతో అతని వ్యక్తిగత అంశాలను పరిగణలోకి తీసుకొని అదే విమర్శిస్తున్నారు. విజయ్ కు ప్రజల్లో ఉన్న అభిమానాన్ని చూసి ఎక్కడ ఎక్కువ సీట్లు గెలిచి ఆ ప్రభావం తమిళనాడు రాజకీయ లో కీలకంగా మారవచ్చునని విమర్శలు చేస్తున్నారు అధికార ప్రతిపక్ష నాయకులు. ప్రజాభిమానానికి వ్యక్తిగత సంబంధం లేదని రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ రుజువు చేశారు. వ్యక్తిగత అంశాలపై పవన్ కళ్యాణ్ పైన వ్యాఖ్యలు చేసి పబ్బం గడపాలి అనుకున్న రాజకీయ నాయకులకు అతనికున్న ప్రజా ఇమేజ్ తో అధికారంలోకి రావడం జరిగింది. ప్రజలు సేవా తత్పరతగా నాయకులను చూసేటప్పుడు వ్యక్తిగత అంశాలకు తావు ఇవ్వరు. ఎవరు ప్రజా సేవ చేస్తారో చెయ్యరో వారికి తెలుసు. ప్రజాభిమానం వ్యక్తిగత జీవితం పై పడదని నిరూపించారు. తమిళనాడు లో విజయ్ ఉన్న వ్యక్తిగత అంశాలు అతని రాజకీయ భవిష్యత్తుపై చూపదని అభిమానులు నిరూపించే అవకాశం ఉంది. వ్యక్తిగత అంశాలు తన వ్యక్తిగతమని వాటిని సరిదిద్దుకుంటానని విజయ్ చెప్పాడు. ప్రజా బి మానంతో రాజకీయాల్లో కి సేవ చేయాలనే దృక్పథంతో వచ్చానని ఆయన వివరించారు. వ్యక్తిగత అంశాలు రాజకీయ ప్రభావం పై పడదని ఎందరో నిరూపించి సేవలు అందించారు. ప్రజల మన్ననలను పొందారు. ఓటర్ సైతం ఎవరి సేవ చేస్తారో ఎవరు చేయరు అని స్పష్టత వారిలో ఉంది. సినీ పరిశ్రమ నుండి రాజకీయాల్లో వచ్చిన వారిపై నే వ్యక్తిగత విమర్శలు సంధించడం ఎంతవరకు సమంజసమని అభిమానులు ప్రజాసేవను కోరుకునే ఓటర్లు ఆక్షేపిస్తున్నారు ఏది ఏమైనా తమిళనాడు ల ఎన్నికల్లో విజయ్ ప్రభంజనం ఉంటుందని చెప్పవచ్చు ఎన్ని విమర్శలు చేసినా ధైర్యంగా ముందుకు సాగిపోతున్నాడు.

# మూతపడ్డ చిరు హోటల్స్ - బ్రతుకు భారం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇరాన్ అమెరికా యుద్ధ ప్రభావం వల్ల గ్యాస్ సరఫరా లో అంతరాయం ఏర్పడడం గ్యాస్ పై ఆంక్షలు విధించడం వల్ల ముఖ్యంగా ఈ ప్రభావం చిరు వ్యాపారాలు హోటల్స్ నిర్వహించి వారిపై ఈ ప్రభావం పడింది. వీటిపై ఆధారపడే కొన్ని కుటుంబాలు హోటల్ మూసివేయడం వల్ల వీధి పాలవుతున్నారు. వారిపై ఆధారపడి జీవించే కార్మికులు ఉపాధిని కోల్పోతున్నారు. గ్యాస్ నిలువలు ఉన్నప్పటికీ భవిష్యత్తులో దృష్టి పెట్టుకొని గ్యాస్ ను పొదుపుగా సరఫరా చేస్తున్నారు. దీని స్థానే వివాహాది శుభకార్యాలలో పెద్ద పెద్ద హోటల్స్ లలో హాస్టల్లో గ్యాస్ వాడకాలను తగ్గించి వేయటం దాని స్థానే వంట చెరుకును వాడటం జరుగుతుంది. దీని మూలంగా కళాశాల అనుబంధంగా ఉన్న హాస్టల్ కు సెలవులు ఇవ్వడం కొన్ని చోట్ల జరుగుతుంది. కొన్ని కళాశాలలో గతంలో స్ట్రిక్ట్ గా టూల్స్ పాటించి వారు సైతం సెలవల్లో వెసులుబాటును ఇస్తున్నారు. గ్యాస్ ప్రభావం సమస్య ఎప్పుడు సమసిపోతుందో దాని ద్వారా దీనిపై ఆధారపడి చిరు వ్యాపారుల హోటల్స్ బాధలు ఎప్పుడు తీరుతాయో కాలమే సమాధానం చెబుతుందని వేచి చూడాల్సిన పరిస్థితి. కొన్నిచోట్ల గ్యాస్ రేట్లు పెంచి విక్రయిస్తున్నట్లు స్థానికుల నుంచి విమర్శలు వెళ్లి వెతుతున్నాయి. గ్యాస్ యొక్క అవసరాన్ని గుర్తించి ఇదే అదనంగా కొందరు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై గ్యాస్ యాజమాన్యం వారు నిగా పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

## యూనిక్ ఐడి కోసం రిటైర్డ్ ఎయిడెడ్ ఉద్యోగుల ఆందోళన





వరంగల్ ప్రతినిధి : మార్చి 22 నేటి శుభోదయ:మార్చి 2024 నుండి రిటైర్డ్ అయిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు యూనిక్ ఐడి కేటాయించడంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యశీ వహిస్తున్నారని విశ్రాంత ఎయిడెడ్ ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ జిల్లాలో 2024 మార్చి నుండి ఇప్పటివరకు సుమారు ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలను కలుపుకొని 45 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులు పదవీ విరమణ పొందారు. వీరీ యొక్క వివరాలన్నీటిని మండల విద్యాశాఖ అధికారి నుండి జిల్లా విద్యాశాఖాధికారి మెయిల్ ద్వారా డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కి పంపడం జరిగింది. డీఎస్సీకి పోయిన ఉన్నత పాఠశాల లో



పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు యూనిక్ ఐడి కేటాయించి, ప్రాథమిక పాఠశాలలో విశ్రాంతి పొందిన పదిమంది ఎయిడెడ్ విశ్రాంత ఉపాధ్యాయులకు యూనిక్ ఐడి కేటాయించ కపోవడం వల్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై రాష్ట్ర నాయకులను సంప్రదించంగా ఆర్థిక శాఖ ఐ ఫ్ ఎం ఐ ఎస్ పోర్టల్ క్లోజ్ చేసినారని, ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చిన తరువాత నే డైరెక్టర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు యూనిక్ ఐడి కేటాయించడం జరుగుతుందని తెలిపారు.పి ఆర్ సి బిల్లులు, సరెండర్ లీవ్స్, డిఏ బిల్లులు,డి ఈ ఓ ఆఫీస్ లో సబ్మిట్ చేయడానికి యూనిక్ ఐడి తప్పనిసరి కావడంతో విశ్రాంతి ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఈ విషయంలో కలుగజేసుకొని ప్రాథమిక పాఠశాలలో పదవీ విరమణ పొందిన ఎయిడెడ్ ఉపాధ్యాయులకు యూనిక్ ఐడి కేటాయింపులో ఉన్నతాధికారులతో మాట్లాడి తమ సమస్యలను పరిష్కరించాలని విశ్రాంత ఎయిడెడ్ ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారిని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సమావేశంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులకు రిటైర్డ్ ఎయిడెడ్ ఉద్యోగులు వినతి పత్రాన్ని అందజేశారు. వినతి పత్రం అందజేసిన కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు డాక్టర్ అల్లం వేణుమాధవ్, జె.స్వామి, వై. రవికుమార్, డి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## దేశాయిపేట ప్రాంత సమస్యలను పరిష్కరించాలి

### డిసిసి అధ్యక్షుని కలిసిన ప్రాంత నాయకులు



రంగల్ ప్రతినిధి : మార్చి 22 నేటి శుభోదయ :నగరంలోని 13వ డివిజన్ ప్రాంత సమస్యలను పరిష్కరించాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ ని దేశాయ్‌పేట్ ప్రాంతానికి చెందిన పెద్దలు మర్యాదపూర్వకంగా కలిసి వారి నివాసంలో పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అయూబ్ ని సన్మానిస్తూ,ప్రాంతానికి సంబంధించిన పలు సమస్యలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ భేటీలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు. అనంతరం అయూబ్ మాట్లాడుతూ..ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సిసి రోడ్లకు భూమి పూజ చేసిన సూరయ్య పల్లి సర్పంచ్ నాగరాజు



మంథని , మార్చి -22, నేటిశుభోదయ : మంథని మండలం సూర్యయ్య పల్లి గ్రామంలో రైతువేదిక నుండి తేనుగగూడెం వరకు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి పోచమ్మ దేవాలయం వరకు 15 లక్షల రూపాయలతో ఈజీఎస్ ఫండ్ కింద మంజూరు ఐనా పనులకు భూమి పూజ చేసిన సర్పంచ్ ఆర్ల నాగరాజు, పాలకవర్గం సభ్యులు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు ఆర్ల నాగరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ అరెల్లి కిరణ్ మాట్లాడుతూ మా గ్రామానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లకు గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు సంబంధించి ఇంకొక రెండు రోడ్లు ఇబ్బందికరంగా ఉన్నాయని వాటిని పూర్తిచేయాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని మరి కొద్ది రోజులలో ఆ రోడ్లను పూర్తిస్థాయిలో సాంక్షన్ చేపించి వేపించడం జరుగుతుందని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరెల్లి సుచిత-వరుణ్ వార్డు సభ్యులు భీముని చిన్న స్వామి, సుంకరి శ్రావణ్ ఆర్ల క్రాంతి ఆకుల సందీప్ రేపాక దుర్గమ్మ శ్రీనివాస్ జెంజర్ల అమరేందర్ రావుల బానమ్మ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు జంజర్ల మల్లేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంజర్ల రాజు కోరబోయిన కిట్టు జంజర్ల పెద్దగట్టయ్య కొండ్ర రాజయ్య తాటి సమ్మయ్య చింత నిప్పుల రవి రేపాక శంకర్ రేపాక మల్లయ్య తాటికట్టి రమ్మక్క యూత్ కాంగ్రెస్ నాయకులు ఎరుకల సురేష్, రావుల నాగేష్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి బండ్, మ్యూజికల్ గార్డెన్ అభివృద్ధి పనుల పరిశీలన

### - కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

### భద్రకాళి బండ్, మ్యూజికల్ గార్డెన్ పనుల్లో వేగం పెంచాలి: ఇనగాల



వరంగల్ ప్రతినిధి మార్చి 22 నేటి శుభోదయ :వరంగల్ నగరాన్ని పర్యాటక రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తెలిపారు. ఆదివారం సిపివో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు మరియు సంబందిత అధికారులతో కలిసి సందర్శించారు. ఇందులో భాగంగా నేడు హంటర్ రోడ్ లోని చారిత్రక వరంగల్ నగరానికి తలమానికంగా నిలుస్తున్న భద్రకాళి బండ్ (బయోడైవర్సిటీ పార్క్) మరియు కాకతీయ మ్యూజికల్ గార్డెన్ లలో జరుగుతున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పర్యాటకుల సౌకర్యార్థం భద్రకాళి బండ్ హంటర్ రోడ్ వైపు చేపడుతున్న రెండో దశ అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రకాళి అమ్మవారి ఆలయం చుట్టూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మాడ వీధుల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. భద్రకాళి చెరువులో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు, మధ్యలో 9 నవగ్రహ దీవులను సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. పర్యాటకులను ఆకర్షించేందుకు తెలంగాణలోనే తొలిసారిగా భద్రకాళి సరస్సుపై సుమారు రూ. 60 కోట్ల అంచనా వ్యయంతో కేబుల్ కార్ మరియు గ్లాస్ బ్రిడ్జ్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని, దీనివల్ల వరంగల్ పర్యాటక రంగం అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ఆయన పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్, ల్యాండ్‌స్కేపింగ్, విద్యుత్ దీపాల ఏర్పాటుతో పాటు పర్యాటకుల కోసం ఫుడ్ స్టాల్స్ మరియు బోటింగ్ సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. భద్రకాళి సరస్సు చుట్టూ జరుగుతున్న మాడ వీధుల నిర్మాణం, ఘాట్ల అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి ఆలయ ఆధ్యాత్మికత దెబ్బతినకుండా పనులు జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కాకతీయ మ్యూజికల్ గార్డెన్ దశాబ్దాలుగా నిరాదరణకు గురైన కాకతీయ మ్యూజికల్ గార్డెన్ కు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సుమారు రూ. 3.5 కోట్ల వ్యయంతో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని, ఇందులో భాగంగా కొత్తగా మ్యూజికల్ ఫౌంటెన్ ఏర్పాటు, ఆకర్షణీయమైన బటర్ ఫ్లై పార్క్ నిర్మాణం, పిల్లల కోసం అత్యాధునిక ఆట పరికరాలతో కూడిన చిల్డ్రన్ ప్లే ఏరియా, ల్యాండ్‌స్కేపింగ్, విద్యుత్ దీపాల ఏర్పాటు, గార్డెన్ లోపల కొత్తగా లోటస్ పాండ్ (తామర కొలను) మరియు ఔషధ మొక్కల పెంపకం పనులను పరిశీలించారు.

## అనంతగిరిపల్లి 10వ వార్డులో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ లబ్దిదారురాలి ఆనందం





నేటి శుభోదయ వికారాబాద్ 22మార్చి :వికారాబాద్ పట్టణంలోని అనంతగిరిపల్లి 10వ వార్డులో బోయ నాగరాణి యాదయ్యకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శుభారంభం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజునాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి నందు, నాగరాజు, నంది అంజయ్య, సాయి, వార్డు ఆఫీసర్ సాయి మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారురాలు నాగరాణి మాట్లాడుతూ, తనకు ఇల్లు మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ సహాయం తన కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి, వికారాబాద్ శాసనసభ్యుడు మరియు శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, అలాగే వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ మరియు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని నింపుతూ, ప్రభుత్వ పథకాలు నిజంగా అర్హులైన వారికి చేరుతున్నాయని మరోసారి స్పష్టం చేసింది.

# మాది పీపుల్స్ బడ్జెట్

### ప్రజల చుట్టూ తిరిగే ప్రజా బడ్జెట్ : భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం, నేటి శుభోదయ ::: మాది పీపుల్స్ బడ్జెట్, సంఖ్యల చుట్టూ తిరిగే అంకెలు కాదు ప్రజల చుట్టూ తిరిగే సంఖ్యలు వారి జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు ఉపయోగపడే సంఖ్యలు ఇవి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలో గల కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పుట్టడం మా అదృష్టం, ఈ రాష్ట్రంలో జీవించడం మా భాగ్యం అన్న భరోసాను ప్రభుత్వం కల్పిస్తుంది. బిడ్డ పుట్టినప్పటినుంచి చనిపోయే పండు ముదుసలి వరకు ప్రతి ఒక్కరికి ఏదో రకంగా ఒక ప్రభుత్వ పథకం దేశంలో ఎక్కడా లేని రీతిలో ఈ రాష్ట్రంలో అందుతుంది అన్నారు. కులం, మతం, ప్రాంతం భేదం లేకుండా రాష్ట్రంలో అందరికీ 5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం. సిపెక్ సర్వే ఆధారంగా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు దేశంలో ఎక్కడా లేనివిధంగా బీమా పథకం అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు.మన పిల్లలే రేపటి సంపద, వారి భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తుగా భావించి వారంలో ఆరు రోజులు పౌష్టిక ఆహారం అందుబాటులోకి తీసుకువచ్చా. ఆరు రోజుల్లో మూడు రోజుల పాటు రాగిజావ మూడు రోజులపాటు మన బిడ్డలకు పాలు అందిస్తామన్నారు. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలంటే దేహదారుఢ్యం కావాలి అందుకు పౌష్టిక ఆహారం అవసరమని ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎదిగే పిల్లలకు బలమైన ఆహారం ఇస్తే మెదడు చురుకుగా పని చేస్తుందని తెలిపారు.యుక్త వయసులో తమ కెరీర్ కు సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకునేందుకు ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం. మన పిల్లల పట్ల మానవీయ కోణంతోపాటు మన మానవ వనరులను సాన పట్టి వజ్రాలుగా మార్చేందుకు ఈ పథకాలు తీసుకొచ్చామన్నారు.విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఇంగ్లీష్ మీడియాని ప్రోత్సహిస్తున్నాం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మించడం, డైట్ చార్జీలు పెంచడం, ప్రతి నియోజకవర్గానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్, అల్పాహారం భోజనం డ్రెస్ పుస్తకాలు అన్ని ఉచితంగా అందిస్తూ వారు చదువుకున్నంత కాలం ఉచితంగా చదివించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.వారం వారం ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం, ఈ సంవత్సరం కూడా నియోజకవర్గానికి 1000 చొప్పున మంజూరు చేస్తున్నాం. రాష్ట్రంలో ఇల్లు లేని పేదవాడు ఉండొద్దనేదే మా ప్రభుత్వ లక్ష్యం. ఎంత త్వరగా ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే అంత త్వరగా బిల్లులు చెల్లిస్తాం. పని లేని వారికి పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున ముందుకు తీసుకువెళ్తాం రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా ఇందులో 1.06 కోట్ల కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తూ ఈ ప్రభుత్వం మమ్ములను జాగ్రత్తగా చూసుకుంటున్న భరోసా కల్పించాంఈ ప్రభుత్వం ఉద్యోగులను బాగా చూసుకుంటుంది.ఉద్యోగస్తుల కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స కార్డులు. రాష్ట్రంలో



మొట్టమొదటిసారి ఈ తరహా పథకం తీసుకొచ్చాం.ప్రభుత్వ ఉద్యోగికి ప్రమాదం జరిగితే 1.02 కోట్ల రూపాయల ప్రమాద బీమా . 60 సంవత్సరాల వరకు పది లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాం. రాష్ట్రంలో అనేక రంగాలకు రాయితీలు కల్పిస్తున్నాం వ్యవసాయ రంగాన్ని తీసుకుంటే 68,89,955 పట్టాదారులకు 3446.94 కోట్లు రైతు భరోసా కింద విడుదల చేసాం. 45 రోజుల్లో మూడు విడతల్లో రైతుల అందరి అకౌంట్లో రైతు భరోసా జమ చేస్తాం . ప్రపంచీకరణకు అనుగుణంగా మన బిడ్డలకు నైపుణ్యం నేర్పేందుకు స్కిల్ యూనివర్సిటీని స్థాపించాం, ప్రతి నియోజకవర్గంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను నెలకొల్పుతున్నాం. ఇంటర్ తర్వాత అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో చదువుకునే విద్యార్థులకు 2000 రూపాయల స్కాలర్షిప్ అందించబోతున్నాం విదేశాల్లో మన బిడ్డలకు ఉపాధి కోసం సీఎం ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్. మన మానవ వనరులకు విదేశాల్లో అత్యధిక డిమాండ్ ఉంది. మన యువతకు ఆయా దేశాల భాష నేర్పడమే కాదు, అక్కడి రాయబార సంస్థలతో మాట్లాడి పాస్పోర్ట్ వీసా వంటివి టామ్ కామ్ ద్వారా సమన్వయం చేస్తున్నాం.హాస్టల్లో వైద్యానికి కొరత లేదు 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సహాయం అందుతుంది.ఈ సంవత్సరం కొత్తగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో 14 వేల బెడ్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటివరకు 30 వేల మల్టీ స్పెషాలిటీ వసతి కలిగిన బెడ్స్ ఉన్నాయి. మొత్తంగా 44,029 మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ బెడ్స్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చాయి. 12,720 బెడ్స్ సెకండరీ స్థాయి హాస్పటల్లో అందుబాటులో ఉన్నాయి. టిమ్స్, నిమ్స్, తో పాటు ఉస్మానియా కొత్త బిల్డింగ్, సనత్ నగర్, ఎల్బీనగర్ వంటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ కొరితన అందుబాటులోకి తీసుకువచ్చి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక వైద్య సదుపాయాలు ఉచితంగా రాష్ట్ర ప్రజలకు అందించనున్నాం.గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల అభివృద్ధికి హ్యాఎ మోడల్ ద్వారా 13,500 కోట్లు. జిడిపిలో దేశంలోనే రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచేందుకు క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని తీసుకువచ్చాం. క్యూర్ ద్వారా అవుటర్ రింగ్ రోడ్డు లోపల సర్వీస్ సెంటర్ అభివృద్ధి చేస్తున్నాం, ప్యూర్ లో ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్ వరకు ఫార్మా, అగ్రి, హౌసింగ్, హెల్త్ పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం, రేర్ లో గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే ధాన్యం, పప్పులకు విలువను పెంచే పరిశ్రమలను ఏర్పాటు చేస్తాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఓ ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నాం.యూపీఏ ప్రభుత్వం హయాంలో గిరిజనులకు సాగు భూములపై హక్కులు కల్పించాం. రాష్ట్రంలో వారి భూములు సాగులోకి తెచ్చేందుకు గిరిజనుల భూములు సాగులోకి తీసుకువచ్చేందుకు 100 శాతం సబ్సిడీతో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకువచ్చాం. 6.70 లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురాబోతున్నాం. గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపుతాం. సన్నధాన్యం సాగుచేసిన రైతులకు బోనస్ రూపంలో రెండు సీజన్లో ఒక్కో ఎకరాకు 25 వేలు జమ అయ్యాయి.వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్ కోసం 14 వేల కోట్లు రైతుల పక్షాన ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లిస్తుంది. రాష్ట్రంలో 29 లక్షల పంపుసెట్ల ద్వారా రైతులు ఉచితంగా విద్యుత్ సౌకర్యం పొందుతున్నారు. మన యూనివర్సిటీలను ప్రపంచ స్థాయికి తీసుకు వెళ్లేందుకు, హార్వర్డ్ , స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలకు టీటుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తుంది. ఉస్మానియా యూనివర్సిటీకి 1000 కోట్లు, చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి 400 కోట్లు కేటాయించాం. గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించి అభివృద్ధికి 1000 కోట్లు ఖర్చు చేస్తామంటే హాస్యాస్పదంగా భావించారు కానీ నేడు బడ్జెట్లో కేటాయించి చూపం. చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి గత బడ్జెట్లో 500 కోట్లు కేటాయిస్తే 100 కోట్లు మాత్రమే వారు ఖర్చు చేశారు మిగిలిన 400 కోట్లు ఈ సంవత్సరం వారికే కేటాయించాం. మిగిలిన అన్ని యూనివర్సిటీలకు అదే స్థాయిలో నిధులు ఖర్చు చేయబోతున్నాం. యువతకు ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకానికి 6000 కోట్లు కేటాయించాము. చరిత్రలో మొదటిసారి గోదావరి పుష్కరాలకు 440 కోట్లు కేటాయించాం. క్యాబినెట్ సబ్ కమిటీ వేసి పనులు ప్రారంభించాం. బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తున్నాం. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు సీఎం కప్పు. పేదలకు ఉచితంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రాష్ట్రంలోని మహిళలు ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యంవారి తరపున ప్రభుత్వం ఆర్టీసీకి విద్యుత్ సంస్థలకు ప్రతినెల బిల్లులు చెల్లిస్తుంది , కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా పేదలకు ఆర్థికంగా సహాయపడుతున్నాం. సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించాం. ప్రాధాన్యత క్రమంలో వాటిని పూర్తి చేస్తాం. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో బోనమెత్తిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



మంథని, మార్చి -22 నేటి శుభోదయ : మంథని డివిజన్ కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన లో భాగంగా ఆదివారం పోచమ్మ బోనాల కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా నెత్తిన బోనమెత్తుకుని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెంపొందుతుందని, అమ్మవారి ఆశీస్సులతో మంథని ప్రాంత ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

## పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో

### : కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి : మార్చి 22 నేటి శుభోదయ :వరంగల్ నగరాభివృద్ధిలో ఓ-సిటీని ఒక మోడల్ కాలనీగా మార్చే బాధ్యత నాదే అని కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఆదివారం వరంగల్ ఓ-సిటీలో భారీ పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. ఓ-సిటీ ప్రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు వరంగల్ కుడా ఛైర్మన్, హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని స్వయంగా రోడ్లను శుభ్రం చేశారు అనంతరం కుడా ఛైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి గ్రామం, ప్రతి డివిజన్ అభివృద్ధి పథంలో నడవాలన్నదే ఈ 99 రోజుల ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఓ-సిటీ అసోసియేషన్ సభ్యులు చూపిస్తున్న చొరవ అభినందనీయమని, కాలనీల అభివృద్ధికి కుడా తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పారిశుధ్య కార్మికులతో కలిసి ఆయన కాలనీ వీధుల్లో తిరుగుతూ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ భారత్ కేవలం ఫోటోల కోసం కాదని, పారిశుధ్య కార్మికులతో కలిసి పనిచేస్తూ వారికి గౌరవం కల్పించడం అని, కాలనీవాసులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమేనని పేర్కొన్నారు.ఓ-సిటీ ప్రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరిక మేరకు వెంటనే స్పందించి వచ్చి పాల్గొనందుకు అసోసియేషన్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓ-సిటీ ప్రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, కాలనీ కమిటీ సభ్యులు మరియు స్థానిక కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా కిలారు అనిల్



ఖమ్మం, నేటి శుభోదయ :::తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. రఘునాథపాలెం మండలం వి. వెంకటయపాలెం గ్రామానికి చెందిన కిలారు అనిల్ ను ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా నియమించారు.కాంగ్రెస్ పార్టీలో పది సంవత్సరాల పాటు ప్రతి పక్షంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఎన్నో పోరాటాల చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పెట్టుకునే ఎన్నో పోరాటాల చేశారు అనిల్. ఆయన చేస్తున్న విశేష కృషిని గుర్తించి టీపిసిసి అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విధంగా తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు బట్టి విక్రమార్క కు అనిల్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. కిలారు అనిల్ మల్లు భట్టి విక్రమార్క సహాయక అనుచరుడు. మంచి ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తిగా , ఖమ్మం జిల్లా లోనే మంచి పేరు ప్రసిద్ధి గాంచిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదివారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నందు విచ్చేసిన సందర్భంలో ఖమ్మం జిల్లా జనరల్ సెక్రెటరీ కిలారు అనిల్ పుష్పగుచ్ఛమిచ్చి అభినందనలు తెలియజేశారు.




## ప్రజాకవి లెనిన్ శ్రీనివాస్ కు స్వర్ణనంది ఉగాది పురస్కారం




ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం లో రామగిరి పంక్షన్ హాల్ నందు మొగిలి, నాగసాయి ఏంటర్ టైన్ మెంట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది స్వర్ణనంది అవార్డుల ప్రధానోత్సవం లో వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజాకవి లెనిన్ శ్రీనివాస్ సాహిత్య రంగంలో చేస్తున్న విశిష్ట సేవలకు గాను గుర్తింపుగా మొగిలి గుణకర్, నాగసాయి లు సాహిత్య, వ్యాపార, కళారంగ, సినిమా ప్రముఖుల చేతుల మీదుగా సత్కరించిన వారిలో మంత్రి ప్రగధ శ్రీనివాస రావు, నామవరపు కాంతే శ్వర్ రావు, కర్తనందం, కర్ణాటి శంకార్ రావు, పొనుగోటి ప్రసాద రావు, తులసి దాసు లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మొగిలి మాట్లాడుతూ సాహిత్యం ఖమ్మం కేంద్రం గా అనేక మంది వర్ధమాన కవులను ప్రోత్సాహిస్తూ మంచి పుస్తకాలు ప్రచురిస్తూ ఎంతో మంది ప్రముఖులను ఆహ్వానించడం ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎన్నో సత్కారాలు పురస్కారాలు ప్రశంసలు పొందిన లెనిన్ శ్రీనివాస్ ను సత్కరించుకోవడం ఆనందం గా ఉందన్నారు.



## ఆత్మాత్మక సేవారంగం లో తులసి దాసు కు స్వర్ణనంది పురస్కారం




ఖమ్మం , నేటి శుభోదయ ::: ఖమ్మం లోని బైపాసు రోడ్డు రామగిరి పంక్షన్ హాల్ నందు ఖమ్మం నగరానికి చెందిన ఆధ్యాత్మిక వాది, కవి తులసిదాస్ ను స్వర్ణనంది పురస్కారం తో మొగిలి, నాగసాయి ఏంటర్ టైన్మెంట్ సంస్థ ప్రముఖుల చేతులతో ఘనంగా సత్కరిస్తూ వారు సాహిత్యం తోపాటు అనేక గ్రశీదాలను ఉచితంగా పంచడం, సమాజాన్ని సన్మార్గంలో నడిపించే అనేక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం ఆయన ప్రత్యేకత గా కొనియాడారు. పాలకుర్తి కృష్ణ, మొగిలి గుణకర్, లెనిన్ శ్రీనివాస్, కర్నాటి శంకర్ రావు, పొనుగోటి ప్రసాదరావు, ఇంకా మరికొంత మంది ప్రముఖుల చే సత్కరించారు. ఈ సందర్భంగా సాహితీ వేత్తలు, ఆధ్యాత్మిక వేత్తలు ఆయనకు అభినందనలు తెలిపారు.



## మూసి సుందరీకరణపై ఆందోళన మూడవ రోజు

### మా ఇల్లు కూల్చోద్దని ప్రభుత్వానికి పోస్ట్ కార్డు పంపిస్తున్న చిన్నారులు.

### సీఎం మనసు మార్చుకో మా ఇండ్ల స్థలాలు వదులుకో.



రాజేంద్రనగర్, మార్చి22 (నేటి శుభోదయ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాత్మా గాంధీ విగ్రహం కోసం మా ఇల్లు కూల్చొద్దు అంటూ చిన్నారులు పోస్ట్ కార్డ్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా ఇల్లు కూల్చొద్దు అంటూ చిన్నారులు ప్రదర్శించిన తీరు స్థానికులకు కంటతడి పెట్టిస్తుందన్నారు.ఇదే క్రమంలో మూసి సుందరీకరణపై ఆందోళన మూడవ రోజుకు చేరింది.మధు పార్క్ అపార్ట్మెంట్ వాసుల రిలే నిరాహార దీక్ష కొనసాగుతుంది.ఈ నిరాహార దీక్షకు మద్దతుగా మూసి జనందోళన కమిటీ సభ్యులు, శ్రీరామ్ నగర్,గంధం గూడ,హైదర్శకోట్ కాలనీ వాసులు పాల్గొన్నారు.నగరంలోని మూసి సుందరీకరణ ప్రాజెక్ట్ నేపథ్యంలో తమ ఇండ్లను ప్రభుత్వం కూల్చివేయనున్నదన్న ఆందోళనతో మధు పార్క్ అపార్ట్మెంట్ వాసులు మూడు రోజులుగా రిలే నిరాహార దీక్షకు దిగారు.తమ నివాసాలను కూల్చకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పెద్దలతో పాటు చిన్నారులు కూడా పాల్గొని ప్లకార్డులు ప్రదర్శిస్తూ తమ అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు.ప్రజల జీవన హక్కులను పరిరక్షిస్తూ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వాన్ని కోరారు.మూడు రోజులగా ఈ నిరాహార దీక్ష కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో ప్రభుత్వ ఉద్యోగి మృతి



చేవేళ్ల మార్చి 22(నేటి శుభోదయం): అమ్డాపూర్ గ్రామానికి చెందిన వల్లబొడ్డు విజయ్ కుమార్ (54) రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం ఉదయం సుమారు 11:00 గంటలకు కొత్త బట్టలు కొనుగోలు కోసం హోండా షైన్ (టీఎస్07 ఈహెచ్ 8309) పై నార్సింగి వెళ్లిన విజయ్ కుమార్, మధ్యాహ్నం సుమారు 2:40 గంటలకు ఇంటికి తిరిగి వస్తుండగా అజీజ్ నగర్‌లోని వీఆర్‌కే కాలేజీ గేట్ వద్ద బైక్‌పై నియంత్రణ కోల్పోయి గేట్‌ను ఢీకొని పడిపోయాడు. ఈ ఘటనలో తలకు తీవ్ర గాయం కావడంతో సంఘటనా స్థలంలోనే ఆయన మృతి చెందినట్లు సమాచారం. మృతుడి భార్య వల్లబొడ్డు కర్పూర ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సిఆర్డిఏ అధికారుల బదిలీలతో

**- అమరావతి పనులపై ప్రభావం - 20 నెలల కాలంలో ముగ్గురు మార్పు**

**- నాలుగో కమిషనర్ విజయరామరాజు**

అమరావతి, నేటి శుభోదయ ::: అమరావతి రాజధాని నిర్మాణం కీలకదశలో ఉన్న సమయంలో సిఆర్డిఏ కమిషనర్ల మార్పు చర్చనీయాంశంగా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏ విభాగంలోనూ జరగనన్ని మార్పులు సీఆర్డీఏలో చేశారు. అత్యంత కీలకమైన రాజధాని విషయంలో ఇలా వరుసగా మార్చుకుంటూపోతే అభివృద్ధిపై ప్రభావం పడుతుందనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా వచ్చే అధికారి అర్థం చేసుకొని పూర్తిస్థాయిలో పనిలో దిగేందుకు కనీసం ఆరునెలలు పడుతుంది. ఈ వేసవిలో పనులు మరింత వేగంగా జరగాల్సి ఉంది. సీఆర్డీఏకు కొత్తగా వచ్చిన విజయరామరాజు నాలుగో కమిషనర్ కావడం విశేషం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి వివేక్ యాదవ్ కమిషనర్గా ఉన్నారు. ఆయనస్థానంలో కాటంనేని భాస్కర్ న్ను నియమించారు. నిబంధనలు ఖచ్చితంగా అమలు చేసే అధికారిగా ఆయనకు పేరుంది. అయితే అతి తక్కువ సమయంలోనే అతన్ని బదిలీచేసి కన్నబాబును నియమించారు. ఈయన కూడా అంతోఇంతో రైతులను కలుపుకుపోతూ చిన్న చిన్న సమస్యలు పరిష్కరించుకుంటూ వెళుతున్నారు. గ్రామాల వారీగా సభలు ఏర్పాటుచేసి ప్రజలు వ్యక్తంచేసే అభిప్రాయాలు తెలుసుకోవడంతోపాటు సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. మరోవైపు రైతులు వ్యక్తం చేసే సమస్యలపై ప్రభుత్వం త్రీమెన్ కమిటీని ఏర్పాటు చేసింది. అమరావతిలో జరిగే పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు నిధులు జమచేసేందుకు వీలుగా ప్రత్యేక సాఫ్ట్వేర్ ఏర్పాటుచేసి వర్కు రియాలిటీ ఆధారంగా బిల్లులు చెల్లిస్తున్నారు. పనులపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. రైతు జెఏసితో చర్చలు జరుపుతున్నారు. ప్రతివారం సమావేశాలు ఏర్పాటుచేసి వారి అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. ఎకనామిక్ ప్రాజెక్టులనూ వేగవంతం చేశారు. త్రీమెన్ కమిటీ ఇచ్చే సూచనలను అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉన్నపళంగా కన్నబాబును మార్చి స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్గా ఉన్న విజయరామరాజును తీసుకువచ్చారు. రైతు జెఏసి నాయకులు కూడా త్రీమెన్ కమిటీలో సమస్యలు పరిష్కారం కావడం లేదనే ఉద్దేశంతోనే వున్నారు. కొత్త కమిషనర్ ఈ పనులను అర్థం చేసుకుని, కార్యాచరణ ఎప్పుడు ప్రారంభిస్తారన్నది చర్చనీయాంశంగా మారింది. ఇటీవల పెద్ద ప్లాట్లను విభజించాలనే అంశం ముందుకు వచ్చింది. ఇలా విభజిస్తే అమరావతి రాజధాని మాస్టర్ ప్లాను అమలు కష్టమవుతుందని అధికారులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కమిషనర్ మార్పునకు ఇది కూడా ఒక కారణమని తెలిసింది. ఇటీవల మంత్రి నారాయణ కూడా ఓ సమావేశంలో కన్నబాబుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వీటితో పాటు కాంట్రాక్టర్లు కూడా కమిషనర్ను మార్చాలని పై స్థాయిలో పట్టుబట్టినట్లు తెలిసింది. అలాగే ప్రస్తుతం సి ఆర్ డి ఏ పరిధిని తగ్గించేశారు. పనులన్నీ ఏజిఐసిఎల్ కు బదలాయించారు. కొత్తగా వచ్చే ప్రాజెక్టులన్నీ అదే చేపడుతుంది. సి ఆర్ డి ఏ బిల్లులు చెల్లింపులకే పరిమితం అవుతుంది.

## మధ్యాహ్నం భోజనం కార్మికులకు స్కూల్ స్లిప్పర్స్ లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి ఏఐటియుసి డిమాండ్



నేటి శుభోదయ, చిత్తూరు జిల్లా నగిరి: ఏఐటీయూసీ పుత్తూరు డివిజన్ సమితి ఏఐటీయూసీ పుత్తూరు డివిజన్ అధ్యక్షులు కే గోపి అధ్యక్షతన డివిజన్ పరిధిలో ఉన్న మధ్యాహ్నం భోజనం కార్మికులు స్కూలు పనిచేస్తున్న స్లీపర్స్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఏఐటియుసి డివిజన్ కార్యదర్శి ఎస్ చంద్రబాబు ,సిపిఐ పార్టీ పుత్తూరుమండల కార్యదర్శి డి మహేష్ మాట్లాడుతూ స్కూల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు స్లీపర్సకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రాజకీయ వేధింపులు మానుకోవాలని తెలిపారు వంటగ్యాసులు ఉచితంగా ఇవ్వాలని విద్యార్థులకు మేనేజ్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు మధ్యాహ్నం భోజనం కార్మికులకు 3000 రూపాయల మాత్రమే ఇస్తున్నారని అది చాలడం లేదని కార్మికుల దగ్గర వ్యక్తి చాకిరీ చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మధ్యాహ్నం భోజనం కార్మికులకు యూనిఫామ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు స్కూల్ స్లీపర్స్ లకు గుర్తింపు కార్డులు ,యూనిఫాంలో ఇవ్వాలని తెలిపారు డివిజన్ పరిధిలో కొన్ని పాఠశాలలో ఇప్పటికే గ్యాస్ సర్వర్ లేకపోవడం కట్టెల పొయ్యిలతో వంట చేపడుతున్నారని ఆయన చెందారు ఉన్నత అధికారులు స్పందించి మధ్యాహ్నం భోజనం కార్మికులు స్కూల్ స్లిప్పర్స్ పరిష్కరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రమణ కృష్ణారెడ్డి కైలాసం మధ్యాహ్న భోజనం నాయకులు పద్మ ,కస్తూరి, సుశీల, లతా ,స్కూల్ స్లిప్పర్స్ గీత ,వాణి ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

## మైలార్‌దేవ్‌పల్లిలో అక్రమ హుక్కా సెంటర్‌పై పోలీసుల దాడి

**10 మంది అదుపులోకి**



రాజేంద్రనగర్,మార్చి22(నేటి శుభోదయ):రాజేంద్రనగర్ జోన్ మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వటేపల్లిలో నివాస ప్రాంతాల మధ్య అక్రమంగా నిర్వహిస్తున్న హుక్కా సెంటర్‌పై పోలీసులు మెరుపు దాడి చేశారు.అందులో పది మందిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## తాలూకా స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు ఘనంగా

**పోటీలను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్**



చిన్నంబావి మండలం నేటి శుభోదయ:వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రైతు సంబరాల పేరుతో తాలూకా స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు ఆదివారం చిన్నంబావి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం శ్రీశ్రీశ్రీ తిరుమలనాథ స్వామి వారి ఆశీస్సులతో ప్రారంభమైంది. పెద్దదగడ గ్రామానికి చెందిన దాతల సహకారంతో ఈ పోటీలు నిర్వహించగా, మేకల సహదేవుడు రూ.40,000, పోచమోని పెద్ద వెంకటస్వామి రూ.15,000, చెన్నమోని గంగయ్య యాదవ్ రూ.10,000, కన్నమోని శంకరయ్య యాదవ్ రూ.5,000 నగదు ఈ దాతల సహకారంతో ఆటల పోటీలు నిర్వహిస్తూ బహుమతులను అందించారు. అలాగే మరణించిన వారి జ్ఞాపకార్థం కూడా బహుమతులు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ



సర్పంచ్ ఉడతల భాస్కర్ , గ్రామ పెద్దలు పూజలు నిర్వహించి ఈ ఎద్దుల బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని తెలిపారు. పోటీలను చూడటానికి భారీగా ప్రజలు హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో పెద్దదగడ గ్రామానికి చెందిన చెన్నమోని గంగన్న మొదటి బహుమతి రూ.20,000ను కైవసం చేసుకున్నారు. కొప్పునూర్ గ్రామానికి చెందిన నంది మధుసూదన్ రెడ్డి ద్వితీయ బహుమతి రూ.15,000ను గెలుచుకోగా, మూడవ స్థానంలో నిలిచి రూ.10,000ను కూడా సాధించారు. జటప్రోలు గ్రామానికి చెందిన కుమ్మరి దర్గయ్య నాలుగో బహుమతి రూ.5,000ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్, గ్రామ ఉపసర్పంచ్ మొలకలపల్లి రమేష్, మేకల సహదేవుడు, పోచమోని శ్రీహరి, చెన్నమోని గంగ, కన్నమోని శంకరయ్య, కన్నమోని శ్రీను, కరాల వెంకటేష్, గోద దర్గయ్య, బొల్లు నరసింహ, మేకల నరేష్, పోచమోని శేఖర్, గోద ఎల్లస్వామి, సి.రాజు, మల్లేష్, జింకల కృష్ణ, పెద్దతగడ గ్రామ రైతులు, రైతు కమిటీ సభ్యులు, క్రీడల కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.

# పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా

**- మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి**



నంద్యాల, నేటి శుభోదయ ::: పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా ఇస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.ఆదివారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసుల మేరకు మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు కు చెందిన కాసుల రష్వికి రూ. 355996 లు, నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం పాత ముచ్చుమర్రి కి చెందిన కర్నె. పార్వతికి రూ. 224656లు. నంద్యాల నియోజకవర్గం రైతు నగరం కు చెందిన మువ్వా అమర సింహరెడ్డికి రూ.237212లు, గోస్పాడు మండలం కానాలపల్లెకు చెందిన వై రామిరెడ్డికి రూ. 125000లు, పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం కోరటమద్దికి చెందిన డి నాగప్రతాప్ రెడ్డికి రూ. 187723 లు. నందికొట్కూరు నియోజకవర్గం, మిడ్తూరు మండలం చింతలపల్లె కు చెందిన కె ఎస్ ఉషారాణికి రూ. 176291లు. ఆళ్లగడ్డ నియోజకవర్గం, సిరివెళ్ల మండలం కోటపాడుకు చెందిన జి లీలావతికి రూ. 162000లు. పగిడ్యాల మండలం లక్ష్మా పురం కు చెందిన పి నాగమ్మ కు రూ. 132250లు, గడివేముల మండలం పెసరవాయి కి చెందినకె తులసి రామిరెడ్డికి రూ. 111000 లు, నందికొట్కూరు పట్టణం మారుతీ నగర్ కు చెందిన కె రక్షిత(మరణం) విజయ్ కుమార్ కు రూ. 86773లు, గడివేముల మండలం బిలకలగూడూరుకు చెందిన బి పెద్ద సంజీవ రెడ్డి కి రూ. 73814 లు. ఆళ్లగడ్డ నియోజకవర్గం సిరివెళ్ల మండలం, గుండంపాడు కు చెందిన వంకాయల లక్ష్మీదేవి కి రూ. 56000 లు, బనగానపల్లె నియోజకవర్గం, కోవెలకుంట్ల మండలం, బీమునిపాడుకు చెందిన గంగాల పద్మావతమ్మకు రూ. 44836 లు, పాణ్యం మండలం ఎస్. కొత్తురు కు చెందిన బుద్దగల్ల కార్తిక్ కు రూ. 37114 లు, శ్రీశైలం నియోజకవర్గం, వెలుగోడు మండలం, రేగడగూడూరుకు చెందిన పెరెడ్డి వెంకటేశ్వరమ్మకు రూ. 35000లు, శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మండలం ముష్టపల్లి కు చెందిన ఎం ప్రవీణ్ కుమార్ కు రూ.53734 లు, ఆళ్లగడ్డ మండలం సింగం దిన్నె కు చెందిన సుభాన్ (బాలిక)/దూదేకుల అయేషాకురూ. 37793 లు, డోన్ నియోజకవర్గం బేతంచెర్ల కు చెందిన ఎన్ సరస్వతికి రూ. 45270 లు, గోస్పాడు మండలం యాల్లూరు కు చెందిన జి. ఎర్రమళమ్మకు రూ 26084లు పాములపాడు మండలం వాణాలకు చెందిన సందేపోగు జోష్ణ కు రూ. 75300లు, పాములపాడు మండలం ఎర్రగూడూరు కు చెందిన చెల్లె లక్ష్మీదేవి కి రూ. 37551లు, నంద్యాలకు చెందిన బచ్చు రామ రత్నమ్మ కు రూ. 105618 లు, ఇలా మొత్తం22 మంది బాధితులకు రూ. మొత్తం - 24,27,015 లక్షల చెక్కులు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి పంపిణీ చేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి, ముఖ్యమంత్రి సహాయ నిధి నిధులు వెంటనే విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు భాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు రక్షణ, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం రైతు సంఘం కృషి

**రైతుల అన్ని పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి**

**స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలి**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ సమావేశంలో వక్తలు**




ఏలూరు, నేటి శుభోదయ ::: రైతు రక్షణ, వ్యవసాయ రంగ పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృషి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల ఆహ్వాన సంఘం సమావేశంలో వక్తలు చెప్పారు. రైతు మనుగడ కోసం ఉద్యమాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఏలూరు యుటిఎఫ్ భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభల నిర్వహణ కోసం ఆహ్వాన సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, రాష్ట్ర సీనియర్ నాయకులు వై.కేశవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని పంటల రైతులు కనీస మద్దతు ధరలు రాక, పంటలు కొనే నాథుడు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యుద్ధం నేపథ్యంలో ఆక్వా, మొక్కజొన్న, మిర్చి, మామిడి, అరటి, కోకో,కొబ్బరి, వర్జీనియా పొగాకు తదితర పంటలు కొనుగోలు సక్రమంగా జరగడం లేదన్నారు. రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ప్రభుత్వాలు మాటలు చెబుతున్నాయి తప్ప ఆచరణలో రైతులను ఆదుకునే చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ నష్టాలతో అన్నదాతల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రైతులకు ఉపయోగకరమైన చట్టాలు కాకుండా కార్పొరేట్ కంపెనీలకు లాభాలు కట్టబెట్టే చట్టాలను తీసుకు వస్తున్నారని చెప్పారు. దీనివలన రైతుల వ్యవసాయం నాశనం అవుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కార వేదికగా కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు అన్ని విధాల జయప్రదం అయ్యేందుకు రైతాంగంతోపాటు వివిధ వర్గాల, తరగతుల ప్రజలు, ఉద్యోగ,కార్మిక, వర్తక -వాణిజ్య సంస్థలు అందరూ సహకరించి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పూర్వ అధ్యక్షులు బి.బలరాం, ప్రముఖులు రావి.గోపాలకృష్ణయ్య, వ్యవసాయ శాఖ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ జి. ప్రసాదరావు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎల్.వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కారణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్.లింగరాజు, డి.ఎన్. వి.డి ప్రసాద్, కోకో రైతు సంఘం రాష్ట్ర నాయకులు పానుగంటి అచ్యుతరామయ్య, పర్వతనేని సుబ్రహ్మణ్యేశ్వర రావు, శ్రామిక మహిళా నాయకురాలు ఎం.నాగమణి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎ. శ్యామల రాణి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ, ఏవిఆర్ విజ్ఞాన్ కేంద్రం కార్యదర్శి జి. నరసింహారావు, ప్రజా సంఘాల నాయకులు పంపన రవికుమార్, ఎం.ఇస్సాకు తదితరులు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23 మహాసభలు తొలిసారిగా రైతు ఉద్యమాల కేంద్రం ఏలూరులో నిర్వహించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ మహాసభల అన్ని విధాలా తోడ్పడతామని చెప్పారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా ఉపాధ్యక్షులు సిరిబత్తుల సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, జిల్లా నాయకులు గుండపనేని సురేష్, గంటా పాపారావు వివిధ మండలానికి వచ్చిన రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం..!

**వెండి కిరిటాలు, బంగారపు ఉంగరాలు నాకొద్దు..!**

**నా జీవితంలో 'జే' టాక్స్ వసూళ్లు ఉండవు..!**

**ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి మార్చి 22; నేటిశుభోదయ:ఆర్యవైశ్యుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో ఆర్యవైశ్యుల పట్టణ, యువజన, మహిళా సంఘాల నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే జూలకంటిని వేద పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ కళ్యాణ మండపంలో జాతిపిత గాంధీజీ, అమరజీవి పొట్టి శ్రీరాముల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనతరం ఆర్యవైశ్య పట్టణాధ్యక్షులుగా గరిణే శ్రీనివాసరావు, యువజన సంఘం అధ్యక్షులుగా కొత్తూరి చందు, మహిళా సంఘం అధ్యక్షురాలిగా సొలస కళ్యాణి లతో పాటు కార్యవర్గ సభ్యులతో పదవీ బాధ్యతల ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ఆర్యవైశ్యుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అనేక విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. రాజధాని అమరావతిలో 58 అడుగుల ఎత్తు పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహం ఏర్పాటు చేసి, ప్రారంభించే సమయంలో ఆత్మ బలిదానానికి గుర్తు విగ్రహాన్ని నిర్మించామని మంత్రి లోకేష్ ప్రసంగించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజును ప్రభుత్వ అధికార దినోత్సవంగా ప్రకటించి, వైశ్యుల పట్ల చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించారని వివరించారు.

**వెండి కిరిటాలు, బంగారపు ఉంగరాలు నాకొద్దు..!**

రియల్ ఎస్టేట్ వెంచర్లు, నూతన అపార్ట్మెంట్ ప్రారంభోత్సవాలు, షాపింగ్ కాంపెక్స్ లు, నూతన వ్యాపారాల ప్రారంభోత్సవాల సమయంలో యాజమాన్యం అందించే వెండి కిరిటాలు, బంగారపు ఉంగరాలు తనకొద్దు అని, అటువంటి వాటికి నేను వ్యతిరేకమని ఎమ్మెల్యే జూలకంటి తేల్చి చెప్పారు. పిన్నెల్లి సోదర్లు వలె టాక్స్ లు, పీడించి మరి బహుమతులను తాను డిమాండ్ చేయనని, అటువంటి సాంప్రదాయానికి తాను విరుద్ధమన్నారు. బానిస సంకేళ్లు తెంపి, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజాజీవనం, వ్యాపారాలు సాగేలా పాలన సాగిస్తానని ఆనాడు ఇచ్చిన హామీకి ఎప్పుడూ కట్టుబడే ఉన్నానని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నంత కాలం జే టాక్స్ వంటి వసూళ్లు ఉండబోవని, అటువంటి ఎట్టిపరిస్థితిలో ఒప్పుకొనని కుండబద్దలు కొట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలు మేరకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిచడమే లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు. రూ. 1200 కోట్లతో జల్ జీవన్ మిషన్, రూ. 130 కోట్లతో అమృత్ స్కీం, రూ. 3 వేల 240 కోట్లతో వరికపూడిశెల నిర్మాణాలు జరుగుతాయని, అవి పూర్తి అయిన నాడు నియోజకవర్గ రూపురేఖల్లో మార్పులు స్పష్టంగా కనిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో ప్రభుత్వంతోపాటు

**ప్రయివేటు వ్యక్తుల భాగస్వామ్యం కావడం హర్షనీయం**

**-మచిలీపట్నం ఎం. పి. వల్లభనేని బాలసౌరి**



పెనమలూరు, మార్చి 22 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) అభివృద్ధిలో ప్రభుత్వంతోపాటు, ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యం కావటం హర్షణీయమని ఎంపీ బాలసౌరి అన్నారు. పెనమలూరు నియోజకవర్గం,పెనమలూరు మండలం పెనమలూరు నుంచి వణుకూరు వరకు సుమారు 5 మీటర్ల వెడల్పుతో నాబార్డ్ మరియు ప్రైవేటు వ్యక్తుల సహకారంతో 2 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించిన తారు రోడ్డుని. మరియు మద్దూరు నుంచి కాసరనేని వారిపాలెం వరకు నాబార్డ్ నిధులు కోటి 40 లక్షలతో నిర్మించిన తారు రోడ్డుని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ లు శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ పెనమలూరు నుంచి వణుకూరు వరకు నాబార్డ్ నిధులు కోటి 80 లక్షల కి, ప్రైవేటు వ్యక్తుల సహకారంతో రెండు కోట్ల 50 లక్షల లక్షల నిధులతో రోడ్డుని అభివృద్ధి చేయటంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ కృషి అభినందనీయమని అన్నారు.అభివృద్ధి జరగాల్సిన చోట నిధులు కొరత ఏర్పడినప్పుడు ప్రైవేటు రియల్ ఎస్టేట్ సంస్థ హరివిల్లు చౌదరి చతుర్భుజ దుర్గాప్రసాద్ ల భాగస్వామ్యతో అభివృద్ధి చేయటం హర్షణీయమన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా అభివృద్ధిలో ప్రవేటు వ్యక్తుల భాగస్వామి చేయడం వల్ల బాధ్యతాయుతంగా ఉంటుందన్నారు. నియోజకవర్గాన్ని, ప్రభుత్వం నిధులు ప్రైవేటు వ్యక్తుల రియల్ ఎస్టేట్ హరివ చతుర్భుజా దుర్గాప్రసాద్ సహకారంతో మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అభివృద్ధి చేయటం శుభపరిణామం అన్నారు. వారికి సన్మానం చేశారు పెనమలూరు నియోజకవర్గం అమరావతి రాజధాని దగ్గరగా, సిఆర్డిఏ పరిధిలో ఉండటం వలన రోజురోజుకీ జనాభా, సిటీ విస్తరణ పెరుగుతుంది దీనికి తగినట్టుగా మౌలిక వసతులు కల్పనకు అనేక రకాలుగా నిధులు తెచ్చుకోవడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం న్యాయాఫీడ్ అనే బ్యాంకు వారు 20 సంవత్సరాల వరకు లోన్ ఇస్తున్నారు మన మున్సిపాలిటీ టాక్స్ కట్టడంలో ముందు ఉండటంవల్ల రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి అభివృద్ధికి నిధులుని సద్వినియోగపరుచుకోవచ్చు అన్నారు.మంత్రి నారాయణ తో కలిసి నియోజవర్గ అభివృద్ధిపై త్వరలో సమీక్ష నిర్వహిస్తామన్నారు. త్వరలో చోడవరం వద్ద బ్యారేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధిలో ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేటు వ్యక్తులను భాగస్వామ్యం చేస్తూ కొత్త వరవడికి శ్రీకారం చుట్టామన్నారు. మొట్టమొదటిసారిగా నియోజకవర్గంలో ఈడుపుగల్లు నుంచి ఉప్పులూరు వరకు ఏడు మీటర్ల రోడ్డు, పెనమలూరు నుంచి వణుకూరు వరకు రోడ్డు విస్తరణలో ప్రైవేటు వ్యక్తులను భాగస్వామ్యం చేస్తూ అభివృద్ధి చేశామన్నారు. ప్రాధాన్యత క్రమంలో వణుకురులో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల కాలనీలోని రోడ్లు డ్రైనేజీలు అభివృద్ధి చేస్తామన్నారు. పెద్దపులి పాక, తాడిగడప. చోడవరం, పెనమలూరు ఈ రెండు రోడ్లుని పెద్ద రోడ్లుగా అభివృద్ధి చేయడమే నా సంకల్పం అన్నారు. అర్బన్ ప్రాంతానికి అనుగుణంగా రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కంకిపాడు ఎంపీపీ రాజ్యలక్ష్మి,సర్పంచ్ లింగాల భాస్కర్, సర్పంచ్ చెక్క జ్ఞాన విజయ రామలక్ష్మి, కూటమి ప్రతినిధులు, వెలగపూడి శంకర్ బాబు,మారుపూడి ధన కోటేశ్వరరావు, కోయ ఆనంద ప్రసాద్, తోటకూర ఉదయ భాస్కర్, సంగేపు రంగారావు,సొంటి శివరాం ప్రసాద్ , తాతపూడి గణేష్, పితా గోపీచంద్, కొమ్మినేని శ్రీనివాసరావు, ఎలుకల విజయేంద్ర, కరిమికొండ సురేష్, మేక స్వాతి , పందుల రజిని, అరవపల్లి శివప్రసాద్, మటపర్తి బుజ్జి, చిగురుపాటి శ్రీనివాసరావు, అబ్దుల్ సలాం, మొర్ల నరేంద్ర, కిలారి శ్రీనివాసరావు, కిలారి వెంకటసుబ్బారావు, సుంకర రమేష్, పిడికెడు శ్రీనివాసరావు, కొల్లి కృష్ణారావు బి రాజశేఖర్ రెడ్డి, జై చంద్రశేఖర్, పులి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ నిగూఢమైన శక్తిని వెలికి తీస్తున్న తాటిపల్లి సుధీర్

## సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న యువకుడు ఖమ్మం యూత్ ఐకాన్‌గా గుర్తింపు

ఖమ్మం/మార్చ్ 22 (నేటి శుభోదయ): విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తూ, వారి లోపల దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తున్న మోటివేషన్ ట్రైనర్ తాటిపల్లి సుధీర్ యువతకు మార్గదర్శిగా నిలుస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఆయన నిర్వహిస్తున్న మోటివేషన్ శిక్షణ కార్యక్రమాలు విశేష స్పందన పొందుతున్నాయి.

**విద్య మరియు వృత్తి ప్రస్థానం:**

పల్లిపాడు గ్రామానికి చెందిన సుధీర్ తన ప్రాథమిక విద్యను స్వగ్రామంలోనే పూర్తిచేసి, అనంతరం వైరాలోని శ్రీ క్రాంతి జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. తదుపరి ఖమ్మంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ, పీజీ విద్యను అభ్యసించారు. విద్యాభ్యాసం అనంతరం అదే కళాశాలలో జీఖజ (ప్రస్తుతం ‌ఖజ)లో 2010 నుండి 2016 వరకు సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్‌గా సేవలందించారు.

**నాయకత్వ బాధ్యతలు:**

2016 నుండి 2019 వరకు లీడ్ ఇండియా సంస్థలో ఖమ్మం జిల్లా ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన, 2019 నుండి 2022 వరకు "వైబ్రెంట్స్ ఆఫ్ కలాం" కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో కోఆర్డినేటర్‌గా సేవలందించారు.











**సామాజిక సేవ:**

సామాజిక సేవ పట్ల ఉన్న అభిరుచితో 2009లో "ఫ్రెండ్స్ యూత్" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, అవసరంలో ఉన్న వారికి సహాయం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు. కరోనా కాలంలో సుమారు 500 కుటుంబాలకు నిత్యావసర సరుకులను ఉచితంగా అందించి తన సేవా భావాన్ని చాటుకున్నారు.

**అందుకున్న పురస్కారాలు:**

ఆయన కృషికి గుర్తింపుగా 2012 నుండి 2018 వరకు వరుసగా ఖమ్మం జిల్లా ఉత్తమ యూత్ అవార్డులు అందుకున్నారు. 2019లో రాష్ట్రస్థాయి బెస్ట్ యూత్ అవార్డ్‌ను ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ చేతుల మీదుగా, అప్పటి గవర్నర్ ఇ.ఎస్.ఎల్. నరసింహన్ సమక్షంలో స్వీకరించారు. అదే సంవత్సరంలో రోటరీ క్లబ్ ద్వారా యూత్ ఎక్సలెన్స్ అవార్డు కూడా అందుకున్నారు.

**విశిష్ట సేవలు:**

ఇప్పటివరకు 32 మందిని ఆత్మహత్యల నుంచి కాపాడిన సుధీర్, 1000 మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో సహకరించారు. రెండు రాష్ట్రాల్లో కలిపి 15 లక్షలకు పైగా విద్యార్థులకు మోటివేషన్ ట్రైనింగ్ అందించారు. ఇటీవల ప్రారంభించిన "స్టేజ్ ఫియర్" ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా 200 మందికి పైగా వ్యక్తుల్లో వేదికపై మాట్లాడే ధైర్యాన్ని పెంపొందిస్తున్నారు.

**తాజా గౌరవం:**

కొణిజర్ల మండలం వందనం రోడ్‌లో శ్రేయాస్ మీడియా, దొడ్డా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల కార్యక్రమంలో సుధీర్‌కు 'ఖమ్మం యువ నాయకత్వ పురస్కారం' ప్రదానం చేశారు. ఈ అవార్డును ప్రముఖ గాయని సునీత మరియు ధనుంజయ్ చేతుల మీదుగా అందజేశారు.












# రేషన్ బియ్యం మాఫియాకు సివిల్ సప్లై అధికారుల అండనా ?

## రేషన్ బియ్యం దళారులు డబ్బులు ఆశ చూపి రేషన్ బియ్యం కొనుగోలు

**రేషన్ బియ్యం దళారులకు సరఫరా సుగమం చేస్తున్న ప్రభుత్వ అధికారులేనా ?**

**మూడు నెలల రేషన్ బియ్యం తో దళారుల నుండి అధికారులు పెద్ద మొత్తంలో ముడుపులు**

**రాష్ట్రాన్ని దోచుకుంటున్న మంత్రులు సహకరిస్తున్న అధికారులు**

**మూడు నెలల రేషన్ బియ్యం ఇంటికి చేరవేసేందుకు ఇబ్బంది పడుతమన్నా వినియోగదారు**

హైదరాబాద్ మార్చ్ 22 (నేటి శుభోదయ) దేశంలో పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) కీలకమైనదానికి రాష్ట్రా సివిల్ సప్లై అధికారులు అండనా అంటున్న రేషన్ కార్డు రాని పేద ప్రజలు. ఈ వ్యవస్థ ద్వారా కోట్లాది కుటుంబాలు ఉచితంగా రేషన్ బియ్యం పొందుతూ జీవనాధారాన్ని కొనసాగిస్తున్నాయి. అయితే ఇటీవల కొన్ని ప్రాంతాల్లో అమలులోకి తీసుకొచ్చిన "మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ" విధానం పేద ప్రజలలో తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. ఈ విధానం వాస్తవానికి సౌలభ్యం కల్పించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చినా, పేదల రోజువారీ జీవితంలో ఇది భారంగా మారుతోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా పేద కుటుంబాల ఇళ్లు చాలా చిన్నవిగా ఉంటాయి. ఒకే గది లేదా రెండు గదులలోనే జీవనం సాగించే పరిస్థితి ఉంటుంది. ఇలాంటి కుటుంబాలకు ఒకేసారి మూడు నెలల బియ్యం నిల్వ చేయడం, వాటిని రవాణా చేయడం పెద్ద సవాలుగా మారుతోంది. బియ్యాన్ని నిల్వ చేసేందుకు సరైన స్థలం లేకపోవడం, దానిని కాపాడుకోవడంలో అనేక సమస్యలు తలెత్తడం, ఎలుకలు లేదా ఇతర పురుగుల వల్ల నష్టం కలగడం వంటి చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ప్రజలు తాము పొందిన హక్కును సద్వినియోగం చేసుకోవడంలోనే అనేక ఇబ్బంది పడుతున్నారు. ఇక మరో ముఖ్యమైన సమస్య రవాణా, ఒకేసారి మూడు నెలల బియ్యం తీసుకెళ్లాలంటే సుమారు 30 కిలోల నుంచి 90 కిలోల వరకు బరువు ఉంటుంది (కుటుంబ సభ్యుల సంఖ్యపై ఆధారపడి) ఈ బరువును ఒకేసారి మోసుకెళ్లడం వృద్ధులు, మహిళలు, దివ్యాంగులకు మరింత కష్టంగా మారుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సదుపాయాలు చాలా తక్కువగా ఉండటం వల్ల ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది. చాలా మంది ప్రజలు ఆటో, ట్రాక్టర్ లేదా ఇతర వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి వస్తోంది. దీని వల్ల అదనపు ఖర్చు పడుతోంది. అంటే ఉచితంగా ఇచ్చే బియ్యం కూడా చివరికి పేదలపై ఆర్థిక భారంగా మారుతోంది. ఈ విధానంపై విశ్లేషకులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.







**రేషన్ బియ్యం మాఫియాకు పండు.. అధికారుల జేబులు నిండుగా..**

మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి ఇవ్వడం వల్ల రేషన్ మాఫియాలకు అవకాశాలు పెరుగుతున్నాయని ప్రజలు హెచ్చరిస్తున్నారు. కొంతమంది మధ్యవర్తులు పేదల వద్ద నుండి తక్కువ ధరకు బియ్యాన్ని కొనుగోలు చేసి, దాన్ని బ్లాక్ మార్కెట్‌లో అమ్మే అవకాశాలు ఎక్కువవుతున్నాయి. పేదలు నిల్వ చేయలేక, అవసరానికి మించి ఉన్న బియ్యాన్ని అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది ప్రభుత్వ లక్ష్యానికి పూర్తిగా విరుద్ధంగా ఉంటుంది.

ఇంకా ప్రతి నెల బియ్యం అందుకునే విధానం ఉండడం వల్ల ప్రజలు తమ అవసరాలను బట్టి వినియోగించుకునే అవకాశం ఉంటుంది. నెలనెలా సరఫరా జరిగితే బియ్యం తాజాగానే ఉంటాయి, నిల్వ సమస్యలు ఉండదు. కుటుంబ ఆర్థిక పరిస్థితి కూడా సంతులితంగా ఉంటుంది. కానీ మూడు నెలల సరఫరా ఒకేసారి అందితే మొదటి నెలలోనే ఎక్కువగా వినియోగించే అవకాశం ఉంటుంది. తర్వాతి నెలల్లో కొరత ఏర్పడే ప్రమాదం కూడా ఉంది.





ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేయడానికి ప్రధాన కారణంగా పరిపాలనా సౌలభ్యం, రవాణా ఖర్చుల తగ్గింపు వంటి అంశాలను చూపిస్తోంది ప్రభుత్వం ఖర్చు తగ్గించుకోవడానికి చూస్తుంది కానీ అది ప్రజలకు చాలా భారం అవుతుంది. అయితే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకునేటప్పుడు పేదల వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. విధానాలు ప్రజల కోసం ఉండాలి కాని ప్రజలు విధానాల కోసం కష్టపడే పరిస్థితి రాకూడదని సామాజికవేత్తలు ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

గ్రామీణ, పట్టణ పేదల మధ్య పరిస్థితులు చాలా భిన్నంగా ఉంటాయి. పట్టణాల్లో చిన్న ఇళ్లు, నిల్వ స్థలం లేకపోవడం వంటి చాలా సమస్యలు ఎక్కువగా ఉంటాయి. గ్రామాల్లో కొంతవరకు నిల్వ చేసుకునే అవకాశం ఉన్నా, అక్కడ రవాణా సమస్యలు తీవ్రమవుతాయి.

**రేషన్ బియ్యం మూడు నెలల బియ్యం వద్దు ఒక్కొక్క నెల రేషన్ బియ్యం ముద్దు..**

మూడు నెలలు ఒకేసారి ఇచ్చే పద్ధతి అన్ని ప్రాంతాల ప్రజలకు సరిపోదు. దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై ప్రభుత్వానికి ఉన్న వాస్తవ పరిస్థితులు పూర్తిగా తెలియకపోవచ్చు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా విధానాల్లో మార్పులు చేయడం సముచితం. చాలా మంది లబ్ధిదారులు స్పష్టంగా చెబుతున్నది ఏమిటంటే "మాకు నెలనెలా బియ్యం ఇస్తేనే సౌకర్యంగా ఉంటుంది" అని.

సామాజిక న్యాయం, ఆహార భద్రత అనే రెండు ముఖ్య లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలి. మూడు నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడం వల్ల ఈ రెండు లక్ష్యాలను దెబ్బతీసే అవకాశాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా పేదలపై మానసిక, ఆర్థిక ఒత్తిడి పెరుగుతోంది.

మొత్తానికి చూస్తే, మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ విధానం కాగితాలపై సౌలభ్యంగా కనిపించినా, వాస్తవానికి మాత్రం అనేక సమస్యలకు కారణమవుతోంది. పేదల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, వారి జీవనశైలికి అనుగుణంగా విధానాలు ఉండాలి. నెలనెలా రేషన్ బియ్యం పంపిణీ పద్ధతినే కొనసాగించడం ద్వారా ఈ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు సూచిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం తీసుకునే ప్రతి నిర్ణయం నిజంగా వారికి ఉపయోగపడేలా ఉండాలి, దళారులకు కాదు అంటున్న ప్రతి పక్ష నాయకులు.

# అమీన్పూర్ సర్కిల్ లో అక్రమ నిర్మాణాలు ఎక్కువ స్థానిక నాయకుల అండ ఎక్కువేనా ?

**అమీన్పూర్ సర్కిల్ ప్రజావాణి ఫిర్యాదులకు పరిష్కారం ఉండదా.?**

**పటాన్ చెరువు ఎమ్మెల్యే అండతో రాజకీయ నాయకులు భూ కబ్జాలేనా ?**

**ప్రభుత్వ భూములు స్వాహా చేస్తున్న పటాన్ చెరువు నాయకులు కోట్ల రూపాయల భూములు స్వాహా**

**స్థానిక నాయకుల అండతో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు**

హైదరాబాద్ మార్చ్ 22 (నేటి శుభోదయ): పటాన్ చెరువు నియోజకవర్గంలోని అమీన్పూర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న పట్టించుకోని ఎస్టేట్ ఆఫీసర్ చోద్యం చూస్తున్న స్థానిక ఎమ్మెల్యే. అధికారుల సహకారంతో కళ్లముందే నిబంధనలను బేకతర్ చేస్తూ నిర్మాణాలు సాగుతుండగా చర్యలు తీసుకోవాల్సిన మునిసిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు నిద్రమత్తులో ఉన్నట్లు అంటూ వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వున్నా. స్థానిక నాయకుల ఆశీస్సులు, మామూళ్ల సంస్కృతి, బాధ్యతారాహిత్యం అన్ని కలిసి ఈ అక్రమాల నిర్మాణంలు మరింత బలపరుస్తున్నాయనే అభిప్రాయం స్థానిక ప్రజలు అంటున్నారు. పఠాన్ చెరువు నియోజకవర్గం అమీన్పూర్, బీరంగూడ, శివాలయం కమాన్, వివిధ పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రహదారులపై ఆక్రమణలు, పార్కింగ్ స్థలాలను కూడా నిర్మాణాలుగా మార్చడం, నివాస ప్రాంతాల్లో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ కాంప్లెక్సులు నిర్మించడం వంటి ఘటనలు ఎన్నో ఉన్నాయి. అక్రమ నిర్మాణాలతో ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యం, నీటి పారుదలతో పాలు వంటి అనేక సమస్యలు తీవ్రతరం అవుతున్నాయని స్థానిక ప్రతిపక్ష నాయకుడు అంటున్నారు. బీరంగూడలోని బ్యాంకు కాలనీ, శివాలయం కమాన్ ప్రాంతంలో హౌస్ నెంబర్ 6-1111/జి-1 వద్ద జరుగుతున్న భారీ నిర్మాణం ఈ వ్యవహారానికి నిదర్శనంగా నిలుస్తోందని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్లాట్ నెంబర్ 381 సాయి రాజేశ్వరి అమీన్పూర్ రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా రెండు భారీ అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని రహదారి మీదకే విస్తరించిన ఈ నిర్మాణం స్థానికుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తోందని స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని స్థానిక ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు.

**అమీన్పూర్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నారా లేరా?..**

జిహెచ్ఎంసి పరిధిలోని టౌన్ ప్లానింగ్ అధికారుల స్పందన మాత్రం ఒకే విధంగా ఉంటోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "నోటీసులు ఇచ్చాం, త్వరలో చర్యలు తీసుకుంటాం" అనే మాటలకే పరిమితం అవుతుందని అంటున్నారు. కానీ ఆ చర్యలు ఎప్పుడు.? ఎవరిపై.? ఎలా.? అనే ప్రశ్నలకు సమాధానం లేకుండానే కాలం గడుస్తోందని విమర్శిస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, అక్రమ నిర్మాణాలు కొనసాగడానికి ప్రధాన కారణం మామూల్ల వ్యవస్థ. నిర్మాణ దారులు అధికారులకు భారీగా లంచాలు చెల్లించడం వల్లే వారు కళ్లుమూసుకుని చూస్తున్నారని అంటున్నారు. కొందరు రాజకీయ నాయకులు కూడా ఈ వ్యవహారంలో పరోక్షంగా భాగస్వాములయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారి కనుసైగలతోనే నిర్మాణాలు అడ్డంకులు లేకుండా సాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీ నష్టం వాటిల్లుతోందని నిపుణులు చెబుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిగితే, డెవలప్‌మెంట్ ఛార్జీలు, పన్నులు ప్రభుత్వ ఖజానాకు గండి.














**మునిసిపల్ చట్టం ఉల్లంఘిస్తే చర్యలు ఉండవా..?**

మున్సిపల్ శాఖలో పట్టణాభివృద్ధి నిబంధనలు ప్రజల భద్రత, సౌకర్యం కోసం రూపొందించబడినవే. కానీ వాటిని ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు పెరిగే అవకాశముంది. అగ్ని ప్రమాదాలు, భవనాల కూలిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ఇంజనీర్లు చెబుతున్నారు. అయినప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆశ్చర్యకరమని ప్రజలు పేర్కొంటున్నారు.

అమీన్పూర్ సర్కిల్ పరిధిలో ఈ సమస్య కొత్తది కాదా అంటున్న స్థానిక ప్రతిపక్ష నాయకులు.

**అక్రమ నిర్మాణాలపై చర్యలు తక్కువ అక్రమ నిర్మాణాలు ఎక్కువేనా.?**

అమీన్పూర్ సర్కిల్ పరిధిలో తాత్కాలికంగా కొంత కఠిన చర్యలు తీసుకున్నట్టు చూపించి, తర్వాత మళ్లీ అదే పరిస్థితి కొనసాగుతుందని విమర్శలు చాలా ఉన్నాయి. మున్సిపల్ అధికారుల తీరుపై స్థానిక ప్రజలు ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారు. "ఇంకా ఎంతకాలం ఇలా చూస్తూ ఉండాలి.? నిబంధనలు పాటించే వారికే నష్టం, ఉల్లంఘించే వారికి లాభమేనా.?" అని స్థానిక ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

సివిల్ సొసైటీ సంస్థలు కూడా ఈ అంశంపై స్పందించాయి. పారదర్శకత కోసం ఆన్‌లైన్‌లో అనుమతుల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ఫిర్యాదులకు త్వరితగతిన స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాయి. అంతేకాకుండా అక్రమ నిర్మాణాలను గుర్తించేందుకు డ్రోన్ సర్వేలు నిర్వహించాలని కూడా ప్రతిపాదిస్తున్నారు. ఇకపోతే, కొన్ని సందర్భాల్లో కోర్టుల జోక్యం వల్లే చర్యలు వేగవంతం అవుతున్నాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ప్రజలు కూడా అవసరమైతే న్యాయపరమైన మార్గాలను ఆశ్రయించాలని సూచిస్తున్నారు. పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పి ఐ ఎల్) ద్వారా సమస్యను కోర్టు దృష్టికి తీసుకెళ్లవచ్చని స్థానిక నాయకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో, అమీన్పూర్ సర్కిల్‌లోని అక్రమ నిర్మాణాల పై టౌన్ ప్లానింగ్ అధికారులకు ఎందుకు ఇలా మారింది. నిబంధనలు ఉల్లంఘించి చాలావరకు చెరువులకు సంబంధించిన ఎఫ్ టి ఎల్ లలో లేదా బఫర్ జోన్ లలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై టౌన్ ప్లానింగ్ అధికారులు లక్షలలో లంచాలు తీసుకొని కోట్లకు పడగలెత్తారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. హైడ్రా అధికారులు కూడా ఇక్కడ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని స్థానికులు గతంలో విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ నిర్మాణాల పై కఠిన చర్యలు ఉంటాయా అంటున్న స్థానిక ప్రతిపక్ష నాయకులు.